సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఆదివారం | 19 జనవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 88
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, పుష్యమి మాసం పుష్య బ.పంచమి ఉ.7.03, ఉత్తరా సా.5.23, వర్జ్యం రా.2.38 నుంచి 4.24 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.07 నుంచి 5.51 వరకు

## ఎన్టీఆర్ స్ఫూర్తితోనే
# మా పాలన



రాజకీయాలకు కొత్త నిర్వచనం ఎన్టీఆర్

- కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది
- ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది
- ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగు వర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయు డు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

2 లో



## టీఎస్‌తో భాగస్వామ్యానికి
# సింగపూర్ రెడీ

కొనసాగుతున్న సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన

- సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్‌చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్‌తో సీఎం సమావేశం
- నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి ఆసక్తి



సింగపూర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్చల్లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృాఎద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం మరియు సాంకేతికత రంగాలలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

3 లో

## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

- సినిమా నిర్మాణంలో హైదరాబాదును ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తాం
- లోగోతో సహా విధి విధానాలు, నియమ, నిబంధనలపై కమిటీ సమావేశం
- గద్దర్ సినిమా అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



3 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 65 లక్షల కుటుంబాలకు
# ఆస్తి కార్డులు

- వర్చువల్‌గా అందించిన ప్రధాని
- 230 జిల్లాల్లోని లబ్ధిదారులకు కార్డులు
- స్వామిత్వ పథకంతో గ్రామీణ ప్రజలకు సాధికారికత
- లబ్ధిదారులకు అభినందనలు తెల్పిన మోడీ
- రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ లబ్ధిదారులతో ప్రధాని మాటా మంతి



సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ (పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేశారు.

6 లో

## ఛత్తీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్



6 లో

- మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
- అగ్ర నేత బడే చొక్కారావు ఎన్‌కౌంటర్
- మరో 18 మంది మావోయిస్టులు కూడా మృతి
- చొక్కారావుపై ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షల రివార్డు, తెలంగాణలోనూ 25 లక్షల రివార్డు

## హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తా



- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం
- నియోజకవర్గంలో రోడ్ల, డ్రైనేజ్ ల అభివృద్ధి
- 12.83 కోట్లతో కోహెడ, చిగురు మామిడి మండలాల్లో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్

వివరాలు-3లో

## క్యాన్సర్‌పై ప్రభుత్వ
# ప్రచార భేరి

- ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సిద్ధమైన సర్కారు
- దాదాపు 50 వేల మందికిపైగా అనుమానిత క్యాన్సర్ బాధితుల గుర్తింపు
- స్వచ్ఛ కార్మికులకు సత్కారం
- చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది.



2 లో

## అంతా ఇంతే!



గత సర్కారులో అయిదుగురు డిప్యూటీలు ఉండేవారు అందుకే డిమాండ్

## బీసీ కులాల
# లెక్క తేల్చాల్సిందే

- 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలకు వెళ్లాలి
- రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంఘాల హెచ్చరిక
- లేదంటే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతాం
- 19 నుండి ఖిలా షాపూర్ నుండి సైకిల్ యాత్ర
- ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్‌లో బీసీల యుద్ధభేరి బహిరంగ సభ
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
- బీసీ మహాసభ నేతలు బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్ కుమార్ పటేల్ ప్రకటన



వివరాలు-3లో

## రైతులను ఏనాడైనా
# ఆదుకున్నారా..!

- పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని రైతులు
- బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు గుర్తుకు వస్తున్నారా?
- మంత్రి తుమ్మల

పదేళ్ళు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని రైతులు ఈ రోజు బీఆర్ఎస్ నాయకులకు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతు బంధు నాట్లు వేసేటప్పుడు ఇచ్చాం



3 లో

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై
# రాజకీయాలు వద్దు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం అందించాలని అధికారులకు సూచన
- మిషన్ భగీరథ కార్యాలయంలో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం

హైదరాబాద్ నగరంలోని ఎర్రమంజిల్‌లో ఉన్న మిషన్ భగీరథ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు.



3 లో



6 లో

## కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభం

- పోలవరం నిర్మాణంలో కీలక ముందడుగు
- 2020 వరదల్లో కొట్టుకుపోయిన డయాఫ్రం వాల్



# పత్రి ఒక్కరిలో స్వచ్ఛతపై అవగాహన కలిగించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. శనివారం నూజివీడు మండలం తుక్కులూరులో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛదివాస్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుక్కులూరు కూడల్లో మానవహారంగా ఏర్పాడి అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ ను రాష్ట్ర మంత్రి పార్థసారధి చేశారు. ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతినెలా 3వ శనివారం క్రమం తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరి సహకారం, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. గతంలో గ్రామాల్లో చాలా పరిశుభ్రమైన గాలి, వాతావరణం ఉండేవని, క్రమేపి జనాభా పెరుగదల కారణంగా చెత్తపెరిగి ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలనే మంచి ఆలోచన అందరిలో ప్రేరేపితం కావాలన్నారు. గత ప్రభుత్వం పారిశుధ్యంపై నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. ఆ చెత్తను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్లీన్ చేయించి ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం కలిగించేందుకు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టారన్నారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంతోపాటు రోడ్లపై, ముఖ్యకూడళ్లలో చెత్తవేయకుండా నియంత్రించడంలోకూడా ప్రజల భాగస్వామ్యం ఎంతైనా అవసరమన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛసేవకులు కావాలని ఆయన పిలువునిచ్చారు. అదే విధంగా పారిశుధ్య నిర్వహణపై మున్సిపాలిటీ, పంచాయితీల్లో ప్రజలు తెలియజేసే సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

# ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజ నిర్మాణం

**● కష్టాల్లో ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం ఆదుకుంది ● ప్రధాని మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుంది ● ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో ఎన్టీఆర్ చిరస్థాయిగా నిలుస్తారు. అనుక్షణం తెలుగువారి ఆత్మగౌరవం కోసం తపించిన వ్యక్తి ఎన్టీఆర్. ఎన్టీఆర్ అంటే తెలుగువారి ఆత్మగౌరవం, పేదవారి గుండెల్లో చెరగని జ్ఞాపకం, బడుగు వర్గాల ధైర్యం అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని చెప్పారు. ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా మైదుకూరులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

**రాజకీయాలకు కొత్త నిర్వచనం చెప్పిన ఎన్టీఆర్**

రాజకీయాలకు కొత్త నిర్వచనం తెచ్చింది ఎన్టీఆరే. రాజకీయం అంటే పెత్తందారీ విధానం కాదు.. పేదల జీవితాలను మార్చి చూపడమని ఆయన ఆచరణలో చూపించారు. కేవలం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగుదేశాన్ని అధికారంలోకి తీసుకు రావడం ప్రపంచంలో ఒక్క ఎన్టీఆర్ కే సాధ్యమైంది. ఒకప్పుడు మనల్ని మదరాసీ అనేవారు. ఢిల్లీని గడగడలాడించి, తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చింది ఎన్టీఆర్. సంక్షేమానికి కొత్త అర్థం చెప్పారు. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపించారు. సంస్కరణలకు నాంది పలికారు. ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులని చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్. దేశ చరిత్రల్లో రాజకీయాలకు కొత్తరూపు ఇచ్చారు. ఇవాళ దేశమంతా ఆహార భద్రత గురించి మాట్లాడుతున్నారు కానీ ఆనాడే పేదలకు రూ. 2కే కేజీ బియ్యం ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. పేదలకు రూ. 35 పింఛను ప్రవేశపెట్టారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో నేడు రూ. 4 వేలు పింఛను ఇస్తున్నాము. పేదలకు పక్కా ఇళ్లకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆరే. రాజకీయాల్లోకి చదువుకున్న వారిని తీసుకొచ్చారు. బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించారు. మైదుకూరులో పుట్టా సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచాడంటే ఆనాడు ఎన్టీఆర్ వేసిన పునాదే కారణం. మనలానే ఎన్టీఆర్ కూడా సామాన్య రైతు కుటుంబంలో పుట్టి కష్టపడి పనిచేసి అంచెలంచెలుగా ఎదిగారు. క్రమశిక్షణతో జీవించారు. ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తి సినీ వినీలాకాశంలో వెలుగొందారు. రాముడు ఎలా ఉంటాడో మనకు తెలీదు. మనకు రాముడు, శ్రీకృష్ణుడు అంటే ఎన్టీఆరే అని చంద్రబాబు అన్నారు.

**సంక్షేమానికి నిర్వచనం ఎన్టీఆర్**

ఎన్టీఆర్ మగవారితో సమానంగా మహిళలకు ఆస్తిహక్కు కల్పించారు. రాజకీయాల్లో రాణించాలని మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారు. దేశంలో మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లకు పునాది వేసింది ఎన్టీఆరే. ఆడబిడ్డలు చదువుకోవాలని మహిళా విశ్వవిద్యాలయం పెట్టారు. కర్షక, కార్మిక, మైనారిటీ సోదరులకు సంక్షేమం అందించారు. పేదరికం పూర్తిగా నిర్మూలించాలనేది ఎన్టీఆర్ కల. పేదరికం లేని సమాజం ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం. ఆనాడు ఎన్టీఆర్ రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఎండిపోయిన ప్రాంతానికి సాగు నీరందించేందుకు తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కడప జిల్లాలో గండికోట ఎన్టీఆర్ చలవేనని చంద్రబాబు గుర్తు చేశారు.

**వైసీపీ నేతలకు తెలిసింది కథలు చెప్పడమే**

కడప జిల్లా వైసీపీ నేతలు కథలు చెప్పారే కానీ చేసిందేమీ లేదు. టీడీపీ చేసిన అభివృద్ధి మినహా వారు ఏమీ పట్టించుకోలేదు. నీటి పారుదల ప్రాజెక్టులు కట్టింది టీడీపీనే. భవిష్యత్‌లో కడప జిల్లా హార్టికల్చర్ హబ్ గా తయారవుతుంది. వరి కంటే పండ్ల తోటలు వేసుకుంటే నాలుగింతలు లాభం వస్తుంది. అరటి, కమలా తోటలకు ప్రాధాన్యత ఇచ్చాం. మైక్రో ఇరిగేషన్ కి 90 శాతం సబ్సిడీ ఇస్తే దాన్నీ తీసేశారు. మేము వచ్చాక మళ్లీ సబ్సిడీతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టాము. ఒకప్పుడు కడపలో ముఠా కక్షలు ఉండేవి. ముఠాలను పూర్తిగా అణిచివేసిన పార్టీ తెలుగుదేశం. కడప ఎయిర్ పోర్టుకు రూ. 250 కోట్లతో టన్నెల్ కడుతున్నాము. అప్పట్లో నేనే రన్ వే, నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాను. గత ఐదేళ్లో ఒక్క ఫ్లైట్ రాలేదు. ఇకపై కడప ఎయిర్ పోర్టు నుంచి ఎక్కడికైనా వెళ్లిరావచ్చు. ప్రపంచంలోనే అందమైన ప్రదేశాల్లో గండికోట ఒకటి. ఈ ప్రాంతాన్ని టూరిజం కోణంలో అభివృద్ధి చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయి. ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నాం. గండికోటకు కేంద్రం ఇప్పటికే రూ. 80 కోట్లు మంజూరు చేసింది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేస్తాము. ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు విషయంపై ఆలోచన చేస్తాను. గత పాలకులు ఐదేళ్లు మాటలు చెప్పారు. రాజోలు ఆనకట్టకు ఒక తట్ట మట్టి వేయలేదు. రాజోలిబండ ఆనకట్ట అభివృద్ధి చేసి 90 వేల ఎకరాలకు నీరు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీ జీవనాడి పోలవరం. 4 వేల టీఎంసీల గోదావరి నీరు సముద్రంలోకి వృథాగా పోతోంది. నేను ముందస్తు జాగ్రత్తలు తీసుకొని రాయలసీమలో ప్రాజెక్టులను నీటితో నింపాను . పోలవరం నుంచి 300 టీఎంసీల నీరు సీమకు వస్తే ఇక్కడ ప్రగతి పరుగులు పెడుతుంది. గత ప్రభుత్వం పోలవరాన్ని గోదావరిలో ముంచేసింది. రూ. 12,157 కోట్లు కేంద్రం ఫేజ్ వన్ కింద ఇవ్వడంతో డయాఫ్రం వాల్ ప్రారంభించాం. రెండేళ్లలో పోలవరం పూర్తిచేస్తాం. ఇప్పటికే పోలవరం కృష్ణా అనుసంధానం చేశాం. కృష్ణా డెల్టాలో వాడే నీరు శ్రీశైలం ద్వారా సీమకు అందించాం. రాబోయే రోజుల్లో పోలవరం -బనకచర్ల అనుసంధానం చేయగలిగితే గేమ్ ఛేంజర్ అవుతుంది. బనకచర్ల వరకూ నీరు తీసుకురావడం నా జీవితాశయమని చంద్రబాబు చెప్పారు.

**రాష్ట్రాభివృద్ధికి కేంద్రం చేయూత**

కేంద్ర సాయంతో ఏపీ అభివృద్ధి పట్టాలెక్కింది. ఏపీ ప్రజలు 21 పార్లమెంటు సీట్లు గెలిపించారు. వెంటిలేటర్ పై ఉన్న ఏపీకి కేంద్రం ఆక్సిజన్ అందించింది. అమరావతి పనులు జరుగుతున్నాయి. పోలవరం పనులు వేగవంతయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ వచ్చింది. రూ. 50 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులను మూడేళ్లలో పూర్తిచేస్తాం. రూ. 70 వేల కోట్లతో రైల్వే లైన్లు వేస్తున్నారు. 12.94 శాతం వృద్ధి రేటు సాధించాము. దీన్ని 15 శాతానికి పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నాము. టీడీపీకి ఒక చరిత్ర ఉంది. నేషనల్ ఫ్రంట్ ను ఎన్టీఆర్ ను అధికారంలోకి తెచ్చారు. ఎన్డీఏ కన్వీనర్ గా నేను ఇద్దరు ప్రధానుల నియామకంలో ముఖ్యపాత్ర పోషించాను. ఎన్డీఏ వన్ లో వాజ్ పేయి గారికి సహకరించి సమైక్యాంధ్రను అభివృద్ధి చేశాము. ఎన్డీఏ 2 లో ప్రధాని మోదీ నాయకత్వంలో పనిచేశాము. ఇప్పుడూ పనిచేస్తున్నాము. నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుంది. తెలుగుజాతి నెంబర్ వన్ గా ఉండాలనేది నా సంకల్పం.

**కార్యకర్తల సంక్షేమానికి నారా లోకేష్ పెద్ద పీట**

కోటి సభ్యత్వాలతో టీడీపీ రికార్డు సృష్టించింది. నారా లోకేష్ టీడీపీ జాతీయ కార్యదర్శి అయ్యాక కార్యకర్తల సంక్షేమానికి పెద్దపీట వేశారు. రూ.130 కోట్లతో కార్యకర్తల బీమా, సంక్షేమానికి వెచ్చిస్తున్నారు. మిమ్మల్ని ఆర్థికంగా పైకి తీసుకొస్తాము. తెలుగుదేశం కార్యకర్తలు నాకు ప్రాణ సమానం. అవినీతిపై ప్రశ్నించిన ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్యను బలితీసుకున్నారు.



# క్యాన్సర్‌పై ప్రభుత్వ ప్రచార భేరి

**● ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సిద్ధమైన సర్కారు ● దాదాపు 50 వేల మందికిపైగా అనుమానిత క్యాన్సర్ బాధితుల గుర్తింపు ● రోగులకు ప్రభుత్వాస్పత్రులలో ఉచిత చికిత్సకు ఏర్పాట్లు ● క్యాన్సర్ నివారణే లక్ష్యంగా వైద్య ఆరోగ్యశాఖ సన్నాహాలు ● చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం పరిశీలన ● స్వచ్ఛ కార్మికులకు సత్కారం ● చెత్త రవాణా వాహనం ప్రారంభించి, స్వయంగా నడిపినపవన్ కళ్యాణ్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నిర్ణయించింది. గతేడాది నవంబర్ 14 నుండి ప్రారంభమైన స్క్రీనింగ్ పది నెలల పాటు కొనసాగుతుంది. డాక్టర్ ఎన్ టిఆర్ వైద్యసేవ ద్వారా క్యాన్సర్ చికిత్సలకు 2019-20లో రు.217 కోట్లు ఖర్చు పెట్టగా, 2023-24 నాటికి అది రూ.624 కోట్లకు పెరిగిందని వైద్యఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది ఈ వ్యాధిని కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 18 సంవత్సరాల పైబడిన వారికి నోటి, రొమ్ము క్యాన్సర్, 30 సంవత్సరాలు పైబడిన మహిళలకు గర్భాశయ, ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ జరుగుతోంది. విస్తృత స్థాయిలో చేపడుతున్న ఈ కార్యక్రమంలో 155 మంది స్పెషలిస్టు డాక్టర్లు, 238 జిల్లా ఆస్పత్రుల నిపుణులు, 3,944 మంది వైద్యాధికారులు, 10,032 మంది సామాజిక ఆరోగ్యాధికారు(సిహెచ్‌ఓ)లు, 3,944 మంది ఎఎన్‌ఎంలు, 42 వేల మందికి పైగా సామాజిక ఆరోగ్య కార్యకర్తలు భాగస్వాములయ్యారు. ముందు సామాజిక స్థాయి స్క్రీనింగ్లో భాగంగా ఆశా కార్యకర్తలు క్యాన్సర్ వ్యాధి దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీలుగా ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తారు. ఎఎన్‌ఎం, సిహెచ్‌ఓలు అసాంక్రమిక వ్యాధుల (ఎన్సిడి) సర్వేలు నిర్వహించి మహిళలు సర్వైకల్ పరీక్షలు చేసుకునేలా ప్రోత్సహిస్తారు. ప్రాథమిక రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, హిమొగ్లోబిన్, నోటి, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తారు. గ్రామీణ ఆరోగ్యకేంద్రం స్థాయిలో జరిపే స్క్రీనింగ్లో వైద్యాధికారులు అనుమానిత కేసులను పరిశీలించనున్నారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులను నిర్ధారించి చికిత్స అందచేస్తారు. అనుమానిత క్యాన్సర్ కేసులను ఉన్నత స్థాయి వైద్య కేంద్రాలకు రిఫర్ చేస్తారు. రోగ నిర్ధారణ కోసం బిపి, ఆర్ బిఎస్, సర్వైకల్ క్యాన్సర్ వంటి వ్యాధుల నిర్ధారణ కోసం పరీక్షతో పాటు హెచ్‌ఐవి, హెచ్ సివి, హెచ్బిఎస్ఎజి వంటి వాటి కోసం వైరల్ మార్కర్ల పరీక్షలు నిర్వహించి నివారణ కోసం ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ కు రిఫర్ చేస్తారు. అంకాలజీ యూనిట్ (పిఓయు) స్థాయిలో సూపర్ స్పెషలిస్ట్ సమక్షంలో రోగ నిర్ధారణ, చికిత్స అందిస్తారు. దీనికోసం రాష్ట్రంలో 17 పిఓయులను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలలో బయాప్సీ, రేడియాలజీ పద్ధతుల ద్వారా పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కీమో థెరపీ, రేడియేషన్ శస్త్రచికిత్సల వంటి వాటిని ప్రభుత్వ, అనుబంధ ఆస్పత్రులలో ఉచితంగా అందజేస్తారు. ఇప్పటి వరకూ దాదావు 53,07,448 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో 19,447 మంది నోటి క్యాన్సర్, 15,401 మంది రొమ్ము క్యాన్సర్, 17,373 మంది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అనుమానితులను గుర్తించారు. క్యాన్సర్ వ్యాధి సంపూర్ణ నివారణ లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ కోరుతోంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లా, పెదకాకాని మండలం, నంబూరు గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామంలోని సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాన్ని పరిశీలించారు. చెత్త సేకరణ, నిర్వహణ, సంపద సృష్టి తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం ప్రారంభం అయ్యింది. ప్రతి నెల మూడో శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు నిర్ణయం తీసుకున్నారు. నంబూరు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , పొన్నూరు శాసన సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర గారు పాలుపంచుకున్నారు.

నంబూరులోని చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రం వద్ద మొక్కను నాటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ స్థాయిలో సేకరించిన చెత్త వివిధ నిర్వహణా క్రమాన్ని పరిశీలించారు. మొదట పళ్లు, కూరగాయల వ్యర్థాల నిర్వహణను పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాల రీ సైక్లింగ్, శానిటరీ వేస్ట్ మేనేజ్ మెంట్ పరికరాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలతో వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న మూడు రకాల బుట్టలను అధికారులు పవన్ కళ్యాణ్ కి చూపారు. తడి చెత్త, పొడి చెత్తతో పాటు విష పూరిత వ్యర్థాలను వేరు చేసేందుకు ఇంటికి మూడు చెత్త బుట్టలు ఇస్తున్నట్టు తెలిపారు. చెత్త నిర్వహణలో ఉపయోగించే వివిధ రకాల యంత్ర పరికరాల పనితీరుని శ్రీ పవన్ కళ్యాణ్ గారు అడిగి తెలుసుకున్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్న గ్రామాల వివరాలు, సంపద సృష్టి కేంద్రాల సహకారంతో పండించిన పళ్లు, కూరగాయల ప్రదర్శనను తిలకించారు. ఇటీవల విజయవాడ వరదల్లో అహర్నిశలు పని చేసి పారిశుధ్య మెరుగుదలకు కృషి చేసిన 35 మంది స్వచ్ఛ కార్మికులను ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ సత్కరించారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా పలకరిస్తూ, శాలువా కప్పి నూతన వస్త్రాలు, పళ్లు బహూకరించారు. గ్రామ స్థాయిలో చెత్త సేకరణకు ఏర్పాటు చేసిన వాహనాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించి స్వయంగా నడిపారు.



## ఏ విపత్తైనా ఎదుర్కొనేందుకు సిద్ధం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో మరింత సమర్ధవంతంగా విపత్తులను ఎదుర్కొనే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఏపీ రక్షణకోసం బీజం వేసిన సీఎం చంద్రబాబు ఆకాంక్ష రేపటితో నెరవేర నుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతులమీదుగా కృష్ణాజిల్లా గన్నవరం మండలం కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్, ఎన్ఐడీఎం ప్రాంగణాలను ఆదివారం ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పటిష్ఠ భద్రత చర్యలు చేపట్టింది. అన్ని శాఖల సమన్వయంతో బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లను సైతం పూర్తి చేయడం జరిగింది. ఎన్డీఆర్ఎఫ్ , ఎన్ఐడీఎంలు ఏర్పాటవుతున్న చోట రహదారులు సరిగా లేకపోవడంతో గతంలో భూములు సేకరించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణం దిశగా ఎలాంటి చొరవ చూపలేదు. పదే పదే కేంద్రం వైసీపీ ప్రభుత్వానికి లేఖలు రాసినా పట్టించుకోలేదు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ రహదారులను అభివృద్ధి చేసింది. రాష్ట్ర భౌగోళిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేలా నిర్మించిన నేషనల్ డిజాస్టర్ రెస్క్యూ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్), నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్ మెంట్ (ఎన్ఐడీఎం) ప్రాంగణాలు అత్యాధునిక సదుపాయాలతో సిద్ధమయ్యాయి. దాదావు 1000 కి.మీ సుదీర్ఘ తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్ లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినపుడు వాటిని ఎదుర్కొని, సకాలంలో సహాయ చర్యలు చేపట్టడానికి, ప్రజల ప్రాణాలు నిలబెట్టడమే లక్ష్యంగా ఇవి పని చేయనున్నాయి. విపత్తుకు సంబంధించిన ముందస్తు హెచ్చరికలు, ఆధునిక సాంకేతికతతో అందించడంలో క్రియాశీలకంగా వ్యవహరించనున్నాయి. 2017 జనవరి 9న కొండపావులూరులో అప్పటి కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఎన్డీఆర్ఎఫ్ శాశ్వత క్యాంపస్ కు శంకుస్థాప చేశారు. 50 ఎకరాల్లో ఏర్పాటైన ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్ పరిధిలోకి ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక వస్తాయి. ఈ బెటాలియన్ ఏర్పాటైన నాటి నుంచి 846 సుశిక్షితులైన సిబ్బంది నేతృత్వంలో 754 ఆపరేషన్లు చేపట్టింది. దేశంలో విపత్తు నిర్వహణలో శిక్షణ, పరిశోధనలకు ఢిల్లీలో ఎన్ఐడీఎం ఏర్పాటైంది. 2014లోని ఏపీ పునర్విభజన చట్టంలో చేర్చిన కేంద్రాన్ని అప్పటి కేంద్రం ఆంధ్రప్రదేశ్ కు కేటాయించడం జరిగింది. దీంతో ఢిల్లీ తర్వాత రెండో కేంద్రం ఏర్పాటైంది ఏపీలోనే కావడం ప్రత్యేకం. కొండపావులూరులో ఎన్డీఆర్ఎఫ్ కు ఎదురుగా 10 ఎకరాల స్థలం ఎన్ఐడీఎం కోసం కేటాయించి..2018 మేలో నాటి ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు పనులకు శంకుస్థాపన చేశారు.

# స్వచ్ఛాంధ్ర సాధన మన బాధ్యత

**● జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ● పట్టణంలో పెద్ద ఎత్తున పారిశుధ్య కార్యక్రమం ● పాల్గొన్న ఎంపీ కలిశెట్టి, ఎంఎల్ఏ అదితి**




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతీఒక్కరూ భాగస్వాములు కావాలని, ఇది మన బాధ్యతగా గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ పిలువునిచ్చారు. స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని కోట వద్ద శనివారం నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమంలో ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, ఎంఎల్ఏ అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. చీపుళ్లతో రోడ్లను శుభ్రం చేశారు. అంతకుముందు ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. కోట జంక్షన్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అంతటా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జిల్లాలోని మొత్తం 777 గ్రామ పంచాయితీలు,అన్ని మున్సిపల్ వార్డుల్లో వివిధ వర్గాల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు సైతం పెద్ద ఎత్తున పాల్గొన్నారని చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలూ పాల్గొనే విధంగా ఆదేశాలను జారీ చేశామన్నారు. ఇకనుంచీ ప్రతీనెలా ఒక కొత్త అంశంతో 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పౌరుల బాధ్యత అని స్పష్టం చేశారు. మన ప్రాంతాన్ని పరిశుభ్రం చేసుకోవడం ద్వారా, మన ఆరోగ్యంతోపాటు, తోటివారి ఆరోగ్య పరిరక్షణకు సైతం కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, ప్రజలంతా స్వచ్ఛందంగా స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. మన మనస్సును, శరీరాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం పౌరులుగా మన విధి అని పేర్కొన్నారు. కరోనా లాంటి చేదు జ్ఞాపకాలను స్మరణకు తెచ్చుకొని ఆరోగ్యకర సమాజాన్ని సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎంఎల్ఏ అదితీ విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, మన అలవాట్లు, సంప్రదాయంలోనే పరిశరాల పరిశుభ్రత ఇమిడి ఉందని అన్నారు. ప్రతిరోజూ ఇళ్లూ, వాకిలి శుభ్రం చేయడం మనకు అలవాటని పేర్కొన్నారు. ఇదే విధంగా పరిసరాలను శుభ్రం చేసుకోవడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని రూపొందించిందని తెలిపారు. మంచి ఆరోగ్యం, పరిశుభ్రమైన నీరు మనకు అందాలని అన్నారు.

రాష్ట్ర తూర్పుకాపు ఛైర్ పర్సన్ పాలవలస యశస్వి మాట్లాడుతూ, మన ఇళ్లు, పరిసరాలు, రాష్ట్రం, దేశం పరిశుభ్రంగా ఉండాలన్న గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. రేపటి తరం ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నది దీని వెనుక ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపల్ కమిషనర్ పల్లి నల్లనయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి కల్యాణచక్రవర్తి, డిపిఓ టి.వెంకటేశ్వర్రావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, బిసి సంక్షేమాధికారి పెంటోజీరావు, డిపిఆర్ఓ డి.రమేష్, ఎపిఎంఐపి పిడి లక్ష్మీనారాయణ, డివ్యుటీ సిఈఓ రామన్, జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వర్రావు, రెడ్ క్రాస్ ఛైర్మన్ ప్రసాదరావు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 నేపథ్యంలో పురుషుల వాలీబాల్, కబడ్డీ జూనియర్ కళాశాల, సూళ్లూరుపేట ప్రాంగణంలో గౌ. రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ఎంఎల్ఏ నెల వల విజయ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, మాజీ మంత్రి పరశా రత్నం, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం, మాజీ ఎంఎల్సి వాకాటి నారాయణరెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ శ్రీమంత్ రెడ్డి, జెసి శుభం బన్సల్, డిఎఫ్ఓ వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ సూళ్లూరుపేట హారిక, ఆర్డీవో సూళ్లూరుపేట కిరణ్మయి తదితరులతో కలసి ప్రారంభించారు. అలాగే కోట పోలూరు జడ్పీ ఉన్నత పాఠశాల నందు మహిళలకు త్రో బాల్, టెన్ని కాయిట్, స్కూల్ పిల్లలకు ఖోఖో కబడ్డీ, వాలీ బాల్ నిర్వహణ ఏర్పాటు చేశారు. ఫ్లెమింగో ఫెస్టివల్ 2025 కార్యక్రమం జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభం అయింది. పలు సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

## జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స (ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలువుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

## జనసేన పార్టీ కార్యాలయంపై డ్రోన్ చక్కర్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంపై గుర్తుతెలియని డ్రోన్ ఎగరడం తీవ్ర కలకలం రేవుతోంది. ఈరోజు మధ్యాహ్నం 1:30 నుంచి 1:50 గంటల వరకూ దాదావు 20 నిమిషాల పాటు డ్రోన్ ఎగిరినట్లు జనసేన నేతలు గుర్తించారు. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బందికి పార్టీ నేతలు తెలియజేశారు. దీంతో భద్రతాపరమైన కారణాల దృష్ట్యా డీజీపీ కార్యాలయానికి డిప్యూటీ సీఎం కార్యాలయ సిబ్బంది సమాచారం అందించారు. అలాగే గుంటూరు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సైతం విషయాన్ని తెలియజేశారు.









ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న కుటుంబ సభ్యులు



## ఉగాది నుంచి గద్దర్ అవార్డుల పంపిణీ

సినిమా నిర్మాణంలో హైదరాబాదును ప్రపంచ గమ్యస్థానంగా మారుస్తాం
గద్దర్ సినిమా అవార్డుల కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి; ఈ ఏడాది ఉగాది నుంచి గద్దర్ తెలంగాణ చలనచిత్ర అవార్డులను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది, అందుకు తగిన విధంగా కమిటీ సభ్యులు, అధికారులు వేగంగా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన గద్దర్ అవార్డుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగు భాషలో నిర్మించిన ఉత్తమ చిత్రాలను గుర్తించి, ప్రశంసిస్తూ అవార్డులు అందజేయనున్నట్టు తెలిపారు. జాతీయ సమైక్యత, ఐక్యతను పెంపొందించే సాంస్కృతిక, విద్యా, సామాజిక ఔచిత్యం కలిగిన అత్యున్నత సాంకేతిక నైపుణ్యం, మానవతా విలువలతో కూడిన చిత్రాల నిర్మాణాన్ని ప్రోత్సహించాలనే లక్ష్యంతో అవార్డులు అందజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అవార్డుల కోసం లోగోతో సహా విధివిధానాలు, నియమ, నిబంధనల పై కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డుల కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అవార్డుల పంపిణీ కార్యక్రమాన్ని జాతీయస్థాయి కార్యక్రమాల తరహాలో నిర్వహించాలని డిప్యూటీ సీఎం సూచించారు. కల్చరల్ ఐకాన్ గద్దర్ ప్రతిబింబించేలా అవార్డుల లోగోలు రూపొందించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. సినిమా నిర్మాణంలో హైదరాబాద్ను ప్రపంచ గమ్యస్థానంగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పరిపాలించిన వారు చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేశారు, అవార్డుల పంపిణీ జరగలేదని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

## తెలంగాణతో కలిసి పనిచేసేందుకు
# సింగపూర్ మంత్రి ఆసక్తి

### సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది

- సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్తో సీఎం సమావేశం
- నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి ఆసక్తి





తెలంగాన బ్యూరోప్రతినిధిః సింగపూర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండో రోజు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సింగపూర్ పర్యావరణ, వాణిజ్య ఇన్చార్జ్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్తో సీఎం, తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం భేటీ అయ్యింది. పలు రంగాలలో భాగస్వామ్యం కోసం ఇరుపక్షాల మధ్య చర్చలు జరిగాయి. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చర్చల్లో పాల్గొన్నారు. పట్టణ ప్రణాళిక, మౌలిక సదుపాయాలు, నీటి నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, క్రీడలు, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం మరియు సాంకేతికత రంగాలలో తెలంగాణలో ఉన్న పెట్టుబడి అవకాశాలను సీఎం రేవంత్, మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను సక్సస్ చేయడంలో తెలంగాణతో భాగస్వామ్యం కావడానికి సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హై యిన్ సానుకూలంగా స్పందించారు. నెట్ జీరో ఫ్యూచర్ సిటీ, మూసీ రివర్, పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీటి నిర్వహణ తెలంగాణ ప్రణాళికలపై కలిసి పనిచేయడానికి సింగపూర్ మంత్రి ఆసక్తి చూపారు. అలాగే.. సింగపూర్ సెమీ కండక్టర్ ఇండస్ట్రీ అసోసియేషన్తో తెలంగాణ ఐటీ ఇండస్ట్రీ మినిస్టర్ శ్రీధర్ బాబు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో సెమీకండక్టర్ పరిశ్రమల స్థాపన అవకాశాలపై మేధోమథన చర్చ నిర్వహించారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్ సాధించిన అభివృద్ధి, ఉత్తమ పద్ధతులు, నేర్చుకున్న పాఠాలను ఎస్ఎస్ఐఏ ప్రతినిధులు వివరించారు. ప్రపంచ పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టాలని సింగపూర్ పరిశ్రమలకు ఆహ్వానం పలికారు. తెలంగాణ ఆహ్వానానికి ఎస్ఎస్ఐఏ సానుకూలంగా స్పందించింది. ఈ ఏడాది చివర్లో హైదరాబాద్ను సందర్శించి, అవకాశాలను ఎస్ఎస్ఐఏ బృందం పరిశీలించనుంది. సింగపూర్కు చెందిన దిగ్గజ సెమీ కండక్టర్ ఇండస్ట్రీల ప్రతినిధులు, ఎస్ఎస్ఐఏ చైర్మన్ అప్లైడ్ మెటీరియల్స్, ఇంక్. రీజినల్ ప్రెసిడెంట్ బ్రియాన్ టాన్, ఎస్ఎస్ఐఏ వైస్ చైర్మన్, గ్లోబల్ ఫౌండ్రీస్ సింగపూర్ సీనియర్ వీపీ టాన్ యూ కాంగ్, ఎస్ఎస్ఐఏ కార్యదర్శి ఇన్ఫినియన్ టెక్నాలజీస్ ఆసియా పసిఫిక్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఎండీ సీ.ఎస్ చువా హాజరయ్యారు.

**తొలిరోజు ఇలా...**

కాగా.. సింగపూర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిరోజు పర్యటన కూడా విజయవంతంగా సాగింది. సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ అయ్యారు. అదేవిధంగా ఐటీఈ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్కు సహకారం కోసం ఐటీఈతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది తెలంగాణ ప్రభుత్వం.

## త్వరలో హౌసింగ్ పాలసీ తీసుకొస్తాం

**మంత్రి పొంగులేటితో హిమాచల్ ప్రదేశ్ హౌసింగ్ శాఖ మంత్రి రాజేష్ ధర్మాని భేటీ**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: రాష్ట్రంలో కొత్తగా తెలంగాణ అఫర్డబుల్ హౌసింగ్ పాలసీని తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో మధ్య తరగతి ప్రజానీకం కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణాలను చేపట్టబోతున్నామని, కనీసం వంద ఎకరాలలో ఈ టౌన్ షిప్ లను నిర్మించి మధ్య తరగతి ప్రజానీకానికి అందుబాటులోకి తేవాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. శనివారం హైదరాబాద్ లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారితో హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ , టెక్నికల్ ఎడ్యుకేషన్ మంత్రి శ్రీ ఎస్ . హెచ్. రాజేష్ ధర్మాని సమావేశమయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న గృహనిర్మాణ పథకాల గురించి మంత్రిగారిని అడిగి తెలుసుకున్నారు. గృహనిర్మాణానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. హౌసింగ్ నియమ నిబంధనల మేరకు, అందుబాటులో వున్న బోర్డు స్థలాలలో కొత్తగా గృహనిర్మాణానికి సంబంధించిన స్కీములను అమలు చేయాలని ఆలోచన చేస్తున్నాం. ప్రవేట్, ప్రభుత్వరంగ భాగస్వామ్యంతో అఫర్డబుల్ గృహ పథకాల అమలుకు చర్యలు తీసుకుంటున్నాం. హౌసింగ్ బోర్డు కు సంబంధించిన భూముల పరిరక్షణకు ఒకవైపు చర్యలు తీసుకుంటూనే మరోవైపు వివిధ కోర్టులలో పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర పునర్వ్యవస్తీకరణ చట్టం 2014 ననుసరించి ఆస్తుల మరియు అప్పులుపరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నాం.

## సీఎం పేరున టోర్నమెంట్ నిర్వహించడం
# అభినందనీయం

**ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేరున వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం చేతుల స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ సీఎం వాలీబాల్ టోర్నమెంట్ కప్ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలను అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఈ పరిస్థితుల్లో ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు సీఎం పేరు తో వాలీబాల్ నిర్వహించడం అర్షనీయమన్నారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ పి నాగిరెడ్డి , బి బ్లాక్ ప్రెసిడెంట్ తుమ్మ వేణు, నాయకులు మొయినుద్దీన్, తమ్మినేని ప్రవీణ్ కుమార్, నరసింహ,కొండల్ రెడ్డి, కుమ్మ బాబూ, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై
# అనవసర రాజకీయాలు

- మిషన్ భగీరథ కార్యాలయంలో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం
- అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం అందించాలని అధికారులకు సూచన



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ నగరంలోని ఎర్రమంజిల్లో ఉన్న మిషన్ భగీరథ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కార్యదర్శి లోకేష్ కుమార్, డైరెక్టర్ సృజనతో పాటు అన్ని జిల్లాల డిఆర్డిఓల అధికారులు హాజరయ్యారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలుపై దిశానిర్దేశం చేస్తూ మంత్రి పలు కీలక సూచనలు చేశారు. కూలీల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేస్తామన్న మంత్రి, ఉపాధి హామీ పథకం కింద మహిళా కూలీలకు వారి బ్యాంకు ఖాతాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మొత్తాన్ని జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా పక్షపాతి ప్రభుత్వం కావడం వల్ల మహిళల ఖాతాల్లోకి నగదు బదిలీ చేయడం జరుగుతోందని ఆమె అన్నారు. ఇలాంటి పథకాన్ని తీసుకురావడం పేద కుటుంబం నుంచి వచ్చిన నాకు ఎంతో ఆనందం అని మంత్రి తెలిపారు. గ్రామసభలు శాంతియుత వాతావరణంలో జరగాలని.. అర్హుల గుర్తింపు, లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభల వేదికగానే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామ సభ నిర్ణయమే ఫైనల్ అంటూ.. అనవసర రాజకీయాలు, కవ్వింపు చర్యలకు తావివ్వకుండా పథకం అమలులో అధికారులు మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని మంత్రి సూచించారు. తెలంగాణలో అటవీశాఖ అనుమతులు పెండింగులో ఉండడంతో కొన్ని ప్రాజెక్టులు ఆగిపోయాయని, ఈ విషయాన్ని సీఎం ఇటీవల కేంద్ర మంత్రికి వివరించారని మంత్రి సీతక్క తెలిపారు. కేంద్ర మంత్రి ఆదేశాలపై తెలంగాణకు వచ్చిన డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారెస్ట్ జితేంద్ర కుమార్, పెండింగులో ఉన్న 161 ప్రాజెక్టులపై సమావేశం నిర్వహించారని పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ చేయని టీఆర్ఎస్ ఇప్పుడు రైతులపై మొసలి కన్నీరు కారుస్తోందని, కూలీలకు రూపాయి సహాయం చేయని పెద్దలు విమర్శలు చేయడం హాస్యాస్పదం అంటూ పేర్కొన్నారు. కానీ, మన ప్రభుత్వం రైతు భరోసా, పంట బోనస్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల ద్వారా కూలీలకు, రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని మంత్రి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించాలని, పథకాన్ని విఫలమయ్యేలా కుట్రలకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. పథకం అమలులో లోటుపాట్లను సవరించి అభివృద్ధి, సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తామని మంత్రి వెల్లడించారు.

## హుస్నాబాద్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం
- నియోజకవర్గంలో రోడ్లు ,డ్రైనేజీల అభివృద్ధి
- 12.83 కోట్లతో కొహెడ ,చిగురు మామిడి మండలాల్లో పలు అభివృద్ధి పనుల శంఖు స్థాపనలో మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హుస్నాబాద్ నియోజకవర్గంలోని 12.83 కోట్లతో కొహెడ , చిగురు మామిడి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. ఇందులో కొహెడ 4.35 కోట్లు ,చిగురు మామిడి మండలంలో 8.48 కోట్లతో శంఖు స్థాపనలు చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని చంచల్ చెరువు పల్లి నుండి వెంకటేశ్వర్ల పల్లి వరకు 1.20 కోట్లతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. శ్రీరాముల పల్లి లో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి -2 భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కోహెడ మండల కేంద్రంలో ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు .ఓపెన్ జిమ్ లో పలు ఎక్సర్ సైజ్ లు చేసి అందరినీ ఆకట్టుకున్నారు. అంగన్ వాడి -2 వద్ద అంగన్ వాడి ప్రి ప్రైమరీ స్కూల్ పిల్లలకు యూనిఫార్మ్ పంపిణీ చేశారు.పిల్లలతో రైమ్స్ పాడించి ఉత్సాహాన్ని నింపారు. కొహెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర భవన నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి మరియు నేషనల్ అకాడమి ఆఫ్ కన్స్ట్రక్షన్ సహకారంతో కుట్టు మిషన్ల సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కొహెడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని మరియు లాకర్ గోదాం ను ప్రారంభించారు.కొహెడ మండలం తంగలపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ఓపెన్ జిమ్లను ప్రారంభించారు. నారాయణ పూర్ గ్రామంలో 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంఖు స్థాపన చేశారు. కరీంనగర్ జిల్లా చిగురు మామిడి మండలంలో 8.48 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంఖు స్థాపన చేశారు. నవాబ్ పేట లో 20 లక్షల రూపాయల తో అంగన్ వాడీ భవన నిర్మాణానికి సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం కొండాపూర్ గ్రామంలో 15 లక్షలతో సీసీ రోడ్లు మురికి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో సుందరగిరి నుండి వయ బంజేరుపల్లి మీదుగా చిగురు మామిడి ఎక్స్ రోడ్డు వరకు 222.00 లక్షలతో బీటీ రోడ్డు 35 లక్షలతో సీసీ రోడ్లు డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు శంఖు స్థాపన చేశారు. చిగురు మామిడి మండల కేంద్రంలో చిగురుమామిడి నుండి పీచుపల్లి వరకు 2.97 కోట్ల తో బీటి రోడ్డు నిర్మాణానికి 45 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణము డ్రైనేజీల నిర్మాణాలకు శంకుస్థాపన చిగురు మామిడి బైపాస్ రోడ్డు నుండి రేకొండ వరకు 1.97 కోట్లతో బీటి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.చిగురు మామిడి మండలం రామంచ లో 12 లక్షల రూపాయలతో అంగన్ వాడి భవనానికి శంఖు స్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందించుతామని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి మండల కేంద్రం నుండి గ్రామాలకు రోడ్ల అభివృద్ధి చేస్తున్నామని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. మహిళలు న్యాక్ , సెట్విన్ ద్వారా శిక్షణ పొందిన ఆర్థిక వృద్ధి సాధించాలని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తమని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంచామని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్,సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని పారదర్శకంగా ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. జనవరి 26 నుండి రైతు భరోసా 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద భూమిలేని ఉపాధి హామీ కూలీలకు 12 వేలు , కొత్త రేషన్ కార్డులు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్,కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఆర్డీవోలు రామ్మూర్తి , మహేష్ , హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,కోహెడ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని నిర్మల , మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంద ధర్మయ్య , ఇతర అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై డిసెంబర్ 23 న కొందరు వ్యక్తులు పాఠశాలలోకి చొరబడి విచక్షణ రహితంగా మూకదాడికి పాల్పడ్డారు. ఈ సంఘటనపై జనవరి 12న తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యాన హైదరాబాదులో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ఉపాధ్యాయ సంఘాలు పాల్గొని దాడులకు పాల్పడ్డ వారి పైన చట్టపకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసనగా జనవరి 20న పాఠశాల లకు నల్ల బ్యాడ్జిలు ధరించి హాజరుకావాలని పిలుపు ఇవ్వాలని నిర్ణయించినది.వివిధ సందర్భాల్లో పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై జరుగుతున్న దాడులను ముక్తకంఠంతో ఖండించడం జరిగింది. పాఠశాలలను కుల మత, వర్గ రహిత కేంద్రాలుగా ఉండేట్లు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని రకాల పాఠశాలల్లో పని చేస్తున్న టీచర్లు ఈనెల 20న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్రంలోని 23 ఉపాధ్యాయ సంఘాలు పిలుపు ఇచ్చాయి. రాష్ట్రంలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పింగిళి శ్రీపాల్ రెడ్డి , దామోదర్ రెడ్డి(పి ఆర్ టియుటిఎస్) పర్వత రెడ్డి, జి సదానంద గౌడ్( ఎస్ టి యు) చావ రవి, వెంకట్ (టిఎస్యుటిఎఫ్) సిహెచ్ అనిల్ కుమార్ నన్నెబోయిన తిరుపతి (టిపిటిఎఫ్), సోమయ్య, టిలింగారెడ్డి (డిటిఎఫ్), ఎన్.యాదగిరి,ఇ.రవిందర్ (బిటిఎఫ్) ఆర్ రాజగంగారెడ్డి, ఎస్ గిరిధర్ గౌడ్(జిహెచ్ఎం అసోసియేషన్) కటకం రమేష్, అంజిరెడ్డి(టీఆర్టిఎఫ్) మణిపాల్రెడ్డి, నల్లబ్యాడ్జీల నిరసనలో పాల్గొంటున్నారు.

## ఏనాడైనా రైతులను ఆదుకున్నారా..!

- పదేళ్ళు అధికారంలో ఉన్నపుడు గుర్తుకురాని రైతులు
- ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు గుర్తుకు వస్తున్నారా?
- మంత్రి తుమ్మల



తెలంగాణ బ్యూరోప్రతినిధి : పదేళ్ళు అధికారంలో ఉన్నవుడు గుర్తుకురాని రైతులు ఈ రోజు బీఆర్ఎస్ నాయకులకు గుర్తుకు వస్తున్నారా అని ప్రశ్నించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతు బంధు నాట్లు వేసేటప్పుడు ఇచ్చాం అంటున్న వారికి, ప్రతి పంట కాలములో రైతుబంధు ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పటిదాకా ఇచ్చారో తెలియకపోతే ఒకసారి తెలుసుకొని మాట్లాడితే బాగుండేదన్నారు. రైతుబంధు పేరు చెప్పి పంటల భీమా, వ్యవసాయ యాంత్రికరణ పథకాలకు తిలోదకాలు ఇచ్చింది ఏవరు.? అని ఆయన అన్నారు. అంతేకాకుండా.. పంట నష్ట పోయినవుడు ఏనాడైన రైతులను ఆదుకున్నారా.. అని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఈ మధ్యకాలంలో చేస్తున్న రైతు దీక్షల పేరిట చేస్తున్న కొత్త విన్యాసాలు , అక్కడ వారు చేస్తున్న ప్రకటనలు చూసి తెలంగాణ రైతాంగం నవ్వుకుంటున్నారని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గత పదేళ్లలో వారి ప్రభుత్వంలో జరిగినట్టు చెప్పుకుంటున్న అభివృద్ధికి, ప్రస్తుత సంవత్సర కాలంలో కాంగ్రెస్ చేసిన కార్యక్రమాలను మరొక్కసారి వారికి గుర్తుచేస్తున్నామన్నారు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు టికెట్లు ఇవ్వని
# రాజకీయ పార్టీలకు పతనం తప్పదు

- కాంగ్రెస్, బీజేపీలు బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి
- ఓట్లు బీసీలవి.. సీట్లు అగ్రకులాలకు ఎలా కేటాయిస్తారు ?
- రాహుల్ కాంగ్రెస్ అయితే బీసీలకు టికెట్ ఇవ్వండి
- రెడ్డి కాంగ్రెస్ అయితే రెడ్డికే ఇవ్వండి
- బీసీలకు టికెట్లు ఇవ్వకపోతే స్వతంత్ర అభ్యర్థులుగా బీసీలను బరిలో నిలుపుతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: త్వరలో జరగబోయే శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇవ్వాల్సిందేనని, టిక్కెట్లు ఇవ్వకపోతే ఆ రాజకీయ పార్టీలకు పతనం తప్పదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఇతర బీసీ సంఘాల నేతలతో కలిసి ఆయన మాట్లాడారు ఓట్లు బీసీలవి అయితే సీట్లు అగ్రకులాలకు ఇవ్వడం రాజకీయ పార్టీలకు అనవాయితీగా మారిందన్నారు, అధికారం లేనప్పుడు అధికారంలోకి రావడానికి గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకే టికెట్ లు ఇచ్చిన రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు కూడా అగ్రకులాలకి టికెట్లు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా కరీంనగర్, నిజాంబాద్, మెదక్. అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థిగా ఇప్పటికే బీజేపీ పార్టీ అగ్రకుల రెడ్డి అభ్యర్థికి సీటు ప్రకటించడం జరిగిందని, అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా బిజెపి బాటలోనే రెడ్లకు టికెట్లు ఇవ్వాలని తహా తహ లాడుతున్నదాతం శోచనీయమన్నారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఇప్పటికే ఉపాధ్యాయ సంఘాలైన పిఆర్టియు, యుటిఎఫ్, టిపియస్,దాదావు అన్ని సంఘాలు అగ్రకుల రెడ్డి అభ్యర్థులను బరిలోకి దింపుతున్నాయనీ,ఇవి పూర్తిగా బీసీలను విస్మరించి రెండు మూడు శాతం లేని అగ్రకులాలను బరిలోకి దింపితే వారిని ఈ ఎన్నికలలో కచ్చితంగా ఓడించి తీరుతామని ఆయన హెచ్చరించారు. ఇటీవల పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో మిత్ర పక్షాలకు మద్దతిస్తామని, కరీంనగర్, నిజాంబాద్, మెదక్ అదిలాబాద్ పట్టభద్రులనియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నిలువుతామని పేర్కొన్నారని, వారి మిత్రపక్షలైన ఉపాధ్యాయ సంఘాల వారు ఇప్పటికే అగ్రకుల రెడ్డి అభ్యర్థులను ప్రకటించారని దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెడ్డి అభ్యర్థులకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తుందన్నారు, కనీసం పట్టభద్రుల అభ్యర్థి అయిన బీసీలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఒకవైపు బీసీ కులగణన జరిగి బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటా దక్కాలని ఆయన మాట్లాడుతుంటే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఇందుకు విరుద్ధంగా బీసీలకు టికెట్లు ఇవ్వకుండా రెడ్డి అభ్యర్థులకే టికెట్ లు ఇస్తూ రాహుల్ మాటను బుట్ట దాఖలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అసలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది రాహుల్ కాంగ్రెస్ న? రెడ్డి కాంగ్రెస్ న తెలవట్లేదని రాహుల్ కాంగ్రెస్ అయితే బీసీలకు టికెట్ ఇవ్వాలని, రెడ్డి కాంగ్రెస్ అయితే రెడ్లకే టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కుల సంఘాలతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి బీసీలకు అగ్రకుల రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వని పక్షంలో స్వతంత్రంగా బీసీ అభ్యర్థులను ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలబెట్టడానికి ఈ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశం లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, రాష్ట్ర కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి సాగర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూదాని సదానందం, ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కడారి వెంకటేష్ గౌడ్, బీసీ మహిళా సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు సిద్ధాంతం శ్యామల, బీసీ నాయకులు గుంటి మహేష్, ఇంద్రం రజక తదితరులు పాల్గొన్నారు.

## డబ్బా కొట్టుకోవడం మానేయండి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలపై బీఆర్ఎస్ నేత హరీశ్రావు మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారూ.. మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్న దుస్థితి నెలకొందని తెలిపారు. ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన మీకు చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమని అన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక వెతలు పడుతున్నారని హరీశ్రావు తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేల మంది చిరు ఉద్యోగులు జీతాలు ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తులు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందని అన్నారు. దాదాపు అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని తెలిపారు. కండ్లు కాయలు కేసులా జీతాల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కుర్చీ కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామనే డబ్బా ప్రచారం చేసుకోవడం మానేసి పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికైనా చిరు ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇండియన్ స్పేస్ రిసెర్చ్ ఆర్గనైజేషన్, ఇస్రో) ఘనమైన కిరీటంలో మరో కలికితురాయి చేరి మురిసింది. భవ్య భారతం మరో చారిత్రక అంతరిక్ష విజయం సగర్వంగా స్వంతం చేసుకుంది. 2024 ముగుస్తున్న శుభ గడియల్లో ఇస్రో ప్రయోగించిన 99వ పిఎస్ఎల్వి-సి60 మానవరహిత అంతరిక్ష ఉపగ్రహాల అనుసంధాన (స్పేస్ డాకింగ్ ఎక్సపరిమెంట్ మిషన్, స్పెడెక్స్) మిషన్ను 07 డిసెంబర్ 2024న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి విజయవంతంగా ప్రయోగించగా 16 జనవరి 2025 వేకువ జామున అనుసంధాన లక్ష్యాన్ని ఛేదించడంలో విజయం సాధించిన అమెరికా, రష్యా, చైనా దేశాల సరసన 4వ దేశంగా చేరడం ప్రతి భారతీయుడికి గర్వకారణంగా నిలుస్తున్నది. ఈ అంతరిక్ష ఉపగ్రహ అనుసంధాన ప్రక్రియ విజయవంతం కావడంతో రానున్న రోజుల్లో ఇస్రో చేపట్టబోయే భారీ అంతరిక్ష యాత్రలకు కీలక పరిజ్ఞానాన్ని ఒడిసిపట్టనున్నది. స్పెడెక్స్ మిషన్ ద్వారా ఒక్కొక్కటి 220 కేజీల బరువు కలిగిన రెండు (స్పేస్క్రాఫ్ట్) లేదా వ్యోమనౌకలను పిఎస్ఎల్వి రాకెట్ సహాయంతో భూమికి 475 కిమీ దూరంలో ఒకే కక్ష్యలో ఒక్కొక్క దానికి 15 కిమీ దూరం ఉండే విధంగా ప్రవేశపెట్టారు. ఈ రెండు స్పేస్క్రాఫ్టుల్లో ఒక దానిని 'టార్గెట్' అని, రెండవ దానిని 'చేజర్' అని పిలుస్తారు. ఈ రెండు వ్యోమనౌకలు 16 జనవరి 2025 ఉదయ వేళ వేగ నియంత్రణతో పరస్పరం దగ్గరకు తీసుకువచ్చి అనుసంధానం కావడంతో ఛేజర్ నెమ్మదిగా టార్గెట్కు చేరువై రెండు

# డాకింగ్ సక్సెస్‌తో ఇస్రో విజయదరహాసం !

ఉపగ్రహాలు అనుసంధాన ప్రక్రియ పూర్తి కావడంతో స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం అయినట్లు ఇస్రో శాస్త్రవేత్తలు సగర్వంగా ప్రకటించారు.

స్పేస్క్రాఫ్టుల అనుసంధాన ప్రక్రియ టెక్నాలజీ పునాదిగా రానున్న రోజుల్లో అనేక అత్యాధునిక అంతరిక్ష సవాళ్లను అధిగమించడానికి మార్గం సుగమం అయినట్లు వివరిస్తున్నారు. స్పెడెక్స్ ప్రయోగాలతో ఉపగ్రహాల రిపేరింగ్ లేదా సర్వీసింగ్, 2035 నాటికి అంతరిక్షంలో "భారతీయ అంతరిక్ష స్టేషన్" ఏర్పాటు, చంద్ర మండల సాంపిల్స్ తీసుకురావడం, ఒక ఉపగ్రహం లేదా వ్యోమనౌక నుంచి మరో దానికి మెటీరియల్ బదిలీ చేయడం, ఒక స్పేస్క్రాఫ్ట్ నుంచి మరో స్పేస్క్రాఫ్ట్‌కి మానవుల బదిలీ, విద్యుత్ శక్తి బదిలీ, చంద్ర మండలంపై ప్రయోగాలను ముమ్మరంగా చేయడం, వ్యోమనౌకలకు ఇంధనం అందించడం, వ్యోమనౌకల జీవితకాలాలను పెంచడం, బహురాకెట్ల ప్రయోగాలను సులభంగా చేయడం, మేక్రోగ్రావిటీలో భారీ మౌళిక వనరులను అసెంబ్లింగ్ చేయడం, ప్రైవేట్ భాగస్వామ్యాలతో అంతరిక్ష ప్రయోగాలకు ఊపిరులూదడం లాంటి అత్యాధునిక అంతరిక్ష ప్రయోగాలకు ప్రయోజనాలు చేకూరనుంది.

2023లో "చంద్రయాన్-3" ప్రయోగంతో ఎవరూ ప్రయత్నించని చంద్ర మండల దక్షిణ ధృవంపై వ్యోమనౌక కాలుమోపడంతో ఆ ఘనత సాధించిన నాలుగవ దేశంగా కీర్తిని గడించడం చూసాం, హర్షాతిరేకాలు వ్యక్తం చేసాం. అదే ఊపులో 2024సో ఇస్రో చేసిన అంతరిక్ష ప్రయోగాల్లో అంతర్జాతీయ అంతరిక్ష ప్రయోగాల యాత్రలో భారతం తన స్థానాన్ని పదిలపరుచుకోవడం సంతోషదాయకం. 2024లో ఇస్రో ప్రయోగించిన ముఖ్య ప్రయోగాల్లో ఎక్స్-రే అధ్యయన పిఎస్ఎల్వి-సి58, సౌర అధ్యయనానికి ఉద్దేశించిన ఆదిత్య-ఎల్1 హారంలో ఆర్బిట్, అత్యాధునిక వాతావరణ అంచనాకు ప్రయోగించిన జిఎస్ఎల్వి-ఎఫ్14/ఇన్సాట్-3డిఎస్, విపత్తు/ పర్యావరణ నిర్వహణకు ఈఓఎస్-08, సమాచార వితరణకు జిఎస్ఏటి-ఎన్2లతో పాటు ఏడాది చివరన విజయవంతంగా ప్రయోగించిన 99వ ఇస్రో ప్రయోగం "స్పెడెక్స్" ఉపగ్రహ అనుసంధాన ప్రయోగాలు భారత అంతరిక్ష పరిశోధనలకు మచ్చుతునకలుగా నిలుస్తున్నాయి. 2025 జనవరి చివర వారంలో ఇస్రో ప్రయోగించనున్న 100వ జిఎస్ఎల్వి‌ఎంకె-2 రాకెట్ మన ఇస్రో విజయ ప్రస్థానాన్ని కొనసాగించనుంది. 2028లో తొలి వీనస్ మిషన్ చేపట్టేందుకు ఇస్రో ఏర్పాట్లు చేస్తున్నది. 2027లో నిర్వహించనున్న మరో చంద్రయాన్-4 ప్రోగ్రామ్ ద్వారా చంద్ర మండలంపై సాంపుల్స్ సేకరించి మరో ఉపగ్రహ అనుసంధానంతో వాటిని తీసుకురానున్నారు.

భారత అంతరిక్ష చరిత్రలో మరో వినూత్న అధ్యాయానికి తెర లేపిన ఇస్రో రానున్న రోజుల్లో పలు అత్యాధునిక సాంకేతిక కలిగిన ఉపగ్రహాల ప్రయోగంతో ప్రపంచ దేశాలను అబ్బుర పరచాలని, 2035 నాటికి మనదైన భారతీయ అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నేటి డాకింగ్ ప్రయోగాలతో రేపటి అంతరిక్ష యాత్ర కొత్తపుంతలు తొక్కాలని కోరుకుందాం. స్పెడెక్స్ ప్రయోగం విజయవంతం కావడంలో అహర్నిషలు కృషి చేసిన శాస్త్రవేత్తల బృందానికి శుభాకాంక్షలు తెలియజేద్దాం.

## పుష్కరాలలో పెట్టే పిండాకూళ్లు చనిపాయినవారి
# ఆత్మలువచ్చి తినడం అబద్ధం

అసలు ఆత్మ అనేది అబద్ధం.మెదడుచేసే ప్రక్రియను మనపూర్వీకులు ఆత్మ అనుకునేవారు. అంతేతప్ప అత్మ అనేదిప్రత్యేకంగా లేదు .చనిపోవటం అంటే మెదడు పనిచెయ్యకపోవటమే .మరి అలాంటిఆత్మ , పురోహితులు పుష్కరాలలో పెట్టే పిండాకూళ్ళ కోసం కాకిరూపంలో ఆవురావురంటూ వచ్చితినడం అబద్ధంకాదా !! ఒక్కపుష్కరాలలోనే కాదు చనిపొఇనతరువాత చిన్నదినం , పెద్దదినం , నెలమాచికం , సంవత్సరీకం అంటు పెట్టే వన్నికుడా పురోహితులపొట్టకూటి కోసమే ! అసలుఆత్మే లేనపుడు ఇలాచెయ్యటం పొట్టకూటిరాయుళ్ల నాటకమే అన్నది గుర్తించాలి. అంతేకాదు ఆత్మకు ఆకలిదప్పికలు ఉండవు అని కృష్ణుడు గీతలో చెప్పాడు . గీత రెండోఅధ్యాయం 22 శ్లోకంలో చనిపోయినవాని ఆత్మ వెంటనె అప్పటికె రడీగాఉన్న వేరొకశరీరంలోకి దూరుతోంది అనికుడా స్పష్టంగా చెప్పాడు .మరి పిండాకూళ్ళసమయంలో పురోహితుడు పెట్టే పిండంకోసం ఆత్మయెక్కడనుండి ఎగురుకుంటు వస్తుంది ? పురోహితవర్గం చెప్పాలి. కృష్ణుడుచెప్పేది నిజమా లేక పురోహితుడు చెప్పేదినిజమా ! వాళ్లిద్దరూ తేల్చుకోవాలి. అసలు అత్మ కల్పితమన్నది వాస్తవం.

పుష్కరాలపేరుతొ ప్రభుత్వం పెద్దప్రచారం చేస్తుంది. అలాచెయ్యటం రాజ్యాంగవిరుద్ధం.పుష్కరాలలోమునిగితే పుణ్యవస్తుందని చెప్పేవారిపై చర్యలుతీసుకొవాలి.మొన్న ఉత్తరద్వారంగుండా దేవున్నిచూస్తే పుణ్యలోకాలు పోతారన్నప్రచారంతో ఆరుగురు ప్రాణాలుకోల్పోయారు. ఇదికూడా అంతే !పుష్కరాలలోమునిగితే వచ్చేది పుణ్యంకాదు , లక్షలాదిమంది వదలిన మలమూత్రాలతో కలసిపోయిన ఆనీటిని నోట్లోపోసుకోవటం , నెత్తినపోసుకోవటం , రుద్దుకోవటం వలన రకరకాలైన జబ్బులు వచ్చేప్రమాదముంది.మనదేశంలోని నదులకంటె లోతైన , పొడవయిన నదులు ఇతరదేశాలలో చాలాఉన్నాయి.అక్కడ ఎక్కడాలేని పుష్కరాలు ఇక్కడే ఎందుకున్నాయి ?ఇదంతా ఒకవర్గంవారు తమపొట్టకూటికోసం ఏర్పాటుచేసుకున్న తంతుమాత్రమే అన్నవాస్తవాన్ని ప్రజలు గ్రహించాలి.

**నార్నెవెంకటసుబ్బయ్య**
**9290617819**

# జెలెన్‌స్కీ, పుతిన్‌లు ఒప్పుకునేదెన్నడు !

- ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కి వెయ్యి రోజులు
- ఈ యుద్ధ మారణహోమానికి ముగింపే కనిపించని వైనం
- 1.5 లక్షల రష్యా బలగాలు ప్రాణాలను కోల్పోయారని నివేదికలు
- అయినా ఉక్రెయిన్‌ను ఆక్రమించాలని రష్యా పోరాటం ఉధృతం
- 15 మాసాల ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం ముగింపు దిశగా అడుగులు

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**
**ం 9949700037**




24 ఫిబ్రవరి 2022న ప్రారంభమైన ఉక్రెయిన్‌పై రష్యా దాడులు పూర్తి యుద్ధంగా మారు గత వెయ్యి రోజులు దాటుతూ 1058వ రోజు దాటుతున్న వేళ, ఈ యుద్ధ మారణహోమానికి ముగింపే కనిపించడం లేదు. గత 15 మాసాలుగా జరిగిన ఇజ్రాయిల్-పాలస్తీనా యుద్ధం కాల్పుల విరమణ, యుద్ధ ముగింపుకు అంగీకారం కుదరడం హర్షదాయకం. ఉక్రెయిన్ - రష్యా యుద్ధంలో ఇరు పక్షాలకు చెందిన లక్షల మంది సైనికులు, సాధారణ పౌరులు ప్రాణాలు కోల్పోగా, మిలియన్ల కొద్దీ గాయపడడం, పది మిలియన్లకు పైగా ఉక్రెనియన్లు నిర్వాసితులుగా మారడంతో శరణార్థి శిబిరాల్లో అమానవీయ దుస్థితుల్లో బలవంతంగా ఊపిరి పీల్చుకుంటున్నారు. వివిధ అంచనాల ప్రకారం ఇప్పటి వరకు లక్ష వరకు ఉక్రెనియన్ బలగాలు చనిపోగా, 4 లక్షలకు పైగా గాయపడ్డారు. అదే విధంగా కనీ సం 1.5 లక్షల రష్యా బలగాలు ప్రాణాలను కోల్పోయారని తెలుస్తున్నది. రష్యా ఆక్రమించిన భూభాగాన్ని వెనక్కి తీసుకోవడానికి ఉక్రెయిన్, ఉక్రెయిన్‌ను ఆక్రమించాలని రష్యా తమ తమ పోరాటాలను ఉధృతంగా చేస్తున్నాయి.

**ఉక్రెయిన్ గత చరిత్ర - యుద్ధం ప్రారంభం:**

1700ల్లో రష్యా సామ్రాజ్య పాలనలో ఉన్న ఉక్రెయిన్ 1917లో రష్యా ఉద్యమంతోరష్యా సామ్రాజ్య పాలన నుంచి విముక్తమై 1922లో సోవియట్ యూనియన్‌లో భాగమై పోయింది. 1930ల్లో మిలియన్ల ఉక్రెనియన్లు కరువుకాటకాలతో ప్రాణాలను కూడా కోల్పోవడం జరిగింది. 1991లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఉక్రెయిన్ స్వతంత్ర దేశంగా నిలబడింది. రష్యాలోని మెజారిటీ ప్రజలే కాకుండా పుతిన్ లాంటి నాయకులు కూడా ఉక్రెయిన్ తమ దేశంలో భాగమే అని భావించడంతో రెండు దేశాల మధ్య విభేదాలు రోజు రోజుకు పెరగడం, చివరకు 24 ఫిబ్రవరి 20 22 న రష్యా పూర్తి స్థాయి దాడి చేయడంతో యుద్ధం అనివార్యం అయ్యింది. 2019లో ఉక్రెయిన్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో పాటు అమెరికా, యూరోప్ దేశాల సహకారంతో యుద్ధం మారణహోమంగా మారింది. రష్యా పక్షాన చైనా, ఇరాన్, ఉత్తర కొరియాలు నిలవడంతో నువ్వా నేనా అనే రీతిలో మారణహోమం కొనసాగుతున్నది.

**సమీపంలో కానరాని యుద్ధ విరమణ ఆలోచనలు:**

నేడు ఉక్రెయిన్-రష్యా యుద్ధం కాల్పుల విరమణ లేదా ముగింపుకు రావాలంటే ఇరు పక్షాలను ఒక టేబుల్‌పై చర్చలకు కూర్చోబెట్టాల్సి ఉంది. ఇది చాలా కష్టసాధ్యమని ప్రస్తుత పరిస్థితులు స్పష్టం చేస్తున్నాయి. ఈ యుద్ధానికి చరమగీతం పాడడానికి నాలుగు మార్గాలు కనిపిస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. వీటిలో యుద్ధం దీర్ఘకాలం కొనసాగడం, యుద్ధ తీవ్రత తగ్గడం, యూఎస్ యూరోప్‌ల సహకారంతో ఉక్రెయిన్ గెలవడం, లేదా రష్యా గెలుపు బాటన నిలవడం లాంటి పరిష్కార మార్గాలు కనిపిస్తున్నాయి. డొనాల్డ్ ట్రంప్ కూడా యుద్ధ ముగింపును కోరుతున్నప్పటికీ రష్యా ఆధిపత్యాన్ని అంగీకరించడం అసాధ్యమే. యూఎస్, యూరోప్‌ల మిలటరీ, ఆర్థిక సహకారంతో మాత్రమే ఉక్రెయిన్ పై చేయి సాధించగలదు.కాల్పుల విరమణ లేదా యుద్ధ విరమణ చర్చలకు ఉక్రెయిన్ అంగీకరిస్తున్నప్పటికీ ఈ ప్రతిపాదనలను రష్యా వ్యతిరేకిస్తున్నది.

ఎవరు పట్టు వారిది. యుద్ధ భూమిలో పోతున్న ప్రాణాలు ఇరువురివి. ఇరు దేశాలు పౌర సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. దౌత్య పర మైన ప్రతిపాదనలు ఆదిలోనే తుంచబడుతున్నాయి. జెలెన్‌స్కీ, పుతిన్‌లు మంకు పట్టు పట్టుకొని మారణహోమం చూస్తున్నారు. మరణాల లెక్కలను సవరించుకుంటున్నారు. ఆకలి కేకలను మించి యుద్ధ మోతలు మోగిస్తున్నారు. రష్యా గెలుపు పశ్చిమ దేశాలకు ఓటమితో సమానం. ఉక్రెయిన్ గెలుపు రష్యా-చైనాలకు తల వంపులు అవుతున్నది. యుద్ధం దీర్ఘకాలం కొనసాగితే మారణహోమ మమరు భూమి తప్ప అభివృద్ధి ఆనందాలు కనిపించవు. యుద్ధం కొనసాగితే ఇరు దేశాల ప్రజలే కాకుండా ప్రపంచవ్యాప్త 840 కోట్ల ప్రజలు దాని దుష్ప్రభావ వేడికి ప్రభావితం అయ్యారు, అవుతూనే ఉంటారు. గాజా మారణోమ అంతానికి మార్గం దొరికినట్లు, రష్యా దండయాత్రకు కూడా ఓ పరిష్కారం సత్వరమే దొరకాలని కోరుకుందాం.

# ఫార్ములా కేసులో కేటీఆర్ సెల్ఫ్ క్లీన్ చిట్ దేనికో?

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

- ఏసీబీ, ఈడీ విచారణలో ఎలాంటి అవినీతి జరగలేదన్న వాదన
- ఇరు సంస్థలు ఒకే తరహా ప్రశ్నలడిగాయంటూ ఎద్దేవాలు
- ఇప్పటికే అధికార దుర్వినియోగంపై ఏసిబి వాదనలతో ఏకీభవించిన కోర్టులు
- ఆధారాలున్నాయని కన్వీన్స్ అయిన తర్వాతే విచారణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్
- మనీల్యాండరింగ్, ఫారిన్ ఎక్స్ చేంజ్ మేనేజ్మెంట్ యాక్ట్(ఫెమా) కేసుల కోణంలో ఈడీ విచారణ

ఫార్ములా ఈ కార్ రేసు కేసు విచారణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తనకు తాను క్లీన్ చిట్ ఇచ్చేసుకుంటున్నారు. ఫార్ములా కార్ కేసు విచారణ కోసం ఇప్పటికే కేటీఆర్ ను ఏసీబీ, ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఒక్కోసారి విచారించిన విషయం తెలిసిందే. కేటీఆర్ ను ఏసీబీ అధికారులు ఉదయం నుండి సాయంత్రంవరకు 6 గంటలు విచారిస్తే, ఈడీ అధికారులు 7 గంటలు విచారించారు. ఈవిచారణపై కేటీఆర్ మాట్లాడుతు ఏసీబీ, ఈడీ విచారణలో ఎలాంటి అవినీతి జరగలేదన్న విషయం బయటపడిందని తనకు తానే క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చేసుకున్నారు. రెండుదర్యాప్తుసంస్థల విచారణకు ఒకసారి హాజరుకాగానే కేటీఆర్ తనకు తానే క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చేసుకోవటం ఏమిటో అర్ధంకావటంలేదు.కేటీఆర్ కు క్లీన్ సర్టిఫికేట్ ఇవ్వాల్సింది ఏసీబీ, ఈడీలు కాదని అందరికీ తెలిసిందే. ఫార్ములా కార్ రేసు కేసులో ఎలాంటి అవినీతి జరగలేదని క్లీన్ సర్టిఫికేట్ ఇవ్వాల్సింది కోర్టు మాత్రమే. ఎందుకంటే ఫార్ములా కార్ కేసులో అవినీతి, అధికార దుర్వినియోగం, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లుగా ఏసీబీ చూపించిన ఆధారాలతో హైకోర్టు ఏకీభించింది. కేటీఆర్ ను విచారించేందుకు ఏసీబీ దగ్గర అన్నీ ఆధారాలున్నాయని కన్వీన్స్ అయిన తర్వాతే విచారణకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఏసీబీ కేసునమోదు చేసి ఎఫ్ఐఆర్ బుక్ చేయగానే దాని ఆధారంగా ఈడీ కూడా కేటీఆర్ తో పాటు సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని సహ నిందితులుగా చేర్చి కేసులు నమోదుచేసి ఎఫ్ఐఆర్ లు కట్టింది. మనీల్యాండరింగ్, ఫారిన్ ఎక్స్ చేంజ్ మేనేజ్మెంట్ యాక్ట్(ఫెమా) కేసుల కోణంలో ఈడీ విచారణ చేస్తోంది.

ఫార్ములా కారు రేసు నిర్వహణ సంస్థ ఫార్ములా ఈ ఆపరేషన్స్ కు అనుకూలంగా కేటీఆర్ అధికారదుర్వినియోగానికి పాల్పడినట్లుగా ఏసీబీ చాలా ఆధారాలను సేకరించింది. హెచ్ఎండీఏ నుండి బ్రిటన్లోని ఎఫ్ఈవో కంపెనీకి రు. 45 కోట్ల చెల్లింపులో కేటీఆర్ నిబంధనలకు నీళ్ళొదిలేసినట్లు బయటపడింది. ఎఫ్ఈవో కంపెనీకి నిధుల చెల్లించేందుకు ఆర్ధికశాఖ అనుమతి తీసుకోలేదు, క్యాబినెట్ ఆమోదం కూడా తీసుకోలేదన్నది వాస్తవం. ఈ రెండు



అధికారదుర్వినియోగం కిందకు వస్తుంది. పదికోట్లరూపాయలకు మించి ఎవరికైనా చెల్లింపులు చేయాలంటే సంబంధిత శాఖలు ముందుగా ఆర్ధికశాఖ అనుమతి తీసుకోవాలి. ఇక్కడ హెచ్ఎండీఏ ఆర్ధికశాఖ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. కారణం ఏమిటంటే హెచ్ఎండీఏ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ పరిధిలోనే ఉండటం.

అప్పట్లో తనపరిధిలోకే హెచ్ఎండీఏ వస్తుంది కాబట్టి ఆర్ధికశాఖ అనుమతి తీసుకోకుండానే చెల్లింపులు చేసేయమన్నారు. విదేశీకంపెనీకి చెల్లింపులు చేయాలంటే అందుకు క్యాబినెట్ ఆమోదం తప్పనిసరి. ఆర్ధికశాఖకు చెప్పకుండానే, క్యాబినెట్ ఆమోదంలేకుండానే రు. 45 కోట్ల చెల్లింపులు చేసేశారు. దీనికి కారణం ఏమిటంటే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కేటీఆర్ కొడుకు కావటమే. స్వయాన కేసీఆర్(%ఖజ=%) కొడుకు పైగా మంత్రి కూడా కావటంతో కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలను ప్రశ్నించేధైర్యం ఉన్నతాధికారులకు లేకపోయింది. పై రెండుఅంశాలు అధికారదుర్వినియోగం కిందకే వస్తాయని ఏసీబీ తేల్చేసింది. అలాగే విదేశీకంపెనీకి విదేశీకరెన్సీలో చెల్లింపులు చేయాలంటే ముందుగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) ) అనుమతి తీసుకోవాలి. బ్రిటన్ కంపెనీకి చెల్లింపులు చేసేముందు హెచ్ఎండీఏ ఆర్బీఐ అనుమతి కూడా తీసుకోలేదు. దీనికి కూడా కారణం కేటీఆరే. కేటీఆర్ ఆదేశాల కారణంగానే ఆర్బీఐకి చెప్పకుండానే హెచ్ఎండీఏ నిధులను బదిలీ చేసేసింది. ఇక్కడ నిబంధనలఉల్లంఘన స్పష్టంగా కనబడుతోంది. హెచ్ఎండీఏ నుండి బ్రిటన్ కంపెనీకి పౌండ్లలో రు. 45 కోట్ల చెల్లింపులు జరిగిన విషయం బయటపడగానే ఆర్బీఐ తెలంగాణ ప్రభుత్వానికి రు. 8 కోట్ల జరిమానా విధించింది. విదేశీకంపెనీకి నిధుల బదిలీలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లుగా అంగీకరించింది కాబట్టే ప్రభుత్వం రు. 8 కోట్ల జరిమానాను చెల్లించింది. 8 కోట్ల రూపాయల జరిమానాను తెలంగాణ ప్రభుత్వం ఆర్బీఐకి జరిమానా ఎందుకు చెల్లించింది ? ఎందుకంటే కేటీఆర్ నిబంధనలను ఉల్లంఘించారు కాబట్టే. కేటీఆర్ బ్రిటన్ కంపెనీకి రు. 45 కోట్లు చెల్లించమని మౌఖికంగా ఇచ్చిన ఆదేశాల ప్రకారమే తాను నిధులు మంజూరు చేయాలని అప్పటి చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డిని ఆదేశించినట్లు మున్సిపల్ శాఖ ప్రిన్సిపుల్ సెక్రటరీగా పనిచేసిన అర్వింద్ కుమార్ అంతర్గతవిచారణలో రాతమూలకంగా వాగ్మూలమిచ్చారు. నిధులు విడుదలచేసి చెల్లింపులు చేయమని కేటీఆర్, అర్వింద్ నుండి వచ్చిన ఆదేశాల ప్రకారమే తాను బ్రిటన్ కంపెనీకి చెల్లింపులు చేసినట్లు బీఎల్ఎన్ రెడ్డి ఏసీబీ విచారణలో చెప్పారు.

కాబట్టి ఫార్ములా కార్ కేసు లొట్టపీసు కేసని, ఇందులో ఎలాంటి అవినీతి జరగలేదని ఏసీబీ, ఈడీ విచారణలో తేలినట్లుగా తనకు తాను సెల్ఫ్ క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చుకుంటే సరిపోదు. తనకు తాను క్లీన్ సర్టిఫికేట్ ఇచ్చుకునేట్లయితే ఏసీబీ, ఈడీ దర్యాప్తు ఎందుకు, కోర్టులో విచారణ ఎందుకు ? అయినా ఫార్ములా కేసు లొట్టపీసు కేసని ఒకవైపు చెబుతునే ప్రతిరోజు పదేపదే ఇదే కేసుగురించి కేటీఆర్ ఎందుకు మాట్లాడుతున్నట్లు ? తమనేతలతో ఎందుకు మాట్లాడిస్తున్నట్లు ?

# జాతి రత్నానికి భారత రత్న ఇంకా ఎంతకాలం ?

నందమూరి తారక రామారావు 1923 వ సంవత్సరం మే 28 వ తేదీన కృష్ణా జిల్లాలోని నిమ్మకూరు అనే గ్రామంలోని రైతు కుటుంబంలో జన్మించారు. 1947 లో పట్టభద్రుడైన రామారావు మొదట సబ్ రిజిస్ట్రార్ గా ప్రభుత్వ ఉద్యోగంలో చేరారు.తన జీవితాశయం అయిన సినిమాలలో నటించాలనే కోరికతో కొద్దికాలానికే ఉద్యోగానికి రాజీనామా చేశారు.1949 లో మనదేశం చిత్రం ద్వారా చిత్రపరిశ్రమలోకి ప్రవేశించిన యన్.టి.ఆర్ మూడు వందలకు పైగా చిత్రాలలో నటించడం గొప్ప పరిణామం. అనేక చిత్రాలకు రామారావు దర్శకత్వం వహించడం విశేషం. పౌరాణిక, జానపద,సాంఘిక చిత్రాలలో అనేక వైవిధ్యభరితమైన పాత్రలలో నటించి రాష్ట్ర, దేశ ప్రజలను మెప్పించడం గమనార్హం. అప్పట్లో రామారావు వేసిన రాముడు,కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు ప్రజల హృదయాలలో ఆరాధ్య దైవంగా చెరగని ముద్ర వేసుకున్నారనడంలో ఎటువంటి సందేహం లేదు. రామారావుకు 1968 లోనే పద్మశ్రీ పురస్కారం లభించింది.1978 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు రామారావును గౌరవ డాక్టరేట్, కళాప్రపూర్ణతో సత్కరించారు.చిత్ర పరిశ్రమలో రామారావు ప్రవేశించిన నాటి నుండి చివరి రోజు వరకు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడుగా ఒక వెలుగు వెలిగారు. చిత్ర పరిశ్రమలో ఉన్నప్పుడు యన్.టి.ఆర్ అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అంతటితో ఆగకుండా దశాబ్దాల నుంచి తనను దైవ సమానులుగా ఆరాధిస్తూ సమాజంలో గొప్ప పేరు ప్రఖ్యాతులు కట్టబెట్టిన తెలుగు ప్రజల రుణం తీర్చుకోవాలనే గొప్ప సంకల్పంతో అన్న యన్.టి.ఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అని భావించి తెలుగువాడి ఆత్మగౌరవం నినాదంతో యన్.టి.ఆర్ 1982 వ సంవత్సరములో మార్చి29న తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అరవై సంవత్సరాల వయసులో రాజకీయ పార్టీని స్థాపించిన రామారావు చైతన్యరథం పై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము అంతా నిర్విరామంగా తిరగడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా చెప్పవచ్చు. రాష్ట్రంలో అప్పటి వరకు దశాబ్దాల తరబడి పాతుకుపోయిన కాంగ్రెస్సు పార్టీని మట్టి కరపించి యన్.టి.ఆర్ 1983 ఎన్నికల్లో విజయం సాధించి అధికారములోకి వచ్చి సంచలనం సృష్టించారు. ఈ పరిణామం దేశంలో అప్పట్లో అత్యంత శక్తివంతమైన నాయకురాలు గా పేరుగాంచిన ఇందిరా గాంధీని మరియు ఇతర జాతీయ రాజకీయ నాయకులను నివ్వెరపోయేటట్లు చేసింది. అదేసమయంలో యావత్తు ప్రపంచ దృష్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పై పడింది.1983 లోముఖ్యమంత్రి గా భాధ్యతలు స్వీకరించిన రామారావుని సంవత్సరం గడవక ముందే1984 లో కాంగ్రెస్సు పార్టీ గవర్నర్ ద్వారా కుట్ర చేసి పదవి నుంచి తొలగించింది.ఈ పరిణామము పట్ల ఆగ్రహించిన తెలుగు ప్రజలు దేశంలో ఎక్కడా, ఎన్నడూ



జరగని విధముగా సుమారు నెల రోజులు ఆందోళనలు చేసి అనేక మంది ప్రాణాలు కోల్పోయి తిరిగి యన్.టి.ఆర్ ను ముఖ్యమంత్రి పీఠముపై క్కూర్చోబెట్టడం చరిత్ర సృష్టికి కేంద్రబింధువు గా నిలిచింది. యన్.టి.ఆర్‌పై తెలుగు ప్రజలకు ఉన్న నమ్మకము, అభిమానము ఈ చర్య మరోమారు తేటతెల్లం చేసింది.అదేవిధంగా ఈ పరిణామము తెలుగువాడి సత్తాను మరోమారు ప్రపంచానికి చాటిచెప్పింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో అప్పటి వరకు మూసగా ఉన్నరాజకీయాలు యన్.టి.ఆర్ రాకతో సమూల మార్పులు చోటు చేసుకున్నాయి. గతానికి భిన్నంగా రెండు రూపాయలకు కిలో బియ్యం పథకము, స్త్రీలకు ఆస్తిలో హక్కు, బిసిలకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు, జనతా వస్త్రాలు, విధ్యుత్ స్లాబ్ విధానం,సంపూర్ణ మద్య నిషేధము, రెడ్డి, కరణం, పటేల్, పట్వారీ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థ ఆచరణ, మధ్యాన్న భోజన పథకం, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంచలనాత్మక ప్రజా సంక్షేమ పథకాలకు, పాలనా సంస్కరణలకు స్వీకారం చుట్టి పాలనలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు యన్.టి.ఆర్ దిశ-దశ చూపడం విశేషము. నేషనల్ ఫ్రంట్ స్థాపించి దేశ స్వాతంత్రమునకు వారసత్వపార్టీ గా అప్పటి వరకు చెప్పుకుంటున్న కాంగ్రెస్సు పార్టీకి వెన్నులో వణుకు పుట్టించి దేశ రాజకీయాలలో కూడా విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత యన్.టి.ఆర్ కే దక్కింది. రాజకీయాలలో గతానికి భిన్నంగా సామాజిక న్యాయం కచ్చితంగా అమలు పరచిన యుగపురుషులు రామారావు. యస్.సి, యస్.టి, బిసి, మైనారిటీ మరియు మహిళలు ప్రస్తుతం అత్యధికంగా ఉభయ రాష్ట్ర రాజకీయాలలో రాణిస్తుండడానికి ప్రధాన కారణం రామారావు అప్పట్లో అమలు చేసిన సామాజిక న్యాయం అనే ఆయుధం అని కచ్చి తంగా చెప్పవచ్చు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు చెందిన వారికి రాజకీయంగా, ఆర్ధికంగా దశ,దిశ సూచించిన మహానుభావులు రామారావు.తిరుమలలో అనేక సంస్కరణలు అమలు చేసి హిందువుల ఆరాధ్యదైవం, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఖ్యాతి ప్రపంచ నలుమూలలకు వ్యాపింపచేసిన చరిత్ర పురుషులు యన్.టి.ఆర్. అంతటి ఖ్యాతి గడించిన యన్.టి. రామారావు తెలుగు ప్రజలతో పాటూ యావత్ దేశ ప్రజలు గర్వించదగిన జాతి రత్నం అని ఖచ్చితంగా చెప్పవచ్చు. యన్.టి.ఆర్ చిత్ర పరిశ్రమలో మరియు రాజకీయాలలో సుధీర్ఘకాలం చేసిన సేవకు భారతరత్న పురస్కారం ఇప్పటివరకు వరించకపోవడంఆశ్చర్యకరం మరియు దురదృష్టకరం. యన్.టి.రామారావు 1996 జనవరి 18న దివంగతులయ్యారు. యన్.టి.ఆర్ అమరులై సుమారు మూడు దశాబ్దాలు గడుస్తున్నా ఇంతవరకు భారతరత్న పురస్కారం లభించకపోవడం వెనుక ఉన్న కేంద్ర ప్రభుత్వ పక్షపాత దోరణిని మరియు సొంత పార్టీ వైఫ్యల్యాన్ని నందమూరి అభిమాలు తీవ్రంగా విమర్శిస్తుండడం గమనార్హం. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే రామారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇవ్వాలని పలు మహానాడులతో పాటూ శాసనసభలో అనేక పర్యాయాలు తీర్మానం చేశారు. అయినా రామారావుకు ఇప్పటివరకు భారతరత్న పురస్కారం కేటాయించకపోవడంపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలు కేంద్రప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో నిరసన వ్యక్తం చేస్తూ ఉన్నారు. దేశంలోనే మొట్టమొదటిగా ప్రజా సంక్షేమ పథకాలకు బీజం వేసిన ముఖ్యమంత్రిగా రామారావు ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం ఎర్పరచుకున్నారు. యన్.టి. ఆర్ తన చివరి శ్వాస వరకు సిద్ధాంత పరంగానే రాజకీయాలు చేశారనేది నిర్వివాదఅంశం. సాటి తెలుగువారైన పి. వి. నరసింహారావు 1991 లో దేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పి.వి పోటీచేసిన నంధ్యాల పార్లమెంటుకు రామారావు తన పార్టీ తరపున అభ్యర్థిని పోటీకి పెట్టకపోవడం విశేషం. అదేసమయంలో ప్రధాని పి.వి.నరసింహారావు ను యన్.టి.ఆర్ హైదరాబాద్ లోని తన నివాసానికి ఆహ్వానించి తెలుగు సాంప్రధాయము ప్రకారం స్వయంగా వడ్డించిన గొప్ప సంస్కార వంతులు. రామారావు దివంగతులు అయిన 1996 నుండి ఇప్పటి వరకూ భారత ప్రభుత్వం ప్రకటించిన భారతరత్న పురస్కారాలు పరిశీలిస్తే యన్.టి.ఆర్ దీనికి అర్హులా? కాదా ? అనే విషయం సామాన్య మానవునికి సైతం సులభంగా అర్ధమవుతుంది. యన్.టి. రామారావు నాలుదు దశాబ్దాలు పాటూ చిత్రపరిశ్రమకు మరియు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి, నేషనల్ ఫ్రంట్ కన్వీనర్ గా దేశానికి చేసిన విశిష్ట సేవలను పరిగణిలోకి తీసుకుని ఇప్పటికైనా యుద్ధ ప్రాతిపదికన భారతరత్న పురస్కారం ఇవ్వవల సిన ఆవశ్యకత నరేంద్ర మోదీ ప్రభుత్వంపై అధికంగా ఉందనేది నిర్వివాదాంశం.

**కైలసాని శివప్రసాద్. 9440203999**



# జిజి ఇంజనీరింగ్ ఆర్థిక ఫలితాలు

GG ENGINEERING LIMITED

హైదరాబాద్ : జి జి ఇంజినీరింగ్ లిమిటెడ్, 2024 డిసెంబరు 31తో ముగిసిన తొమ్మిది నెలల అనావృత ఆర్థిక ఫలితాలను జనవరి 16, 2025న నిర్వహించిన బోర్డు సమావేశంలో ఆమోదించింది. 2024 డిసెంబరు 31తో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో, కంపెనీ ఆదాయం 70.70% పెరిగి రూ. 23,161.72 లక్షలుగా నమోదైంది. ఈబిఐటిడిఏ 325.85% వృద్ధితో రూ. 1,164.36 లక్షలకు చేరింది. పాట్ 376.36% పెరిగి రూ. 778.57 లక్షలుగా ఉంది.
2024 డిసెంబరు 31తో ముగిసిన తొమ్మిది నెలల కాలంలో, కంపెనీ ఆదాయం 70.70% పెరిగి రూ. 23,161.72 లక్షలుగా నమోదైంది. ఏబిటా 325.85% వృద్ధితో రూ. 1,164.36 లక్షలకు చేరింది. పిఏటి 376.36% పెరిగి రూ. 778.57 లక్షలుగా ఉంది.2006లో స్థాపించబడిన జి జి ఇంజినీరింగ్ లిమిటెడ్ అత్యుత్తమమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ - స్ట్రక్చరల్ స్టీల్ మరియు ఇంజినీరింగ్ ఉత్పత్తుల కోసం పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపు పొందింది. మౌలిక వసతులు, మెగా ప్రాజెక్టులు, ఆధునిక భవనాలు వంటి అనేక రంగాల్లో తమ ఉత్పత్తులతో విశ్వసనీయతను కలిగి ఉంది. పర్యావరణ అనుకూలతతో కూడిన ఉత్పత్తులు, ప్రణాళికలతో భవిష్యత్ నిర్మాణంలో ముందంజ వేస్తోంది."ట్రస్ట్, నాణ్యత, అద్భుతత"తో, జి జి ఇంజినీరింగ్ లిమిటెడ్ తన భాగస్వాములు మరియు గ్లోబల్ కమ్యూనిటీలకు మరింత మెరుగైన భవిష్యత్‌ను అందించేందుకు కృషి చేస్తోంది.

## ఏఐలో స్థిరత్వాన్ని అభివృద్ధి చేస్తోన్న కెఎల్‌హెచ్ బాచుపల్లి




ఢిల్లీ :నేటి శక్తివంతమైన ప్రొఫెషనల్ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన కీలకమైన నైపుణ్యాలు మరియు జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా కె ఎల్ హెచ్ బాచుపల్లి క్యాంపస్ ఇటీవల ఆకర్షణీయమైన వర్క్షాప్ల మరియు నాయకత్వ అభివృద్ధి సెషన్ల శ్రేణిని నిర్వహించింది. ఈ కార్యక్రమాలు, అభ్యాస అనుభవాన్ని మెరుగుపరచడం మరియు విద్యార్థులు వారి సంబంధిత రంగాలలో భవిష్యత్ ఆవిష్కర్తలు మరియు నాయకులుగా మారడానికి సిద్ధం చేయ డం లక్ష్యంగా పెట్టుకున్నాయి.ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం, రోబోట్రానిక్స్ క్లబ్తో కలిసి, తరగతి గది సిద్ధాంతం మరియు పరిశ్రమ అభ్యాసం మధ్య అంతరాన్ని తగ్గించడానికి దృష్టి సారించి, డ్రోన్ ప్రోటోటైపింగ్పై ఒక లీనమయ్యే వర్క్షాప్ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఈపిఐటి రీసెర్చ్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ వడ్లూరి వరుణ్ కీలకోపన్యాసం చేశారు. అతను డ్రోన్ టెక్నాలజీ, పరిశ్రమలలో దాని పెరుగుతున్న అనువర్తనాలు మరియు ఈ రంగంలో పురోగతిపై తన నైపుణ్యాన్ని పంచుకున్నాడు. డ్రోన్ ప్రోటోటైప్లను నిర్మించడానికి, సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక ఫలితాలుగా మరియు అనుభవపూర్వక అభ్యాసంగా మార్చడానికి విద్యార్థులు ఆచరణాత్మక సెషన్లలో పాల్గొన్నారు.

## టాటా మోటార్స్ @ భారత్ మొబిలిటీ గ్లోబ లల్ ఎక్స్పో 2025



న్యూఢిల్లీ: ప్రతిష్ఠాత్మక భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో (ఆటో ఎక్స్పో) 2025 ప్రారంభ రోజున, భారతదేశపు అతిపెద్ద ఆటో మరియు మొబిలిటీ సొల్యూషన్స్ కంపెనీ టాటా మోటార్స్, అల్ట్రా-ఆధునిక వాహనాలు, అత్యాధునిక భావనలు, అధునాతన అగ్రిగేట్లు మరియు తెలివైన డిజిటల్ సొల్యూషన్ల బోల్డ్ శ్రేణిని ఆవిష్కరించింది. 50 కి పైగా ప్రదర్శనలతో కూడిన అతిపెద్ద ప్రదర్శనతో, టాటా మోటార్స్ వ్యక్తిగత చలనశీలత మరియు వాణిజ్య రవాణా యొక్క ప్రతి విభాగాన్ని మార్చడం కోసం తన దార్శనికతను ప్రదర్శించింది. కాంపాక్ట్ కార్లు మరియు శక్తివంతమైన ఎస్యువిల నుండి చురుకైన మినీ ట్రక్కులు మరియు కఠినమైన హెవీ-డ్యూటీ క్యారియర్ల వరకుబీ టాటా మోటార్స్ భద్రతను పెంచడానికి, అసాధారణమైన పనితీరును అందించడానికి మరియు కస్టమర్ అనుభవాన్ని పునర్నిర్వచించడానికి రూపొందించిన దాని తదుపరి తరం, గ్రీన్ మొబిలిటీ సొల్యూషన్లను ప్రదర్శించింది. ఈ అద్భుతమైన ప్రదర్శనలు 22 జనవరి 2025 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపం (ప్రగతి మైదాన్)లోని హాల్ నంబర్ 1లో ప్రదర్శించబడతాయి.టాటా మోటార్స్ తన ఇంజనీరింగ్ నైపుణ్యం యొక్క వారసత్వాన్ని మరియు 'మేడ్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్' పట్ల లోతైన అభిరుచిని అత్యాధునిక మానవ-కేంద్రీకృత డిజైన్ మరియు స్మార్ట్, కొత్త యుగ సాంకేతికతలతో సజావుగా కలపడం ద్వారా భవిష్యత్తు గురించి తన దార్శనికతను జీవం పోసింది.టాటా మోటార్స్ భవిష్యత్ సిద్ధంగా ఉన్న వాహనాలు, అధునాతన భావనలు మరియు తెలివైన పరిష్కారాల విస్తృత ప్రదర్శన గురించి మాట్లాడుతూ, టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మరియు టాటా మోటార్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ "ఎనిమిది దశాబ్దాలుగా, టాటా మోటార్స్ మొబిలిటీ యొక్క భవిష్యత్తును రూపొందించడంలో, భద్రత, డిజైన్, కనెక్టివిటీ మరియు స్థిరత్వంలో పురోగతికి మార్గదర్శకంగా నిలిచింది. కస్టమర్లు, కమ్యూనిటీలు మరియు మన దేశానికి విలువను సృష్టించాలనే లోతైన నిబద్ధత ద్వారా శ్రేష్ఠత కోసం మా నిరంతర కృషికి ఆజ్యం పోసిందన్నారుజ

## బడ్జెట్ సమావేశాల్లో కొత్త ఆదాయపు పన్ను బిల్లు




న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం త్వరలో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని తీసుకురానుంది. మరికొన్ని రోజుల్లో ప్రారంభం కాబోయే బడ్జెట్ సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశం ఉంది. రెండో విడత సమావేశాల్లో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టనున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఐటీ చట్టాన్ని మరింత సులభతరం చేస్తూ, నిబంధనలు అందరికీ అర్థమయ్యేలా ఈ కొత్త చట్టాన్ని తెస్తున్నారు. "పార్లమెంట్ బడ్జెట్ సెషన్లో కొత్త ఆదాయపు పన్నుకు సంబంధించి బిల్లును ప్రవేశపెడతాం. ఇది పూర్తిగా కొత్త చట్టం. ప్రస్తుత ఉన్న చట్టానికి సవరణ కాదు. ప్రస్తుతం దీనికి సంబంధించిన ముసాయిదాను న్యాయ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోంది. బడ్జెట్ రెండో విడత సమావేశంలో దీన్ని ప్రవేశపెట్టనున్నారు" అని సంబంధిత అధికారులు పేర్కొన్నారు.
పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రెండు విడతల్లో నిర్వహించనున్నారు. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత, మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 31న పార్లమెంట్లో రాష్ట్రపతి ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం కానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ను ఫిబ్రవరి 1న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టనున్నారు. రెండో విడత బడ్జెట్ సమావేశాల్లో ఆదాయపు పన్ను బిల్లు చర్చకు రానుంది.

### భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో

## కియా ఇండియా కొత్త ఈవి6 ఆవిష్కరణ

న్యూఢిల్లీ : ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో కొత్త ఈవీ6ని ఆవిష్కరించింది. బ్రాండ్ ఎలక్ట్రిక్ ప్రయాణంలో మరో మైలురాయిని సూచిస్తూ కొత్త కియా ఈవి6 బుకింగ్లు ప్రారంభమవుతాయని కియా ఇండియా ప్రకటించింది.
కియా ఇండియా కొత్తగా ప్రారంభించిన కియా సిరోస్తో సహా దాని ఉత్పత్తి శ్రేణితో గ్లోబల్ టెక్నాలజీ, విలాసవంతమైన డిజైన్ మరియు స్థిరమైన ఇంజనీరింగ్ను సజావుగా సమన్వయం చేయడం ద్వారా సరిహద్దులను నెట్టడం యొక్క వారసత్వాన్ని కూడా ప్రదర్శిస్తోంది. భారత్ మొబిలిటీ పెవిలియన్లోని లీనమయ్యే ప్రదర్శన, స్థిరమైన మరియు వినూత్నమైన రవాణా పర్యావరణ వ్యవస్థ కోసం భారతదేశం యొక్క విజన్కు మద్దతునిస్తూనే ఆటోమోటివ్ ఎక్సలెన్స్ యొక్క భవిష్యత్తును నడిపించడానికి కియా ఇండియా యొక్క నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది.కియా ఇండియా మరియు సిఈఓ గ్వాంగు లీ మాట్లాడుతూ, "కియా ఇండియాలో, ఆటోమోటివ్ పరిశ్రమలో సానుకూల మార్పును తీసుకురావడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈవీ6 మొదటిసారిగా రోడ్లపైకి వచ్చినప్పటి నుండి, ఇది విస్తృతమైన ప్రశంసలను పొందింది, ప్రజాదరణను పెంచుతోంది మరియు బలోపేతం అవుతుంది. ఈ రోజు మనం కొత్త ఈవీ 6 ని ఆవిష్కరించినందున, దాని తాజా హైటెక్ ఆవిష్కరణలతో విద్యుత్ మొబిలిటీ ప్రమాణాలను పునర్నిర్వచించగలమని మేము ఖచ్చితంగా అనుకుంటున్నామన్నారు.

# రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మ్యూజిక్ ఫెస్టివల్



సమకాలీన హిప్-హాప్ బీట్స్‌తో బాలీవుడ్‌లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ 3వ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమ య్యే మ్యూజిక్ ఫెస్టివల్ జనవరి 14, 2025న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. వినియోగదా రులు పాల్గొనడానికి కీలకమైన మూలస్తంభంగా బ్రాండ్ కోసం మ్యూజిక్ నిలిచింది. రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ బాలీవుడ్ శాశ్వతమైన శ్రావ్య గీతా లను హిప్-హాప్ ఉత్సాహంతో ఎంతో ధైర్యంగా కలిపింది.
కార్తీక్ మొహింద్రా, ఛీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మరియు పెర్నాడ్ రికార్డ్ ఇండియాలో గ్లోబల్ బిజినెస్ డవలప్ మెంట్ హెడ్ ఇలా అన్నారు, "ప్రజలను ఐక్యం చేయడానికి స్వచ్ఛమైన మేజిక్ యొక్క క్షణాలను సృష్టించడానికి మ్యూజిక్ యొక్క విశ్వజనీయ భాషకు ప్రత్యేకించి లైవ్ అనుభవాలలో, ఈ విశేషమైన శక్తిని కలిగి ఉంది. రాయల్ స్టాగ్ యువతకు మ్యూజిక్ ను తమ కీలకమైన అభిరుచి మూలస్థంభంగా సంబరం చేయడం కొనసాగిస్తోంది. ఇప్పుడు, మేము రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మూడవ ఎడిషన్ విడుదల చేస్తున్న సందర్భంలో, ఉత్తేజభరితమైన కొత్త సౌండ్ స్కేప్తో అనుభవాన్ని పెంచడానికి సిద్ధంగా ఉంది, ఆర్ట్ మరియు సాంస్కృతిక అనుభవాలతో పాటు హిప్-హాప్ సంచలనాత్మకమైన బీట్స్ తో బాలీవుడ్ మెలొడీస్ ను మిశ్రమం చేస్తూ బ్రాండ్ లివింగ్ ఇట్ లార్జ్ సిద్ధాం తానికి ఉదాహరణగా నిలిచింద న్నారు.

# స్విచ్ మొబిలిటీ స్విచ్ లెవ్8 ఆవిష్కరణ




హైదరాబాద్ : హిందూజా గ్రూప్లో భాగమైన స్విచ్ మొబిలిటీ లిమిటెడ్, మిడ్-మైల్ లాజిస్టిక్స్ను అందించే 7.2T కేటగిరీలో విప్లవాత్మక ఎలక్ట్రిక్ లైట్ కమర్షియల్ వెహికల్ స్విచ్ లెవ్8ను ఆవిష్కరించింది. స్థిరత్వం మరియు కార్యాచరణ సామర్థ్యంతో దాని ప్రధాన అంశంగా రూపొందించబడిన స్విచ్ లెవ్8 భారతదేశంలో లాజిస్టిక్స్ రంగాన్ని మార్చ డానికి సిద్ధంగా ఉంది. స్విచ్ మొబిలిటీ ఈఎల్సివి పోర్ట్ఫోలియోకు బలమైన అదనంగా స్విచ్ లెవ్8 కార్గో రవాణాలో సరైన పనితీరు, మన్నిక మరియు స్థిరత్వం కోసం రూపొందించబడింది.
ఈ సందర్భంగా, స్విచ్‌మొబిలిటీ చైర్మన్ ధీరజ్ హిందూజా మాట్లాడుతూ, "స్విచ్ లెవ్8 ఆవిష్కరణ శుభమైన రవాణా పరిష్కారాలను అందించడంలో మా దృఢమైన నిబద్ధతను సూచిస్తుంది. ఈ వాహనం ఆధునిక లాజిస్టిక్స్ యొక్క డిమాండ్లను తీర్చడమే కాకుండా పచ్చని భవిష్యత్తుకు గణనీయంగా దోహదపడే వినూత్న మరియు పర్యావరణ స్పృహతో కూడిన పరిష్కారాలను అందించే మా దృష్టిని ప్రతిబింబిస్తుంది.
స్విచ్ మొబిలిటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మహేష్ బాబు మాట్లాడుతూ, "మిడ్-మైల్ లాజిస్టిక్స్ విభాగంలో సమర్థవంతమైన, విశ్వసనీయమైన మరియు స్థిరమైన పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్ను పరిష్కరించడానికి స్విచ్‌లెవ్8 రూపొందించబడింది. 4 టన్నుల వరకు బలమైన పేలోడ్ సామర్థ్యం మరియు 830 క్యూబిక్ అడుగుల వరకు కంటైనర్ అనుకూలతతో, స్విచ్ లెవ్8 ఆధునిక లాజిస్టిక్స్ కార్యకలాపాల విభిన్న అవసరాలను తీర్చడానికి రూపొందించబడిందన్నారు.

# ముత్తూట్ గ్రూప్ ముత్తూట్ ఫిన్ క్లూజన్ ఛాలెంజ్ 2025




హైదరాబాద్: ముత్తూట్ గ్రూప్ "ముత్తూట్ ఫిన్క్లూజన్ ఛాలెంజ్ 2025"ను ప్రకటించింది, ఇది దేశ యువత ఆర్థిక చేరిక సవాళ్లను పరిష్కరించే వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి ప్రేరేపించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా జరిగే ఆవిష్కరణ పోటీ. ₹9 లక్షల విలువైన బహుమతులు (అతి పెద్ద బహుమతి కొలనులలో ఒకటి) మరియు విజేత లకు ప్రత్యేకమైన ప్రీ-ప్లేస్మెంట్ ఇంటర్వ్యూ అవకాశాలతో, ఈ పోటీ ఆశావహఆవిష్కర్తలు ప్రకాశించ డానికి అసమానమైన వేదికను అందిస్తుంది. "భారతదేశాన్ని ఆర్థిక చేరిక వైపు నడిపించడానికి మీకు అవకాశం" అనే థీమ్తో, ఈ సవాలు దేశ ఆర్థిక దృశ్యాన్ని మార్చడానికి ప్రతిభావంతులైన విద్యార్థుల నుండి తాజా ఆలోచనలను ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తుంది. ముత్తూట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & సైన్స్ మరియు ముత్తూట్ బిజినెస్ స్కూల్ ఈ ఉత్తేజకరమైన చొరవకు అమలు భాగ స్వాములుగా ఉన్నాయి, సజావుగా సంస్థ మరియు నిశ్చితార్థాన్ని నిర్ధారిస్తాయి.
ఈ పోటీలో ఎంపిక చేసిన కళాశాలల నుండి పూర్తి సమయం ఎంబిఏ విద్యార్థులు, వివిధ విద్యా సంవత్సరాల నుండి BE/B.Tech మరియు ఇంటిగ్రేటెడ్ డ్యూయల్-డిగ్రీ విద్యార్థులు పాల్గొనవచ్చు. జట్లు గరిష్టంగా 3 మంది సభ్యులను కలిగి ఉండవచ్చు, క్రాస్-స్పెషలైజేషన్ మరియు క్రాస్-క్యాంపస్ పాల్గొనే పరంగా సరళత ఉంటుంది. పోటీ నిర్మాణంలో ఆన్లైన్ అసెస్మెంట్, ఎగ్జిక్యూటివ్ సారాంశం సమర్పణ, పరిశ్రమ నాయకులతో మాస్టర్క్లాస్ మరియు అగ్ర బృందాలు వారి పరిష్కారాలను ప్రదర్శించే గ్రాండ్ ఫినాలే ఉన్నాయి. రిజిస్ట్రేషన్లను ఆన్లైన్లో చేయవచ్చు, గ్రాండ్‌ఫినాలే మార్చి 4న జరగనుంది.

# ఏఐ చాట్బాట్ 'డిజిటల్ శ్రీపాల్'ను ఆవిష్కరించిన సిమంధర్ ఎడ్యుకేషన్




న్యూఢిల్లీ : దేశంలో అతిపెద్ద ప్రయాణీకుల వాహన తయారీదారు మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్, ఈకో దేశంలో 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లు నేడు ప్రకటించింది. 1.2 మిలియన్ల కస్టమర్లకు నంబర్ 1 ఎంపికగా మరియు లెక్కింపులో, ఈకో సౌకర్యం మరియు ఆచరణాత్మకతకు చిహ్నంగా నిలిచింది. ఇంకా, 2010లో ప్రారంభించినప్పటి నుండి, ఇది కుటుంబాలు మరియు వ్యాపారాల డైనమిక్ అవసరాలను సజావుగా తీర్చింది. #HarSafarBaneKhaas మారుతి సుజుకి ఈకో ప్రతి ప్రయాణాన్ని నిజంగా ప్రత్యేకంగా చేయడానికి రూపొందించబడింది. తనకస్టమర్ల గురించి లోతైన అవగాహనతో రూపొందించబడిన ఈకో, విశ్రాంతి ప్రయాణాన్ని కోరుకునే కుటుంబానికి అయినా లేదా నమ్మదగిన సామర్థ్యం కోసం చూస్తున్న వ్యాపారానికి అయినా, సౌకర్యం మరియు కార్యాచరణను సజావుగా వంతెన చేస్తుంది.
మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఐపార్థో బెనర్జీ మాట్లాడుతూ, "మా ఈకో దేశవ్యాప్తంగా ఉన్న మా కస్టమర్లకు బలానికి మూలస్తంభంగా నిలిచింది. జాయ్ ఆఫ్ మొ బిలిటీని అందించడం నుండి, వ్యవస్థాపకులు మరియు వ్యాపారాల జీవనోపాధిని శక్తివంతం చేయడం వరకు, ఈకో విశ్వసనీయ సహచరుడిగా తన స్థానాన్ని సంపాదించుకుంది. భారతదేశం యొక్క అత్యంత ప్రియమైన వ్యాన్‌గా పరిగణించబడుతున్న ఇది, పట్టణ మార్కెట్లలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది, ఇది దాని మొత్తం అమ్మకాలకు 63% దోహదపడుతుంది. దేశం గర్వించదగ్గ మరియు పురోగతిలో భాగస్వామి అయిన బ్రాండ్‌పై మా కస్టమర్లు నమ్మకం ఉంచి నందుకు మేము హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# మహా కుంభ మేళా సందర్శకుల కోసం అమేజాన్ ఇండియా బెడ్స్




బెంగళూరు : ప్రతి 12 ఏళ్లకు ఒకసారి జరిగే 2025 మహా కుంభ మేళాలో సందర్శకుల అనుభవాన్ని మెరుగుపరచడానికి, వినూత్నమైన ఆలోచనతో సమస్యనునిర్వహించడానికి అమేజాన్ ఇండియా సిద్ధమైంది. జనవరి మరియు ఫిబ్రవరిల లో, లక్షలాది భక్తులు ఈ 45 రోజుల పండగ కోసం ప్రయాగ్‌రాజ్, ఉత్తర్ ప్రదేశ్ ను సందర్శిస్తారు. ఈ కార్యక్రమంలో జరిగే సమయంలో సౌకర్యవంతమైన విశ్రాంతి కోసం అమేజాన్ ఇండియా విలక్షణమైన చొరవను ప్రారంభించింది, దీనిలో భాగంగా తమ సిగ్నేచర్ కార్డ్ బోర్డ్ ప్యాకేజింగ్ బాక్స్ లను పొందికైన బెడ్స్ గా మారుస్తాయి, మేళాకు హాజరైన వారికి ఎన్నో గంటల సౌకర్యవంతమైన నిద్రను కలగచేస్తాయి. అందరికీ అందుబాటులో ఉండే విధంగా వీటిని సందర్శకులకు ఉచితంగా అందచేస్తున్నారు.మేళా జరిగే మైదానంలో కీలకమైన ప్రాంతాలను గుర్తించడానికి అమేజాన్ మహా కుంభ్ అధికారులతో సన్నిహితంగా పని చేసింది. ఇక్కడే అమేజాన్ బెడ్స్ ఎంతో అవసరమైన సౌకర్యాన్ని కేటాయిస్తాయి. ఈ బెడ్స్ లోని ప్రధానమైన భాగం లాస్ట్ అండ్ ఫౌండ్ కేంద్రానికి కేటాయించబడు తుంది, ఈ కేంద్రం అవసరమైన వారికి కేటాయి స్తుంది కాగా కొన్ని సాధారణ ప్రజానీకం కోసం అందచేయబడతాయి. ఇంకా, ఈ బెడ్స్ లో కొన్ని కుంభ్ పోలీసు కర్మచారీస్ కోసం మరియు కుంభ్ ఆసుపత్రి కోసం కేటాయించబడతాయి. వివిధ అవసరాలను తీర్చడం మరియు మేళాలో సాధ్యమైనంత ఎక్కువమందికి వీటిని అందుబాటులో ఉంచడమే ఈ బాక్స్ ల లక్ష్యం."మేము సేవలు అందించే సమాజాల పైన సానుకూలంగా ప్రభావం చూపించడానికి మా మిషన్ కు కీలకంగా మేము అమేజాన్ ఇండియాలో వినూత్నతను చేపట్టాము. ఈ నిబద్ధత నుండే మహా కుంభ్ మేళాతో మా సంబంధం ఉద్భవించింది. నమ్మకమైన సేవకు చిహ్నంగా లక్షలాదిమంది విశ్వసించిన మా దిగ్గజ అమేజాన్ బాక్స్ ల ద్వారా మా కస్టమర్లకు రోజూ సౌకర్యం, సదుపాయం మరియు సంరక్షణ అందించడానికి కృషి చేస్తున్నాం. ఈ బాక్స్ లను బెడ్స్ గా మార్చడం ద్వారా, కార్యక్రమానికి హాజరయ్యే వారి కోసం నిజమైన అవసరాన్ని పరిష్కరించడానికి మేము ఒక అవకాశం చూసాము. ఇది వినూత్నంగా ఆలోచించడమే కాకుండా - స్పష్టమైన తేడాను తీసుకురావడానికి బాక్స్ ను మార్చడం గురించి" అని ప్రజ్ఞ శర్మ, మార్కెటింగ్ డైరెక్టర్, అమేజాన్ ఇండియా అన్నారు

# మారుతి సుజుకి తొలి ఎలక్ట్రిక్ ఎస్యువి - ఈ విటారా ఆవిష్కరణ




న్యూఢిల్లీ : డీకార్బనైజేషన్ మరియు అందరికీ చలనశీలత యొక్క ఆనందం పట్ల తన నిబద్ధతను ప్రదర్శిస్తూ, మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ తన తొలి బ్యాటరీ ఎలక్ట్రిక్ వెహికల్ ఎస్యువి - ఈ విటారాను, సమగ్రమైన 'ఈ ఫర్మ్' ఎలక్ట్రిక్ ఎకో-సొల్యూషన్స్తో పాటు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో ఆవిష్కరించింది.
ఆవిష్కరణ సందర్భంగా సుజుకి మోటార్ కార్పొరేషన్ ప్రతినిధి డైరెక్టర్ మరియు అధ్యక్షుడు తోషిహిరో సుజుకి మాట్లాడుతూ,, "మూడు-కోణాల వ్యూహం ద్వారా బిఈవిలను కస్టమర్లకు ఆకర్షణీయంగా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. మొదటిది సరైన పనితీరు కోసం బిఈవి అంకితమైన ప్లాట్ఫారమ్ను అభివృద్ధి చేయడం. రెండవది కస్టమర్ అవసరాల ఆధారంగా లక్ష్య మార్కెట్లకు సరైన ఉత్పత్తిని అభివృద్ధి చేయడం. మూడవది మన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను ప్రపంచం కోసం ఒకే చోట కేంద్రీకరించడం. ఈ ప్రయోజనం కోసం, దాని నాణ్యమైన ఉత్పత్తులు మరియు స్కేల్ మెరిట్ కారణంగా మేము భారతదేశాన్ని ప్రపంచ తయారీ స్థావరంగా ఎంచుకున్నాము. మరియు గౌరవనీయులైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టి ఇదే. ఎస్యువి. ఇది ఒకే ఛార్జ్తో 61 కిలోవాట్ హవర్ 500 కిమీ1 కంటే ఎక్కువ శక్తిని అందించడానికి అత్యంత సమర్థవంతమైన బ్యాటరీ ప్యాక్ ఎంపికలతో వస్తుంది. లెవల్ 2 ఏడిఏఎస్%ూ%, ఇంటిగ్రేటెడ్ డిజిటల్ డిస్ప్లే మరియు నెక్స్ట్-జెన్ సుజుకి కనెక్ట్ వంటి అనేక ప్రీమియం మరియు అధునాతన లక్షణాలతో మేము ఇ విటారాను అమర్చామన్నారు.

# హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ వచ్చేసింది



గురుగ్రామ్: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ జు భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో ఎంతో ఆసక్తి గా ఎదురుచూస్తున్న హ్యుందాయ్ క్రీటా ఎలక్ట్రిక్ను రూ 17.99 లక్షల పరిచయ ధరతో విడుదల చేసింది. హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ ప్రారంభోత్సవంలో హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అన్సూ కిమ్ మాట్లాడుతూ, "క్రీటా ఎలక్ట్రిక్ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ విద్యుదీకరణ ప్రయాణంలో ఒక నిర్ణయాత్మక క్షణాన్ని సూచిస్తుంది మరియు ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' దార్శనికతకు మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ 'మానవత్వం కోసం పురోగతి' అనే మా దృష్టికి మరియు భారతదేశాన్ని అధునాతన మొబిలిటీ పరిష్కారాల కోసం ప్రపంచ కేంద్రంగా మార్చాలనే హ్యుందాయ్ యొక్క నిబద్ధతకు నిదర్శనం. హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్ భారతీయ ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుందని, ఈ విభాగం వృద్ధికి అవసరమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని మేము విశ్వసిస్తున్నామన్నారు.

### భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025 లో

## టయోటా 'హ్యాపీయర్ పాత్స్ టుగెదర్'




న్యూఢిల్లీ : టయోటా కిర్లోస్కర్ మోటార్ ఆటో ఎక్స్పో - ది మోటార్ షో, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో తన ఉత్తేజకరమైన ఉత్పత్తులు మరియు అధునాతన సాంకేతికతలను ప్రదర్శించింది, ఇది 'అందరికీ మాస్ హ్యాపీనెస్' అనే వాగ్దానాన్ని అందిస్తూనే, కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలు మరియు ఆకాంక్షలను తీర్చడానికి రూపొందించబడింది. బహుళ-మార్గ విధానం ద్వారా కార్బన్ న్యూట్రాలిటీని సాధించే ప్రయత్నంలో, టయోటా పెవిలియన్ భారతదేశంలో దాని సమగ్ర వ్యూహాన్ని "హ్యాపీయర్ పాత్ టుగెదర్" బ్యానర్ కింద ప్రదర్శిస్తుంది, ఇది స్థిరమైన వృద్ధి మరియు సామాజిక శ్రేయస్సు కోసం కంపెనీ యొక్క ప్రపంచ నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025 లోని టయోటా పెవిలియన్ నాలుగు ప్రత్యేక జోన్ల చుట్టూ రూపొందించబడింది, ప్రతి ఒక్కటి విలక్షణమైన అనుభవాన్ని అందిస్తుంది మరియు టయోటా యొక్క బహుళ-మార్గ విధానాన్ని ప్రతిబింబిస్తుంది:

### భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పోలో

## యమహా ఐకానిక్ హెరిటేజ్ విజన్



న్యూఢిల్లీ : ఇండియా యమహా మోటార్ జనవరి 17 నుండి 22 వరకు జరిగే భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో పాల్గొనడం పట్ల గర్వంగా ఉంది, ఇది నాలుగు దశాబ్దాల శ్రేష్ఠతను గుర్తుచేసుకుంటూ భవిష్యత్తు కోసం దాని ఐకానిక్ లెగసీ మరియు వినూత్న దృష్టిని ప్రదర్శిస్తుంది. బ్రాండ్ యొక్క పెవిలియన్ భారతదేశ ప్రీమియం ద్విచక్ర వాహన విభాగానికి యమహా యొక్క మార్గదర్శక సహకారాలను మరియు మొబిలిటీ ల్యాండ్స్కేప్ను రూపొందిం చడంలో దాని నిబద్ధతను నొక్కి చెబుతుంది. పెవిలియన్ థీమ్, "ఆస్పిరేషన్స్ అన్వీల్డ్", సరిహద్దులను అధిగమించ డానికి మరియు యువ భారతీయ రైడర్లను ప్రేరేపించడానికి యమహా యొక్క అచంచలమైన అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్-ముందుకు ఉన్న ఆకాంక్షలతో దాని గొప్ప వారసత్వాన్ని మిళితం చేయడంపై దృష్టి సారించి, యమహా డైనమిక్ ఉత్పత్తి శ్రేణి మరియు జీవనశైలి, పనితీరు మరియు ఆవిష్కరణలను జరుపుకునే లీనమయ్యే అనుభవాల ద్వారా కస్టమర్లతో సన్నిహితంగా ఉండటానికి సిద్ధంగా ఉంది.

## 'మేడ్ ఇన్ ఇండియా' ఫస్ట్-ఎవర్ బిఎండబ్ల్యూ ఎక్స్ 1




'మేడ్ ఇన్ ఇండియా'గా బిఎం డబ్ల్యూ నుంచి మొదటి ఎలక్ట్రిక్ వాహనంగా బిఎండబ్ల్యూ ఎక్స్ 1 లాంగ్ వీల్బేస్ ఆల్ ఎలక్ట్రిక్ నిలిచింది.చెన్నైలోని బిఎం డబ్ల్యూ గ్రూప్ ప్లాంట్లో స్థానికంగా ఉత్పత్తి చేసిన బిఎండబ్ల్యూ ఎక్స్1 లాంగ్ వీల్బేస్ ఆల్ ఎలక్ట్రిక్ ప్రత్యేకంగా ఈ డ్రైవ్ 20 ఎల్ డ్రైవ్ట్రెయిన్లో అందుబాటులో ఉంది. బిఎం డబ్ల్యూ గ్రూప్ ఇండియా , ప్రెసిడెంట్ మరియు సిఈఓ విక్రమ్ పవా, మాట్లాడుతూ, "బిఎం డబ్ల్యూ మొట్టమొదటి ఎక్స్ 1 లాంగ్ వీల్బేస్ ఆల్ ఎలక్ట్రిక్ను విడుదల చేయడం ద్వారా భారతీయ ప్రీమియం ఆటోమోటివ్ విభాగంలో ఒక విప్లవానికి నాంది పలికింది. ఇది పెద్దది, ఇది ఒక ఎస్యువి, ఇది ఒక ఈవీ మరియు ఇది ఒక బిఎం డబ్ల్యూ ! అదే విధంగా ఎక్స్ 1 లాంగ్ వీల్బేస్ నిత్యం, మీ మార్గంలో ఆధిపత్యం చెలాయించేందుకు సిద్ధంగా ఉంటుంది. అన్నారు.

# ఎడ్ టెక్ భౌగోళిక అంతరానికి వారధి



హైదరాబాద్ : భారతీయ ఎడ్ టెక్ రంగం విద్యలో భౌగోళిక అంతరాన్ని చురు గ్గా తొలగిస్తోంది మరియు లక్షలాది మందికి నాణ్యమైన అభ్యాసాన్ని అందుబాటు లోకి తెస్తోంది. ఇంటర్నెట్ మరియు మొబైల్ అసోసియేషన్ ఆఫ్ ఇం డియా మరియు గ్రాంట్ థోర్న్టన్ భారత్ సంయుక్తంగా రూపొందించిన నివేదిక ప్రకారం, 98% ఉపాధ్యాయులు మరియు 69% తల్లిదండ్రులు భౌగోళిక అడ్డంకులను అధిగమించడంలో దాని పాత్రను గుర్తించారు. 'ఇంపాక్ట్ స్టడీ ఆఫ్ ఎడ్ టెక్ ఇన్ ఇండియా: డ్రైవింగ్ ఇన్నోవేషన్ %డ% క్రియేటింగ్ ఆపర్చునిటీస్' అనే నివేదికను ఈరోజు ఇండియా డిజిటల్ సమ్మిట్లో విడుదల చేశారు. ఈ నివేదికకు లీడ్స్కూల్ మరియు ఇన్ఫినిటీ లెర్న్ మద్దతు ఇస్తున్నాయి.ఎడ్ టెక్ ప్లాట్ఫారమ్లు స్థానికంగా అందుబాటులో లేని అధిక-నాణ్యత విద్యా సేవలు, వనరులు మరియు కోర్సులకు ప్రాప్యతను అందిస్తాయని నివేదిక నొక్కి చెబుతుంది. ఇందులో వీడియో లెక్చర్లు, ఇంటరాక్టివ్ మాడ్యూల్స్ వర్చువల్ తరగతి గదులు ఉన్నాయి, విభిన్న నేపథ్యాల విద్యార్థులు వారి భౌగోళిక స్థానంతో సంబంధం లేకుండా నాణ్యమైన విద్యను పొందగలరని నిర్ధారిస్తుంది.94% మంది విద్యార్థులు మరియు 84% మంది ఉపాధ్యాయులు ఎడ్ టెక్ కంటెంట్ను ఆకర్షణీయంగా భావిస్తున్నారని మరియు ప్లాట్ఫారమ్లు విద్యా పరిజ్ఞానం మరియు పరిశ్రమ డిమాండ్ల మధ్య అంతరాన్ని తగ్గిస్తున్నాయని నివేదిక హైలైట్ చేస్తుంది. ఈ అమరిక వివిధ రంగాలలో ఉపాధిని పెంపొందిస్తోంది,

## ఉగ్రవాదానికి పాక్ మద్దతు

- ఇప్పుడు అదే ఆదేశాన్నే కబళిస్తోంది
- పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ విసుర్లు
- ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన మంత్రి

ముంబయి: పాకిస్థాన్‌పై భారత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ మరో సారి విరుచుకుపడ్డారు. ఉగ్రవాదాన్ని 'క్యాన్సర్' వ్యాధితో పోల్చిన ఆయన.. పాక్ పెంచి పోషించిన ఉగ్రవాదం ఇప్పుడు ఆ దేశ ప్రజలనే కబళిస్తోందని విమర్శించారు. ముంబయిలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న జైశంకర్.. దాయాదిపై విమర్శలు గుప్పించారు. " మన పొరుగున ఉన్న పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోంది. అదే ఇప్పుడు వారి పాలిట శాపమైంది. అది క్రమంగా ఆ దేశ రాజకీయాల్లోకీ ప్రవేశిస్తోంది. సీమాంతర ఉగ్రవాదాన్ని అణచివేయాలని భారత్ సహా పలుదేశాలు కోరుతున్నాయి." అని జైశంకర్ తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి వెనుకబాటుకు తావివ్వకూడదని సూచించారు. పాశ్చాత్య విధానానికి భారత్ వ్యతిరేకమైనప్పటికీ.. వ్యూహాత్మక ప్రయోజనాల కోసం మద్దతిస్తుందని పేర్కొన్నారు. ఆయుధీకరణ విషయంలో భారత్ స్వావలంబన పెంచుకోవాల్సిన అవసరముందన్నారు.

భారత్‌ను 'విశ్వబంధు'గా అభివర్ణించిన జైశంకర్.. స్నేహాన్ని పెంచుకుంటూ, సమస్యలను తగ్గించుకుంటూ ప్రపంచ వేదికపై భారత్ ఓ నమ్మకమైన భాగస్వామిగా వ్యవహరిస్తోందని చెప్పారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. పరస్పర గౌరవం, ప్రయోజనాలు, సుహృద్భావ సంబంధాలు అనే మూడు అంశాలే భారత దౌత్య విధానమని స్పష్టం చేశారు. గత పదేళ్లలో వివిధ దేశాలతో జరిగిన ఒప్పందాలు, ప్రపంచ వేదికలపై భారత్‌కు దక్కిన గుర్తింపే అందుకు నిదర్శనమని చెప్పారు.



# 65 లక్షల కుటుంబాలకు ఆస్తి కార్డులు..



- వర్చువల్‌గా అందించిన ప్రధాని
- 230 జిల్లాల్లోని లబ్ధిదారులకు కార్డులు
- స్వామిత్వ పథకంతో గ్రామీణ ప్రజలకు సాధికారికత
- లబ్ధిదారులకు అభినందనలు తెల్పిన మోడీ
- రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ లబ్ధిదారులతో ప్రధాని మాటా మంతి

ఢిల్లీ: సర్వే ఆఫ్ విలేజెస్ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్‌డ్ టెక్నాలజీ ఇన్ విలేజ్ ఏరియాస్ ( పథకం కింద ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజలకు ఆస్తి కార్డులను పంపిణీ చేశారు. శనివారం వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. దాదాపు 65 లక్షల మందికి పైగా కార్డులు అందించారు. ఈ పథకం కింద దేశంలోని 10 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 230 జిల్లాల్లోని లబ్ధిదారులు కార్డులు అందుకున్నారు. గ్రామీణ ప్రజలకు సాధికారికత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం స్వామిత్వ పథకాన్ని ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. న మొత్తం 50 వేల గ్రామాల్లోని లబ్ధిదారులకు ఈ పథకం కింద ప్రయోజనం చేకూరింది. ఈసందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారిని ఉద్దేశించి ప్రధాని ప్రసంగించారు. "ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్ ముఖ్యమంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్షలాది మంది ఈ పథకం ప్రయోజనాలు పొందుతున్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు. లబ్ధిదారులకు నా అభినందనలు" అని ప్రధాని పేర్కొన్నారు. "ఐదేళ్ల క్రితం కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించింది. ఇన్నేళ్లలో 1.5 కోట్ల మందికి స్వామిత్వ ఆస్తి కార్డులు పంపిణీ చేశాం. ఈ రోజు మరో 65 లక్షల కుటుంబాలు ఈ కార్డులను పొందాయి. దీంతో గ్రామాల్లోని 2.25 కోట్ల మంది తమ ఇంటికి సంబంధించిన శాశ్వత ఆస్తి కార్డులను పొందారు" అని ప్రధాని తెలిపారు. అనంతరం రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్‌కు చెందిన లబ్ధిదారులతో ప్రధాని మోదీ మాట్లాడారు.

### ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు
## రాజ్యాంగ విరుద్ధం

- మోహన్ భాగవత్‌పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మండిపాటు




పట్నా: దేశ స్వాతంత్ర్యం విషయంలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యాఖ్యానించారని మండిపడ్డారు. బిహార్ రాజధాని పట్నాలో జరిగిన 'సంవిధాన్ సురక్ష సమ్మేళన్' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. "భాజపా, ఆర్ఎస్ఎస్ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అణగారిన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. మైనారిటీ, దళితులు రాజకీయాల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ, వారికి ఎలాంటి అధికారాలు ఉండడం లేదు. ఆర్ఎస్ఎస్ సహా మరికొన్ని సంస్థలే దేశాన్ని నడుపుతున్నాయి. దేశ సంపద కొందరు పారిశ్రామిక వేత్తల చేతుల్లోనే ఉంది. భారత రాజ్యాంగం ఒక పుస్తకం మాత్రమే కాదని.. దళితులు ఎదుర్కొన్న అన్యాయాల గురించి అది మాట్లాడుతుంది" అని రాహుల్ పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా కులగణన కచ్చితంగా అవసరమని.. ఇది అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తుందని రాహుల్ అన్నారు. కాగా.. ఇటీవల ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ స్వాతంత్ర్యం విషయంలో కీలక వ్యాఖ్యలు చేశారు. అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన రోజునే భారత్ నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందిందన్నారు. శత్రువులతో భారత్ ఎన్నో శతాబ్దాల పాటు పోరాడిందని.. అయితే రామమందిర ఉద్యమం ఎవరినీ వ్యతిరేకించడానికి ప్రారంభించింది కాదన్నారు. దేశం తనను తాను మేలుకొల్పుకోవడానికి చేసింది మాత్రమేనని అన్నారు. భారత్ తన కాళ్లపై నిలిచి ప్రపంచానికి మార్గం చూపుతుందని.. రామమందిర ప్రతిష్ఠాపన సందర్భంగా దేశంలో ఎలాంటి అసమ్మతి చోటు చేసుకోలేదన్నారు. ఈ వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. మోహన్ భాగవత్ రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడారని విమర్శించారు.

### స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్రలో
## భాగస్వాములు కండి

- పరిశుభ్రమైన , ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటేనే ఉత్తమ ఫలితాలు
- మైదుకూరులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: స్వచ్ఛాంధ్రప్రదేశ్ సామాజిక సేవా కార్యక్రమంలో ఐదు కోట్ల ఆంధ్రులు భాగస్వాములు కావాలి. స్వర్ణ ఆంధ్ర–స్వచ్ఛ ఆంధ్ర కోసం ముందుకొచ్చిన లక్షలాదిమందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. గాంధీజీ కలలు కన్న పరిశుభ్రమైన భారతదేశం కోసం మనమంతా పాటు పడదామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2024 ఎన్నికల్లో గెలుపు తర్వాత స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయించామని, అది మైదుకూరు నుంచే మొదలుపెట్టడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి నెలా మూడో శనివారం జరిగే ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొనాలని సీఎం పిలుపునిచ్చారు. మైదుకూరులో 'స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర' ర్యాలీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పరిసరాల పరిశుభ్రత విషమంలో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించిన పారిశుద్ధ్య కార్మికులను ముఖ్యమంత్రి సత్కరించారు. అనంతరం పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సంకల్పానికి కట్టుబడి ఉండాలని ప్రతిజ్ఞ చేశారు. వందనమ్మ అనే మహిళ ఇంటికి వెళ్లి చెత్త నిర్వహణను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు.

**పారిశుద్ధ్య సాధన దిశగా ప్రతి ఒక్కరూ చేతులు కలపాలి...**

2014, అక్టోబర్ 2న నరేంద్ర మోదీ నాయకత్వంలో స్వచ్ఛ భారత్ కు శ్రీకారం చుట్టారు. అదే స్ఫూర్తితో ముందుకు వెళ్తున్నాము. నేను 1995లోనే పచ్చదనం పరిశుభ్రతకు శ్రీకారం చుట్టాను. పారిశుధ్య సాధన, పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మలవిసర్జనకు ముగింపు పలకడం వంటి కార్యక్రమాలు నిర్వహించాము. మన చుట్టుపక్కల ఇంకా పూర్తిస్థాయిలో పరిశుభ్రత లేదు. జపాన్ వంటి దేశాల్లో కాగితం ముక్క కూడా రోడ్డుపై వేయరు. మనం మాత్రం ఇంట్లో ఉండే చెత్త ఊడ్చి రోడ్డుపై వేస్తాము. ఇదో అలవాటుగా మారింది. ఒక రాజకీయ నాయకుడిగా నేను పాదయాత్ర సమయంలో ప్రత్యక్షంగా చూశాను. కొన్ని చోట్ల అపరిశుభ్రత తాండవించేది. ఊరి మొదట్లోనే మరుగుదొడ్లు, చెత్తా, చెదారం దర్శనమిచ్చేవి. మరుగుదొడ్లు లేక పల్లెల్లో ఆడవాళ్లు ఇబ్బందులు పడేవారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని సమైక్యాంధ్రలో ఆత్మగౌరవం పేరుతో ప్రతి ఆడబిడ్డకు మరుగుదొడ్లు కట్టించాము. కట్టెల పొయ్యితో వంట చేస్తూ నా తల్లి సహా ఎందరో ఆడబిడ్డలు పడుతున్న కష్టం కళ్లారా చూసి దీపం పథకం ప్రవేశపెట్టాను. దీపం 2 కింద ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాము. 2015, ఫిబ్రవరి 8న ముఖ్యమంత్రుల సమావేశం నిర్వహించిన ప్రధాని మోదీ దేశాన్ని స్వచ్ఛ భారతదేశంగా తయారుచేయాలని కమిటీ వేశారు. ఆ కమిటీకి నన్ను కన్వీనర్ గా నియమించారు. ప్రపంచమంతా తిరిగి కొత్త విషయాలు తెలుసుకుని సమగ్ర నివేదిక ఇచ్చాను. దాని ప్రకారం దేశమంతా స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వనరుల సమీకరణ, ప్రజల్లో స్ఫూర్తి నింపడం, సమర్ధవంతంగా పనిచేసిన వ్యక్తులను గౌరవించడం వంటి వాటిపై దృష్టిపెట్టి మంచి ఫలితాలు సాధించాము.

**పారిశుద్ధ్య నిర్వహణలో రాజీపడం :** కొన్ని తరాలుగా ఆచరించినవే మనకు అలవాటుగా వస్తాయి. ప్రతి ఒక్క వ్యక్తి మంచిగా ఆలోచన చేయాలి. మనసును స్వచ్ఛంగా ఉంచుకోవాలి. శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. లేకపోతే ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఇంటిని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి. మనం పని చేసే వాతావరణం ఆహ్లాదంగా ఉండేలా చూసుకోవాలి. రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరూ ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలి. కొన్ని నిర్దిష్ట లక్ష్యాలు పెటుకున్నాము. 12 నెలలూ..12 థీమ్ లు తీసుకున్నాము. మీలో చైతన్యం తీసుకొస్తాం. మనం పాటిస్తేనే ఎదుటివారు మన మాట వింటారు. పదిమందికి స్ఫూర్తినిచ్చేలా ఉండాలి. పరిశుభ్రత ఉంటేనే పర్యాటకులు రాష్ట్రానికి వస్తారు. పిల్లల్లు, పెద్దలు పర్యావరణం, పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలి. నూటికి నూరు శాతం వ్యర్థాలు సేకరిస్తాము.

తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి ఆ వ్యర్థాలను 100 శాతం శాస్త్రీయంగా ప్రాసెసింగ్ చేస్తాము. తిరిగి ఉపయోగించగల వ్యర్థా లను రీ సైక్లింగ్ చేస్తాము. ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించారా, లేదా అనేదానిపై మానిటరింగ్ చేస్తాము. చెత్త నుంచి ఆదాయం వస్తుంది. రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ముందుకొస్తే మనం అనుకున్న పని విజయవంతమవుతుంది.

**మంచి ఆలోచనలు జీవితాన్నే మార్చేస్తాయి :** చెడు ఆలోచనలు రాకుండా మన మైండ్ ని మనమే నియంత్రించుకోవాలి. 2025, అక్టోబర్ 2 నాటికి సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సమర్ధవంతంగా అమలు చేస్తాము. 2014–19 మధ్య స్వచ్ఛాంధ్రప్రదేశ్ పేరుతో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహించాము. చాలా ఫలితాలు వచ్చాయి. పట్టణ ప్రాంతాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. నేను మచిలీపట్నంలో పర్యటించినప్పుడు నాలుగు రోడ్లు కలిసే సెంటర్ లో గుట్టలు గుట్టలుగా చెత్త వేయడాన్ని గమనించాను. దాని వల్ల అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పీల్చే గాలి, తాగే నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. అందుకే పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి. అక్టోబర్ 2 నాటికి నూటికి నూరు శాతం ఎక్కడా చెత్త కనపడకూడదని మున్సిపల్ శాఖకు ఆదేశాలిచ్చాను. రోడ్డుపై ఒక్క కాగితం కూడా కనపడకుండా శుభ్రం చేస్తాము. నేను సమైక్యాంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ లో చెత్తను సేకరించేందుకు సైకిళ్లు ఇచ్చి రెండు మూడు కిలోమీటర్లకు ఒక మనిషిని పెట్టాను. మైదుకూరు, పక్కనున్న పల్లెల్లో 12 కిలోమీటర్లలో రోడ్లు వేస్తాము. మైదుకూరును ఒక మోడల్ గా తీసుకుని నూటికి నూరు శాతం వాటర్ ప్లాంట్లు పెట్టేందుకు చర్యలు తీసుకుంటాము. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా సురక్షిత నీరు అందిస్తాము. ఇందుకోసం రూ. 90 కోట్ల మంజూరు చేస్తున్నాము. పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, పల్లెల్లో 3 సెంట్లు మంజూరు చేసి సొంతింటి కల నెరవేరుస్తాం. సూర్య ఘర్ లో భాగంగా ప్రతి ఇంటిపై సోలార్ ప్లాంట్ల ఏర్పాటుతో కరెంటు ఉత్పత్తి చేసుకోవచ్చు. నేను అవకాశాలు కల్పిస్తా.. మీరు సద్వినియోగం చేసుకోవాలి. ఇంటింటికీ ఇంటర్నెట్ ఉండాలి. సెల్ ఫోన్ ఉండాలి. ఈ నెలాఖరున వాట్సాప్ గవర్నెన్స్ అందుబాటులోకి తెస్తున్నాను. కూటమి ప్రభుత్వ గెలుపుతో ఏపీకి మంచి రోజులు వచ్చాయి. కేంద్ర సహకారంతో ఏపీ అభివృద్ధి బాట పట్టింది. రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.




## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

- పరిశుభ్రతతోనే ఆరోగ్యం
- పత్రి ఒక్కరిలో స్వచ్ఛత పై అవగాహన కలిగించాలి
- స్వచ్ఛత–శుభ్రత పై ప్రజలు నైతిక బాధ్యత వహించాలి
- మురుగు కాలువగట్లపై చెత్తను తొలగించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి
- నూజివీడు పట్టణంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి పార్థసారధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: పరిశుభ్రత అనేది మన జీవితంలో భాగం కావాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పిలుపునిచ్చారు. శనివారం నూజివీడు పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛఆంధ్ర–స్వచ్ఛది వాస్ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ సర్కిల్లో స్వచ్ఛ భారత్ లో పాల్గొని సుమారు గంట సేపు రహదారులను, మురుగు కాలువ గట్లను రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి స్వయంగా శుభ్రపర్చారు. నూజివీడు రాజీవ్ సర్కిల్ కూడలిలో అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలిసి మానవహారంలో పాల్గొని స్వచ్ఛఆంధ్ర–స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ ను రాష్ట్ర మంత్రి పార్థసారధి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్వచ్ఛత శుభ్రత ప్రజల జీవన విధానం కావాలని, మనరాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా, స్వచ్ఛఅంధ్రగా తీర్చిదిద్దుకుందామని దీనిపై అందరిలో చైతన్యం రావాలని పిలుపునిచ్చారు, స్వచ్ఛత శుభ్రత పై భాద్యత వహించాలన్నారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర–స్వచ్ఛ దివాస్ ప్రతి నెలా 3వ శనివారం క్రమం తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందరి సహకారం, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు. గతంలో గ్రామాల్లో చాలా పరిశుభ్రమైన గాలి, వాతావరణం ఉండేవని, క్రమేపి జనాభా పెరుగదల కారణంగా చెత్తపెరిగి ప్రజల ఆరోగ్యానికి విఘాతం కలిగిస్తున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛఆంధ్ర లక్ష్యాలను ఆయన వివరిస్తూ ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటినుంచి నూరుశాతం చెత్తసేకరణ, చెత్తను నూరుశాతం తడిచెత్త, పొడిచెత్తగా వేరుచేయడం ఘనవ్యర్థాలను నూరుశాతం శాస్త్రీయంగా ప్రోసెస్ చేయడం తిరిగి ఉపయోగించగల వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం నూరుశాతం ఓడిఎస్ ప్లేస్ ఆదర్శ గ్రామాలుగా ఉంచడమే మన లక్ష్యమన్నారు. ఈ లక్ష్యసాధనలో ప్రజలంతా ప్రభుత్వానికి సహకించాలన్నారు. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాడం ద్వారా అందరూ ఆరోగ్యంగా జీవిస్తారని, స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివాస్ పై మంచి ఆలోచన అందరిలో ప్రేరేపితం కావాలన్నారు. గత ప్రభుత్వం పారిశుధ్యంపై నిర్లక్ష్యం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందన్నారు. ఆ చెత్తను నేడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్లీన్ చేయించి ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన వాతావరణం కలిగించేందుకు నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను చేపట్టారన్నారు.

## మహా కుంభమేళాలో రాజ్‌నాథ్..

- గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం
- ప్రత్యేక పూజలు నిర్వహించిన రక్షణశాఖ మంత్రి



ప్రయాగ్‌రాజ్: ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాకు భక్తులు క్యూ కడుతున్నారు. సాధారణ ప్రజలతోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు కూడా త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. తాజాగా రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. గంగ, యమున, సరస్వతి నదీ సంగమం వద్ద పుణ్యస్నానం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక అక్షయ, పాతాళ్‌పురి దేవాలయం, సరస్వతి కుండ్, హనుమాన్ దేవాలయాలను సందర్శించారు. మరోవైపు జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా వైభవోపేతంగా కొనసాగుతోంది. ఆరో రోజైన శనివారం ఉదయం 10 గంటల వరకు 19.8 లక్షల మంది కుంభమేళాకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది.

సుమారు 10 లక్షల మంది కల్పవాసీలు, 9.8 లక్షల మంది సాధారణ భక్తులు నదీ స్నానమాచరించినట్లు తెలిపింది. శనివారం పంచమ తిథి కావడంతో అమృత్ స్నానం ఆచరించేందుకు కోట్ల సంఖ్యలో భక్తులు వస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేసింది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌కు చెందిన 200 మంది గజఈతగాళ్లను సిద్ధం చేసింది. షిఫ్టుల వారీగా వారు విధులు నిర్వహిస్తున్నారు. 700 బోట్లతో నిరంతరం భద్రతా సిబ్బంది పహారా కాస్తున్నారు. శుక్రవారం సుమారు 7.3 కోట్ల మంది ప్రయాగ్ రాజ్‌కు వచ్చినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి.

## బీసీ కులాల లెక్క తేల్చాల్సిందే

- రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంఘాల హెచ్చరిక
- 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి
- లేదంటే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతాం
- 19 నుండి ఖిలా షాపూర్ నుండి సైకిల్ యాత్ర
- ఫిబ్రవరి 2న వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్‌లో బీసీల యుద్ధభేరి బహిరంగ సభ
- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు
- బీసీ మహసభ నేతలు బత్తుల సిద్దేశ్వర పటేల్, పర్వత సతీష్ కుమార్ పటేల్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ గర్జన వెంటనే బహిర్గతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికలకు వెళ్లాలని హిందూ బీసీ మహాసభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర పటేల్, ప్రధాన కార్యదర్శి పర్వత సతీష్ కుమార్ పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొంగర నరహరి ప్రచార కార్యదర్శి కుంటి విజయకుమార్ లు హెచ్చరించారు. శనివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీసీ కుల సంఘాల నేతలు మాట్లాడుతూ కులగణన లెక్కలు బయటపెట్టి, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ప్రకటించి ఎన్నికలకు పోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే మీ ప్రభు త్వానికి పడుతుందనీ, రాష్ట్రవ్యాప్తంగా 42 మంది బీసీ యోధులు ఆమరణ నిరాహార దీక్షలు చేపడతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అదేవిధంగా ఈ నెల 19న కిలాషాపూర్ నుండి వరంగల్ వరకు సైకిల్ యాత్రన సైకిల్ యాత్ర చివరి అయిన ఫిబ్రవరి 2 న వరంగల్ ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ లో జరగబోయే బీసీ రాజకీయ యుద్ధభేరి భారీ బహిరంగ సభ ఈ సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, ఇతర రాష్ట్రాల బీసీ ముఖ్యమంత్రులు, రాష్ట్ర బీసీ నాయకులు పాల్గొంటారు. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఓ బి సి జాయింట్ యాక్షన్ కమిటీ డాక్టర్ అవ్వారు వేణు కుమార్, బీసీ రిజర్వేషన్ పోరాట సమితి కోట్ల వాసుదేవ్, బీసీ కులాల సమన్వయ వేదిక బొమ్మ రఘురాం, అంబేద్కర్ ఆజాది సంఘం కొంగర నరహరి, బీసీ పొలిటికల్ జేఏసీ ఎస్ పి ఎన్ చారి, మహేష్ గౌడ్ – బీసీ ఆజాది సంఘ్ వరంగల్ జిల్లా పార్లమెంటు బీసీ ఇంచార్జి పెండల సంపత్ పటేల్, ఉద్యమ మహిళా నాయకురాలు ఎటిగడ్డ అరుణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం పోరాటం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనకు బీసీ కవులు కళాకారులు రచయితలు మేధావులు వేలాదిగా తరలి రావాలని ప్రముఖ కవి గాయకులు దరువు అంజన్న పిలుపునిచ్చారు, మేడ్చల్ జిల్లా జవహర్ నగర్ లో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ జెండా ఊపి లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శన రాష్ట్రయాత్రను ప్రారంభించారు. బీసీ ల సంఘీభావ యాత్ర 33 జిల్లాల వ్యాప్తంగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా దరువుఅంజన్న మాట్లాడుతూ 30 ఏళ్ల పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ అమలు దగ్గరలోనే ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అధికారికంగా దీనిని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, ఎస్సీ వర్గీకరణ అనేది ప్రజాస్వామిక మైనటువంటి హక్కుని మందకృష్ణ మాదిగ తన 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం చాలా గొప్పదని ఆయన కొనియాడారు, ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ మోహన్ బైరాగి మాట్లాడుతూ సుప్రీంకోర్టు సైతం వర్గీకరణ అమలు చేయాలని కోరిందని కాబట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీని వెంటనే అధికారికంగా అమలు చేయా లని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న ఈ యాత్రను జిల్లాలలో మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో క్రాంతి కళా బృందం రాష్ట్ర అధ్యక్షులు వెంకటాచారి, తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షులు వడ్డెర నరసింహ, తెలంగాణ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రవీణ్ యాదవ్, మహాజన వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ప్రణయ్, కార్యదర్శి శివ, కొయ్యడ వెంకటేష్ మాదిగ జవహర్ నగర్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు , ఏనూతుల నగేష్ మాదిగ ,ఆనంద్ మాదిగ, విక్రమ్ కొత్త నరేష్ మాదిగ , నాగునూరి యాదయ్య, మల్లేష్ , సాయి కుమార్ , కొమరయ్య , కె .రమేష్ , ప్రభాకర్ , తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభం

- పోలవరం నిర్మాణంలో కీలక ముందడుగు..
- 2020 వరదల్లో కొట్టుకుపోయిన డయాఫ్రం వాల్
- ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంతో అత్యాధునికంగా నిర్మాణం
- శరవేగంగా ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులు
- కొత్త డయాఫ్రం వాల్ కోసం రూ.990 కోట్లు



పోలవరం: పోలవరం.. దశాబ్దాల ఆంధ్రుల కల. ఏళ్లకు ఏళ్లు గడిచిపోతున్నాయ్. ప్రభుత్వాలు మారుతున్నాయ్. కానీ ప్రాజెక్ట్ నిర్మాణం మాత్రం పూర్తి కాలేదు. అయితే ఈ ప్రాజెక్ట్ పూర్తి చేసే విషయంలో కీలక ముందడుగు వేసింది చంద్రబాబు సర్కార్. పోలవరం తమకు అత్యంత ప్రాధాన్యత. జనవరి నుంచి పనులు మొదలు పెడతాం. ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కిస్తామని మొదటి నుంచీ చెప్తూ వచ్చిన చంద్రబాబు.. చెప్పినట్టుగానే పోలవరాన్ని పరుగులు పెట్టిస్తున్నారు. 2020 వరదల్లో కొట్టుకుపోయిన డయాఫ్రం వాల్ స్థానంలో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టి.. ప్రాజెక్ట్‌ను రీ స్టార్ట్ చేసింది కూటమి ప్రభుత్వం. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులను కాంట్రాక్టు సంస్థ ప్రారంభించింది. దీనికి సంబంధించిన భూమిపూజ, హెూమాన్ని కూడా నిర్వహించారు. వాస్తవానికి 2014లో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేసింది. అయితే 2020లో వచ్చిన వరదల కారణంగా డయాఫ్రంవాల్ దెబ్బతిన్నది. ఇసుక కోతకు గురై అగాథాలు ఏర్పడ్డాయి. ప్రస్తుతం వాటిని పూడ్చి, వైబ్రో కాంపక్షన్ విధానంలో గట్టిపరిచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. దీని కోసం 383 ప్యానెల్స్‌తో లక్ష క్యూబిక్ మీటర్లకు పైగా ప్లాస్టిక్ కాంక్రీట్ మిశ్రమంతో డయాఫ్రమ్ వాల్ నిర్మాణం జరగనుంది. ఈ డయాఫ్రం వాల్ నిర్మాణం కోసం జర్మనీ నుంచి ట్రెంచ్ కట్టర్లు, భారీ గ్రేబర్లు, డిశాండింగ్ యంత్రాలు కూడా వచ్చాయి. కొత్త డయాఫ్రం వాల్ కోసం 990 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వం అంచనా వేసింది. 1396 మీటర్ల పొడవు.. ఒకటిన్నర మీటర్ల మందంతో కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కనిష్టంగా 20 మీటర్లు.. గరిష్టంగా 90 మీటర్ల లోతు నుంచి వాల్ నిర్మాణం చేపడతారు. పాత డయాఫ్రమ్ వాల్‌కు 6 మీటర్ల ఎగువన కొత్త నిర్మాణం చేపట్టింది కూటమి ప్రభుత్వం. డయాఫ్రం వాల్ సగం నిర్మాణం పూర్తి కాగానే సమాంతరంగా దాని పైన ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ షెడ్యూల్ జారీ చేసింది. కేంద్రం సాకారంతో పోలవరాన్ని రాష్ట్ర ప్రభుత్వం పట్టాలెక్కిస్తోంది. రెండేళ్లలోనే పోలవరాన్ని పూర్తి చేస్తామన్నారు సీఎం చంద్రబాబు. బనకచర్లకు పోలవరాన్ని అనుసంధానం చేస్తే రాష్ట్రానికి ఇబ్బందే ఉండదని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెంకటేశ్వరస్వామి పాదాల చెంతకు గోదావరి నీళ్లను తరలించి రాయలసీమ రుణం తీర్చుకోవడమే తన జీవిత ఆశయం అంటున్నారు సీఎం చంద్రబాబు. నదుల అనుసంధానంలో పోలవరం ప్రాజెక్టే అత్యంత కీలకం. ఈ పోలవరం పూర్తి కావాలంటే డయాఫ్రం వాల్ నిర్మాణం వేగంగా పూర్తి కావాలి. అందుకే అధికారంలోకి వచ్చిన 7 నెలల్లోనే కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీలైనంత త్వరగా ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసిన జాతికి అంకితం చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్తోంది చంద్రబాబు సర్కార్.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- అగ్ర నేత బడే చొక్కారావు ఎన్‌కౌంటర్
- మరో 18 మంది మావోయిస్టులు కూడా మృతి
- చొక్కారావుపై ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షల రివార్డు, తెలంగాణలోనూ 25లక్షల రివార్డు



2024 ప్రారంభం నుంచి వరుస ఎన్‌కౌంటర్లతో ఛత్తీస్‌గఢ్ అడవులు దద్దరిల్లుతున్నాయి. మావోయిస్టు పార్టీ తొలి తరం నేత మాచర్ల ఏసోబు కూడా గతేడాది ఎదురుకాల్పుల్లో హతమయ్యారు. అగ్రనేతలను ఎన్‌కౌంటర్ చేయడమే కాదు మావోయిస్టుల గుప్పెట్లోని ప్రాంతాలన్నింటిని ఒక్కొక్కటిగా కేంద్రబలగాలు చేజిక్కించుకోవడం స్టార్ట్ చేశాయి. పోలీసుల అన్‌స్టాపబుల్ ఆపరేషన్‌కు గత రెండేళ్లలో 800 మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ముఖ్యంగా గతేడాది 200మందికిపైగా లొంగిపోయారు. ఇలా లొంగుబాట్లు, ఎన్ కౌంటర్లతో మావోయిస్టుల మనుగడే ప్రశ్నార్థకంగా మారింది. **తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో :** మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తెలంగాణ మావోయిస్టు పార్టీ కీలక నేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ మృతి చెందారు. ఆయనతో పాటు మరో 18 మంది మావోయిస్టులు కూడా మరణించారు. ఈ విషయాన్ని స్వయంగా మావోయిస్టు పార్టీనే ధృవీకరించింది. ఎన్నో ఏళ్లుగా దామోదర్ పోలీసుల హిట్ లిస్టులో ఉన్నారు. దాదాపు 30 ఏళ్ల పాటు ఆ చాలా యాక్టీవ్‌గా పనిచేశారు. 6 నెలల క్రితమే రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన చొక్కారావుపై ఛత్తీస్‌గఢ్‌లో రూ.50 లక్షల రివార్డు ఉందని పోలీసుల తెలిపారు. తెలంగాణలోనూ 25లక్షల రివార్డు ఉంది. ఆయన స్వస్థలం%‰% ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామం. చొక్కారావుతో పాటు మరో తెలుగు నేత నర్సింహారావు రావు కూడా మృతి చెందినట్లు దక్షిణ బస్తర్ కార్యదర్శి గంగా పేరిట విడుదల చేసిన లేఖలో మావోయిస్టులు వెల్లడించారు. 2026 వరకే నక్సల్స్ మనుగడ. ఈలోపల లొంగితే ఓకే. లేకుంటే ఏరివేతే అన్నట్టుగా మావోయిస్టులను హెచ్చరిస్తున్నాయి.



హెూం మంత్రి అమిత్‌షాకు స్వాగతం పలుకుతున్న నారా లోకేష్



# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని కేంద్ర మంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.
త్వరలోనే రాష్ట్రానికి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటామన్న కిషన్ రెడ్డిమండల కమిటీల్లో సగం అధ్యక్ష బాధ్యతలు బీసీలకే ఇచ్చామని వెల్లడించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని వ్యాఖ్యరించారు.
వారం రోజుల తర్వాత తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడికి ఆరెస్సెస్ నేపథ్యం ఉండాలనే నిబంధన లేదని చెప్పారు. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకుంటామని కిషన్ రెడ్డి చెప్పారు. బూత్ కమిటీలు, మండల కమిటీలు, కొత్త సభ్యత్వాలు పూర్తయ్యాయని తెలిపారు. మండల కమిటీల్లో సగానికి పైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలను అప్పగించామని చెప్పారు. పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రచారం చేసినంత మాత్రాన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు పడతాయా? అని ప్రశ్నించారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎప్పుడూ చెప్పలేదని రాష్ట్ర ఆదాయ వనరులు చూసుకొని పథకాలను అమలు చేయాలని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారమే ఏపీకి నిధులను కేటాయించామని చెప్పారు.

# కొలికపూడిపై చర్యలు

● మరోసారి కీలకంగా ఎమ్మెల్యే వ్యవహారం ● పార్టీ నుంచి ఫిర్యాధులు
● పార్టీ క్రమశిక్షణా కమిటీ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశం ● అస్థతి వ్యవహారంలో నిలదీత
● సొంత క్యాడర్ నుంచి వ్యతిరేకత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరుస వివాదాల పై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ వివాదాల పై నివేదిక కోరారు. సొంత పార్టీ నేతల నుంచే ఫిర్యాదులు రావటంతో చర్యలకు సిద్దం అయ్యారు. అందులో భాగంగా పార్టీ క్రమశిక్షణా కమిటీ ఎదుట హాజరు కావాలని కొలికపూడికి తాజా గా ఆదేశాలు అందాయి. వరుస ఘటనల పైన వివరణ కోరనున్నారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా కొలికపూడి పైన చర్యలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.
కొలికపూడి తీరుతో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు పై గెలిచిన సమయం నుంచే ఫిర్యాదులు ఉన్నాయి. ఆయన వ్యవహార శైలి పైన సొంత పార్టీ నేతలే ఫిర్యాదు చేసారు. దూకుడు స్వభావం .. వివాదాలు సమస్యగా మారాయి. కాగా, ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరు మండలం గోపాలపురం గ్రామం లో రెండు కుటుంబాల నడుమ నెలకొన్న ఆస్తి తగాదాలో తలదూర్చిన ఎమ్మెల్యే... ఎస్టీ దంపతుల పై దాడి చేశారు. తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గ్రామానికి చెందిన భూక్యా రాం బాబు, భూక్యా కృష్ణ అన్నదమ్ముల బిడ్డలు. వీరిలో భూక్యా రాంబాబు టీడీపీ నాయకుడు కాగా భూక్యా కృష్ణ వైసీపీ నేత. కృష్ణ భార్య చంటి పంచాయతీలో 5వ వార్డు సభ్యురాలు. ఈ రెండు కుటుంబాల నడుమ చాలాకాలంగా భూ వివాదం నడుస్తోంది వివాదాలకు కేరాఫ్ తాజాగా కృష్ణకు చెందిన ప్రైవేటు భూమిలో రాంబాబు సీసీ రోడ్డు వేశారు. దీన్ని ప్రశ్నిస్తూ కృష్ణ రోడ్డుకు అడ్డంగా కంచె వేశారు. ఈ వివాదం ఎమ్మెల్యే కొలికపూడి దృష్టికి వెళ్లడంతో ఆయన శనివారం సాయంత్రం గ్రామానికి వచ్చారు. రాంబాబు ఎమ్మెల్యే అనుచరుడు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సీసీ రోడ్డును పరిశీలించి అనంతరం భూక్యా కృష్ణ, చంటి దంపతులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని దూషిస్తూ ఎమ్మెల్యే, ఆయన అనుచరులు దంపతులపై దాడి చేసి గాయపరిచారు. ఆ సమయంలో పోలీసులు కూడా అక్కడే ఉన్నారు. ఈ ఘటనతో మనస్థాపానికి గురైన చంటి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. చంద్రబాబు సీరియస్ పోలీసుల సమక్షంలోనే దాడి జరగడంపట్ల ఆగ్రహంతో ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా స్థానికులు నినా దాలు చేశారు. వివాదం సీఎం చంద్రబాబు దృష్టికి వెళ్లడంతో ఆయన ఎమ్మెల్యే నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ నేతలను ఆదేశించారు. ఈ వివాదంతో పాటుగా వరుసగా వస్తున్న ఫిర్యాదుల వేళ చర్యలు తప్పవనే అభిప్రాయానికి పార్టీ నాయకత్వం వచ్చినట్లు తెలుస్తోంది. దీంతో, ముందు గా పార్టీ క్రమశిక్షణా కమిటీ ఎదుట హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. సోమవారం కొలికపూడి క్రమిశిక్షణా కమిటీ ముందు హాజరు అయి తన వివరణ ఇవ్వనున్నారు. దీనిని పరిశీలించి కమిటీ చేసే సిఫార్సులకు అనుగుణంగా కొలికపూడి పైన చర్యలు ఉండే అవకాశం కనిపిస్తోంది.



# ఫార్ములా ఈ కేసు

## ఏసీబీ ముందుకు ఎస్ నెక్స్ కంపెనీ ప్రతినిధులు



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో ఏసీబీ విచారణకు ఎస్ నెక్స్ట జెన్ కంపనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్, సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిను ఏసీబీ విచారించిన విషయం తెలిసిందే. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందంపై కంపెనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నిస్తోంది. సీజన్ 9, తర్వాత రేస్ల నిర్వహణ బాధ్యత నుంచి తప్పుకోవడంపై ఆరా తీస్తున్నారు. సీజన్ 9 మిగతా రెండు విడతల డబ్బులు ఎందుకు చెల్లించలేదో అని అడిగి తెలుసుకుంటున్నారు. సీజన్ 9 కోసం కేవలం ఒక దఫా రూ.30 కోట్లు మాత్రమే గ్రీన్కో చెల్లించింది. మిగతా రెండు విడతల డబ్బులు ఎఫ్ఈవోకు గ్రీన్కో ఎగ్గొట్టింది. సీజన్ 10 తో పాటు నాలుగు సీజన్లకు ఒప్పందం చేసుకున్నప్పటికీ ఎందుకు వెనక్కి వెళ్లిందో అని నెక్స్ట జెన్ కంపనీ ప్రతినిధులను ఏసీబీ ప్రశ్నించనుంది. అగ్రిమెంట్ ఉల్లంఘనకు ప్రధాన కారణం ఏంటో అని గ్రీన్కోను క్వశ్చన్ చేయనుంది. బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చిన ఎలక్టొరల్ బాండ్స్ తేదీలపైనా ఏసీబీ దృష్టిసారించింది. కాగా.. ఫార్ములా ఈ కార్ రేసింగ్ సంబంధించి ఎస్ నెక్స్ట జెన్ కంపెనీ ప్రతినిధులకు ఏసీబీ నోటీసులు ఇచ్చింది. వ్యక్తిగతంగా హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొంది. దీంతో ఈరోజు ఉదయం 10 గంటలకు ఏసీబీ ముందు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. ఇతర రాష్ట్రం నుంచి వస్తున్న క్రమంలో ఫ్లైట్ డిలే కావడంతో ఏసీబీ అధికారుల అనుమతి తీసుకుని మధ్యాహ్నానికి సదరు కంపెనీ ప్రతినిధులు విచారణకు వచ్చారు. సీజన్ 9 నిర్వహణకు సంబంధించిన ఒప్పంద పత్రాలు, సీజన్ 10 నుంచి ఎందుకు వైదొలిగారు అనే అంశాలపై కంపెనీ ప్రతినిధులను వివరాలు అడిగి.. వారు ఇచ్చే స్టేట్మెంట్ను రికార్డు చేయనుంది ఏసీబీ. రూ.55 కోట్లు ఎఫ్ఈవో కంపెనీకి బదిలీ అయిన తర్వాత.. సీజన్ 10ను నిర్వహించేందుకు ఎఫ్ఈవో కంపెనీ కూడా నిరాకరించడంతో.. ముందస్తు ఒప్పందాలను కూడా ఉల్లంఘించారని ప్రభుత్వం భావిస్తోంది. 2022 అక్టోబర్ 25న జరిగిన తొలి ఒప్పందానికి సంబంధించి డాక్యుమెంట్లతో ఎస్ నెక్స్ట జెన్ కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఒప్పందాల వివరాలు, స్పాన్సర్షిప్, ఎంత పెట్టుబడి పెట్టారు, ఎంత నష్టం వాటిల్లిదనే దానిపై ఏసీబీ విచారిస్తోంది. అవసరం అనుకుంటే మరోసారి కూడా విచారణకు రావాల్సి ఉంటుంది. మధ్యాహ్నం నుంచి విచారణ ప్రారంభమైన నేపథ్యంలో ఈరోజు సాయంత్రం 5, 6 గంటలకు విచారణ ముగియనుంది. సమయం తక్కువగా ఉన్న తరుణంలో మరోసారి విచారణకు రావాల్సిందిగా కంపెనీ ప్రతినిధులకు నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కేటీఆర్లను ఏసీబీ విచారణ జరిపి స్టేట్మెంట్ను రికార్డు చేసిన నేపథ్యంలో వారి స్టేట్మెంట్ ఆధారంగా కంపెనీ ప్రతినిధులను ఏసీబీ విచారిస్తోంది. అలాగే కేసులో అనుబంధ కంపెనీలు ఉన్నందున వాటికి కూడా నోటీసులు ఇచ్చి విచారణ జరపాలని ఏసీబీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

# టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావేదిక

● సమస్యలు విని అర్జీలు స్వీకరించిన హెూంమంత్రి అనిత ● పలు సమస్యలపై పోటెత్తిన అర్జీదారులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గత పాలకులు ఆ పార్టీ నేతలు ప్రజల సమస్యలను పూర్తిగా గాలికొదిలేయడమే కాకుండా వారే భూ భకాసురులై ప్రజల భూములను కబ్జా చేశారు. ప్రశ్నించిన పేదలపై దాడులు చేశారు. నాడు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మూగబోయిన బాధితుల గొంతులకు కూటమి ప్రభుత్వం నేడు ఊపిరైంది. అందుకే తమ సమస్యలను వినిపించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదికకు క్యూ కడుతున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అరచకాలను అణిచి తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్సీ అశోక్ బాబులకు వారి అర్జీలు ఇచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని వేడుకున్నారు.బాపట్ల జిల్లా పిట్టలవాని పాలెం మండలం గోకరాజునల్లిబోయినవారిపాలెంకు చెందిన వెంకట్రావు విజ్ఞప్తి చేస్తూ.. నాటి ఎమ్మెల్యే కోన రఘుపతి అండతో తమ స్థలంలోని ఇంటి గోడను కూలగొట్టి తనపై వైసీపీ గుండాలు దాడి చేశారని.. అంతే కాకుండా తన కులం పేరు పెట్టి తిట్టారని.. తనను కొట్టిన క్రోసూరు వెంకటరత్నం, సుందరయ్య, గ్రామ సర్పంచ్ మాదవరావులపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అతను విజ్ఞప్తి చేశాడు. బాపట్ల జిల్లా మార్టూరు మండలం కోలల పూడి గ్రామానికి చెందిన కందిమళ్ల శ్రీనివాసరావు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే లో అక్రమాలు జరిగాయని తన పొలానికి ఉన్న సర్వే నెంబర్ ను మార్చి తమకు ఉన్న పొలాన్ని ఆన్ లైన్ లో తగ్గించారని దయ చేసి తమకు జరిగిన అన్యాయాన్ని సరి చేసి తమ వాస్తవ భూమిని తమకు ఉండేలా ఆన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా గుంటూరుకు చెందిన తిప్పన బోయిన మాదవి విజ్ఞప్తి చేస్తూ.. తాను బ్రతికి ఉండగానే చనిపోయినట్లు తన భర్త తప్పుడు మరణ ధృవీకరణ పత్రాన్ని సృష్టించి తన పేరున ఉన్న స్థలాన్ని వాళ్ల అక్క పేరుమీదకు మార్చుకున్నాడని తనకు,తన పిల్లలకు ఎటువంటి ఆధారం లేకుండా చేశాడని తనకు న్యాయం చేసి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేసింది. చెక్కా మురళి మోహన్ రావు అనే వ్యక్తి వారికి సంబంధించిన ఆస్తి బ్యాంకులో ఉందని చెప్పి.. దాన్ని విడిపించి ఆ ఆస్తిని కొనుగోలు చేయమనగా కోటికిపైగా డబ్బులు కట్టామని.. తీరా డబ్బులు కట్టాకా బ్యాంకులో ఉన్న డాక్యుమెంట్లు బయటకు తీసుకు వచ్చి తమకు అప్పచెప్పకుండా మురళి మోహన్ రావు ఇబ్బంది పెడుతున్నాడని.. అతనిపై చర్యలు సుకొని తమకు న్యాయం చేయాలని విజయవాడకు చెందిన రావెళ్ల రాజ్ కుమార్ విజ్ఞప్తి చేశాడు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం మీదివేముల గ్రామానికి చెందిన వాల్మీకి ఆకుల రంగస్వామి నాయుడు విజ్ఞప్తి చేస్తూ.. 1970 నుండి తాము సాగు చేసుకుంటున్న భూమికి పట్టా పాస్ బుక్కులు ఇచ్చి ఆన్ లైన్ చేయాలని గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు వేడుకున్నా పట్టించుకోలేదని దయ చేసి తమ ఆదీనంలో ఉన్న భూమిని తమ పేరుపై ఆన్ లైన్ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.కృష్ణా జిల్లా తోట్లవల్లూరు మండలం వల్లూరు పాలెం గ్రామానికి చెందిన మంగాపతి విజ్ఞప్తి చేస్తూ.. 1947 లో తన అమ్మగారి పేరుమీద రిజిస్టర్ అయిన భూమిని కొలిచి సరిహద్దులు చూపించాలని అధికారులను కోరుతుంటే పట్టించుకోవడంలేదని.. తమ భూమిని కొలవకుండా దూపాటి శేషయ్య అనే వ్యక్తి అడుపడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని విజ్ఞప్తి చేశాడు. తిరుపతి జిల్లా నారాయణవనం మండలం పాల మంగళంకు చెందిన ఏ. ప్రమీలారాణి విజ్ఞప్తి చేస్తూ.. తమ భూమికి దొంగ పత్రాలు సృష్టించి వైసీపీ నాయకలు కబ్జా చేశారని తమను పొలంలోకి వెళ్లకుండా ఇబ్బంది పెడుతున్నారని అధికారులు విచారించి కబ్జాదారు అనిత నుండి తమ భూమిని విడిపించాలని ఆమె వేడుకుంది. నెల్లూరు జిల్లా నెల్లూరు రూరల్ కు చెందిన చల్లా శ్రీనివాసులరెడ్డి విజ్ఞప్తి చేస్తూ.. తన కుమార్తెను ఆమె భర్త, వారి బంధువులు హత మార్చి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని అనుమానంగా ఉందని.. పోలీసులను మ్యానేజ్ చేస్తూ.. కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని తన కుమార్తె మృతిపై విచారించి అసలు నిజం బయటకు తీసి దోషులను శిక్షించాలని ఆయన నేడు హోంమంత్రికి అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశాడు.అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం గోరం చెర్వు పంచాయతీకి చెందిన ఖాజా పీర్ తదితరులు విజ్ఞప్తి చేస్తూ.. 70 సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న తమ ఇళ్లను కూల్చేందుకు అధికారులు యత్నించగా తాము కోర్టుకు వెలితే కోర్టు స్టే ఆర్డర్ ఇచ్చిందని.. అయినా ఎమ్మార్వో అధికారులతో వచ్చి తమను బలవంతంగా ఇళ్ల నుండి బయటకు లాగి ఇళ్లను కూల్చి తమకు నిలువ నీడ లేకుండా చేసిందని.. రూ.40 లక్షల వరకు నష్టపరిచారని దయ చేసి తమకు అన్యాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.బాపట్ల జిల్లా చుండూరు మండలం కారుమూరి వారి పాలెంకు చెందిన కారుమూరి విజయలక్ష్మీ విజ్ఞప్తి చేస్తూ.. తన కుమారులు తనను పట్టించుకోవడంలేదని.. తనను పట్టించుకోని తన కుమారులకు తాను రాసి ఇచ్చిన గిఫ్ట్ డీడీలను రద్దు పరిచాలని ఆమె నేడు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి వేడుకుంది.

# జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్లో ఫిర్యాదు

## తనపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారన్న సినీ నటి మాధవీలత



తెలంగాణ బ్యూరోప్రతినిధిః సినీ నటి మాధవీలత కీలక నిర్ణయం తీసుకున్నారు. తనను కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఫిల్మ్ ఛాంబర్లో ఫిర్యాదు చేశారు. జేసీ తనపై అసభ్యకర వ్యాఖ్యలు చేశారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని మాధవీలత కోరారు. ఇదే విషయమై హెచ్ఆర్సీ, పోలీసులకు సైతం ఆమె ఫిర్యాదు చేశారు. జేసీపై ఫిర్యాదు చేసిన సందర్భంగా మాట్లాడిన మాధవిలత.. జేసీ ప్రభాకర్ రెడ్డి తనపై దారుణంగా మాట్లాడారన్నారు. జేసీ వ్యాఖ్యలను ఇండస్ట్రీ ఖండించలేదని.. ఈ కారణంగానే మూవీఆర్టిస్ట్స అసోసియేషన్కు ఫిర్యాదుచేశానని చెప్పారామె. మా ట్రెజరర్ శివబాలాజీకి కాల్ చేస్తే స్పందించారన్నారు. తన ఫిర్యాదును మంచు విష్ణు దృష్టికి తీసుకెళ్లారని చెప్పారు. సినిమా వాళ్లపై ఆరోపణలు చేయడం సరికాదని, వ్యక్తిత్వ హననడం చేయడం దారుణం అని మాధవీలత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకలు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని నటుడు శివబాలాజీ సూచించారు. వ్యక్తిగత జీవితాలపై రాజకీయ నాయకులు కామెంట్స్ చేయడం సరికాదన్నారు. రాజకీయ నాయకులు ఇండస్ట్రీ జోలికి రావొద్దన్నారు. మాధవీలత ఫిర్యాదుపై కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మా ట్రెజరర్ శివబాలాజీ తెలిపారు.

# వర్గీకరణ, క్రిమీలేయర్పై చర్చ జరగాలి

## దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వివల్ రాజు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ. క్రిమిలేయర్ సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ఇచ్చిన భారత పార్లమెంట్ లో చర్చ జరకుండా.. రాష్ట్ర లలో వర్గీకరణ చేయకూడదని మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ప్రొ : డాక్టర్. వి. ఎల్. రాజు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ను డిమాండ్ చేసారు. శనివారం దళిత బహుజన పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన తెలంగాణ ఎస్సీ. ఎస్టీ న్యాయవాదుల సమావేశం లో ఆయన మాట్లాడారు. దళిత జాతులను సామాజిక గా. రాజకీయం గా అణిచివేసి బానిసలుగా చేసికోవడానికే మనువాద కేంద్ర. రాష్ట్ర పాలకులు. దోపిడీ కుల పార్టీ లు కుట్రలు చేశాయన్నారు. ప్రధాన గా డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ వాదం ను ధ్వంసం చేయాలని ఎమ్మార్పీఎస్ తో చేతులు కలిపిన మనువాద మాఫియా పార్టీ లు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ హక్కులను కాలరాయడం కోసమే సుప్రీం కోర్ట్ ద్వారా నరేంద్ర మోడీ సర్కార్ తీర్పు ఇప్పించారాని ఆరోపణలు చేసారు. 59 ఎస్సీ కులాల.ఉప కులాల జనాభా లెక్కలు కేంద్ర. రాష్ట్ర ప్రభుత్యాలు దగ్గర లేవన్నారు.వర్గీకరణ అంశం అనేది యావత్ దళిత కులాల బౌషత్ కు గొడ్డలి పెట్టులాటిదని ఆందోళన వ్యక్తం చేసారు. దీనికోస రేవంత్ రెడ్డి నియమించిన షమీర్ అక్తర్ చైర్మన్ గా ఏక సభ్య కమిషన్ ఇచ్చే వర్గీకరణ అనుకూల సిఫార్స్ లను ఉన్నతి న్యాయస్థానల్లో సవాల్ చేయవలిసిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఎస్సీ. ఎస్టీ న్యాయవాదులు సమాయతం కావాలని పిలువు ఇచ్చారు. ఈ సమావేశం లో అల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ చైర్మన్. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్. తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు సిలివెరి. వసంతరావు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. అశోక్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రాజలింగం నేతకాని. రాష్ట్ర ఉప. అధ్యక్షులు ఎమ్. రవీందర్ నాయక్. విశ్వనాధ.రమేష్. ప్రసన్నకుమార్ మరియు మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు జె. ఎన్. రావు. దళిత బహుజన పార్టీ గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి. సుబ్బారావు. తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా

# టీజీవో సంఘం డైరీ ఆవిష్కరణ




తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా సంఘం నూతన డైరీని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆవిష్కరించారు. లక్డికాపూల్ లోని కలెక్టర్ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీజీవో సంఘ సభ్యులు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలు, పథకాలు విజయవంతం కావాలంటే ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. వారు లేకపోతే ప్రభుత్వ ప్రభుత్వ పాలసీలను అమలు చేయడం సాధ్యం కాదన్నారు. ప్రతి ఉద్యోగీ సక్రమంగా విధులు నిర్వర్తించినప్పుడే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని చెప్పారు. ప్రభుత్వం కూడా ఉద్యోగులకు సహకరిస్తుందని తెలిపారు. గౌరవ అతిథిగా హాజరైన టీజీవో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత ఉద్యోగుల సంఘాలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. ప్రభుత్వంలో ఉద్యోగ సంఘాలకు ప్రాధాన్యం ఉందన్నారు. పరిపాలనలో ప్రభుత్వ అధికారుల పాత్ర కీలకమని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, సంఘాల హక్కుల విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. టీజీవో హైదరాబాద్ సంఘ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కలెక్టర్ ను కోరారు. తర్వాత కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని శాలువా, మెమొంటోతో సత్కరించారు. టీజీవో సంఘం సభ్యుల్ని సైతం సత్కరించారు. టీజీవో హైదరాబాద్ జిల్లా సంఘం అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న, జనరల్ సెక్రటరీ మహ్మద్ అబ్దుల్ ఖాదర్, వైస్ ప్రెసిడెంట్ ఎంజుల రెడ్డి, టీజీవో సెంట్రల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పథకాలు అమలులో

# ఎన్టీఆర్ సాహసోపేతం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగుదేశం వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు నందమూరి బాలకృష్ణ, రామకృష్ణ, మనుమరాలు నందమూరి సుహాసిని, తదితర కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఘాట్లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు. నటుడిగా, నాయకుడిగా ఎన్టీఆర్ తనకు తానే సాటి అని చెప్పారు. పేదల కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తుచేశారు. ఎన్టీఆర్తోనే తెలుగువారిలో రాజకీయ చైతన్యం వచ్చిందని అన్నారు. టీడీపీ కంటే ముందు రాజకీయాల మీద నాన్నకు ఆసక్తి ఉండేది కాదని తెలిపారు. ఎన్టీఆర్ సాహసోపేతమైన పథకాలను అమలు చేశారని ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ ముందు.. ఆ తర్వాత అనే విధంగా తెలుగు రాజకీయాలు ఉన్నాయని నందమూరి బాలకృష్ణ అన్నారు. ప్రజల వద్దకు పాలన తీసుకురావటానికి ఎన్టీఆర్ ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని చెప్పారు. ఇప్పటికీ ఎన్టీఆర్ పథకాలనే ప్రస్తుత ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. ఎన్టీఆర్ అంటే ఒక వర్సిటీ.. తెలుగుజాతికి మార్గదర్శకమని అని చెప్పారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం.. నవరసాలకు అలంకారమని తెలిపారు. పేదలకు ఉపయోగపడే పథకాలను ఎన్టీఆర్ ప్రవేశపెట్టారని ఉద్ఘాటించారు. కష్టజీవుల కన్నీళ్లు, అన్నార్తుల ఆకలి నుంచి టీడీపీ పుట్టిందని బాలకృష్ణ ఉద్ఘాటించారు.వివిధ వర్గాల వారికి ఎన్టీఆర్ దైవసమానమని అన్నారు. కార్యకర్తలను నాయకులుగా తయారు చేసింది ఎన్టీఆర్ మాత్రమే అని చెప్పారు. మద్రాసు నగరానికి మంచి నీళ్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని నందమూరి బాలకృష్ణ కొనియడారు.

# ఎన్టీఆర్కు లోక్దళ్ నివాళి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా భారత జాతీయ లోక్దళ్ (ఓం ప్రకాశ్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నివాళి అర్పించారు. నాయకుడిగా, సీఎంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నాడు ఎన్టీఆర్ ప్రభంజనం సృష్టించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అనేక సంస్కరణలు తెచ్చారని చెప్పారు. తెలుగు జాతి ఎక్కడ ఉన్నా అగ్రస్థానంలోకి ఎదగాలని వుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు ఆకాంక్షించారు.

# స్వచ్ఛ ఆంధ్రకు శ్రీకారం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి శనివారం శ్రీకారం చుట్టారు. ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలువు మేరకు శనివారం సాలూరు మున్సిపాలిటీలో మంత్రి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చేత చీపురు పట్టారు. రహదారులను శుభ్రం చేశారు. స్ఫూర్తి పొందిన ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొని చీపుర్లు పట్టి శుభ్రత కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. రహదారి ప్రక్కనే ఉన్న బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో కలుపు మొక్కలు బాగా పెరిగి ఉండటంతో కొడవలి పట్టి వాటిని తొలగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో నెలలో మూడవ శనివారం స్వచ్ఛత కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలువు ఇచ్చారని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ అంశంలో సామాజిక భాగస్వామ్యం (కమ్యునిటీ ఎంగేజ్ మెంట్) ను ప్రోత్సహించడం, పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, పర్యావరణంపై కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం, పర్యాటకులు, యాత్రికులు, పెట్టుబడిదారులను మరింత ఆహ్వానించే విధంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడం, ఆర్థిక ప్రయోజనాలను మెరుగుపర్చడం, పిల్లలు, భవిష్యత్ తరాల వారికి పర్యావరణ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. మార్గదర్శకాలకు అనుగుణంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని ఆమె కోరారు. కార్యక్రమంపై ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పల్లెలు, పట్టణాలలో ఎక్కడా అపారిశుధ్యం ఉండకుండా మంచి ఆరోగ్యవంతమైన పరిసరాలు ఏర్పాటు చేసుకోవడం మన బాధ్యత అన్నారు.చెత్త కుప్పల తొలగింపు, తాగు నీటి వసతుల క్లోరినేషన్, మురుగు కాలువలు శుభ్రం చేయడం, చెరువుల వద్ద చెత్త లేకుండా చూడటం, సామాజిక మరుగుదొడ్లను గుర్తించడం – ఉపయోగంలోకి తీసుకురావడం, ఇంటింటా తడిచెత్త – పొడిచెత్త ప్రక్రియ కొనసాగించడం, కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచడం వంటి అంశాలను చేపట్టాలని ఆమె పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీలు బహిరంగ మలవిసర్జన రహిత పంచాయతీలుగా మారాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఒక్కో నెలలో ఒక్కో థీమ్ తో ప్రతి నెల ఒక థీమ్ తో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఆమె వెల్లడించారు.

# రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్



అమరావతి, : రైతులకు నాణ్యమైన 9 గంటల ఉచిత విద్యుత్ అందించే విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. బాపట్ల జిల్లా అద్దంకి మండలంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమం సందర్భంగా శనివారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అద్దంకి మండలం శింగరకొండ పాలెంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎన్టీఆర్ సుజల రక్షిత శుద్ధి కేంద్రంతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడతూ... రైతులకు ఉచిత విద్యుత్ అందిస్తామని, దానితో పాటు వ్యవసాయ మోటార్లకు ఎటువంటి స్మార్ట్ మీటర్లనూ బిగించమని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ విషయంలో సాక్షి దిన పత్రిక అసత్య ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. గత ఆరు నెలలుగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలులోకి తీసుకు వచ్చినా... సాక్షి పత్రికను అడ్డం పెట్టుకుని... వైసీపీ నేతలు దుష్ప్రచారాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. 9 గంటల విద్యుత్ సరఫరాలో ఎవైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే... వెంటనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

**మనమే ప్రజల్లోకి తీసుకెళ్లాలి...**

ముఖ్యమంత్రి చంద్రబాబు నేత్రుత్వంలోని కూటమి ప్రభుత్వం గత ఆరు నెలల్లో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నా... వైసీపీ నేతలు సాక్షి మీడియాను, సోషల్ మీడియాను అడ్డం పెట్టుకుని దుష్ప్రచారాలకు తెగబడుతున్నారని తెలిపారు. ఉచిత విద్యుత్ తో పాటు సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రజలను తప్పు దోవ పట్టించే విధంగా సాక్షిలో కథనాలు ప్రచురితం చేస్తున్నారని మంత్రి విమర్శించారు.



# ప్రపంచ పెద్దన్నగా ట్రంప్

# రేపే ప్రమాణ స్వీకారం

## మహోత్సవానికి భారీ సన్నాహాలు చేస్తున్న అధికారులు

## వాషింగ్టన్‌లో మైనస్ 11 డిగ్రీలుగా ఉష్ణోగ్రతలు

## చలి ప్రభావంతో రోటుండా భవనంలోపల ఏర్పాట్లు

## కనీవిని ఎరుగని స్థాయిలో భద్రత - ప్రత్యేక నిఘా పెట్టిన సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు

**అమెరికా 47వ దేశాధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. దీనికోసం వాషింగ్టన్ సిటీ క్యాపిటల్ భవనంలో ఉన్న గోళాకార సముదాయం (రోటుండా)ను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రస్తుతం వాషింగ్టన్లో ఎముకలు కొరికే చలి ఉన్నందున, రోటుండా సముదాయం లోపల వెచ్చటి వాతావరణంలో ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నారు . సాధారణంగా అమెరికా అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని క్యాపిటల్ భవనం పశ్చిమ భాగంలో నేషనల్ మాల్, జాతీయ చిహ్నాల ఎదుట నిర్వహించేవారు. వేలాది మంది ప్రజానీకం సాక్షిగా ఈ ఘట్టం జరిగేది. కానీ, ఈ సారి చలి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో క్యాపిటల్ భవనం లోపల ఉండే రోటుండా సముదాయంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు రాజధాని వాషింగ్టన్ డీసీలో ఆ దేశ కాలమానం ప్రకారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆరంభమౌతుంది. మరిన్ని వివరాలలోకి వెళితే...**

*అమెరికా అధ్యక్షునిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసేందుకు ఏర్పాట్లు శరవేగంగా కొన సాగుతున్నాయి. శనివారం నుంచి నాలుగు రోజుల పాటు అట్టహాసంగా పలు కార్యక్రమాలు ప్రారంభం కానుండగా 40 ఎళ్ల తరువాత ట్రంప్ సంప్రదాయానికి భిన్నంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ట్రంప్ జనవరి సోమవారం అమెరికా 47వ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇందుకోసం ప్రమాణస్వీకార కమిటీ ఏర్పాటు ముమ్మరం చేసింది. అయితే, తీవ్రమైన మంచుతోపాటు రక్తం గడ్డకట్టే పరిస్థితులు నెలకొనడంతో ప్రమాణ స్వీకారం అవుట్డోర్లో కాకుండా యుఎస్ క్యాపిటల్లోనే చేస్తున్నట్లు ట్రంప్ తన ట్రూత్ సోషల్ పోస్టో ట్వీట్ చేశారు. తన ట్రూత్ సోషల్ పోస్టో 'ప్రమాణ స్వీకారం రోజైన సోమవారం నాడు వాషింగ్టన్లో విపరీతమైన చలి ఉంటుందని అంచనా. ఉష్ణోగ్రతలు కనిష్టంగా మైనస్ 12 డిగ్రీల సెల్సియస్ ఉండగా గరిష్టంగా మైనస్ 5 డిగ్రీల సెల్సియస్ను తాకే అవకాశం ఉంది. అందుకే నా ప్రారంభోత్సవ ప్రసంగం, అలాగే ఇతర ప్రసంగాలు అమెరికా క్యాపిటల్ భవనం రోటుండా లోపల జరుగుతాయి. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గడ్డకట్టే ఉష్ణోగ్రతల మధ్య ప్రజలు ఇబ్బంది పడకూడదు. ఉష్ణోగ్రతలను తీవ్ర రికార్డు స్థాయికి చేరుకోనున్నాయి.*

### ఇబ్బంది పడొద్దన్న ట్రంప్

తన ప్రమాణ స్వీకార వేదికను క్యాపిటల్ భవనంలోని రోటుండా సముదాయంలోకి మార్చారని తెలుపుతూ డొనాల్డ్ ట్రంప్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఆర్కిటిక్ ప్రాంతం వైపు నుంచి వాషింగ్టన్ దిశగా బలమైన చలిగాలులు వీస్తున్నాయని తెలిపారు."వాతావరణం బాగా లేదు. 20న నా ప్రమాణ స్వీకారం వేళ వంద లాది మంది పోలీసులు, భద్రత సిబ్బంది, సంప్రదాయబద్ధంగా అధ్యక్షుడి ప్రమాణ స్వీకారోత్సవంలో వినియోగించే గుర్రాలు, ప్రమా స్వీకారోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించడానికి వచ్చే మద్దతుదారులు, సాధారణ ప్రజలు.. గంటల కొద్దీ చలిలో గడపాల్సిన పరిస్థితులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతో వేదికను కేపిటల్ వన్ ఎరినా రొటుండాలోకి మార్చుకున్నానని ట్రంప్ పేర్కొన్నారు. 1985లో మాజీ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా చలి తీవ్రత కారణంగా అమెరికా క్యాపిటల్ భవనం రోటుండా లోపలే చివరిసారిగా ప్రారంభోత్సవం జరిగిందని ట్రంప్ గుర్తు చేశారు.

### మైనస్ 11 డిగ్రీల చలి..

చలి తీవ్రత తీవ్రంగా ఉంటుందని ట్రంప్ హెచ్చరిస్తున్నాచలిని లెక్క చేయకుండా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్కు చేరుకుంటున్నారు. పెద్ద మొత్తంలో చార్జీలు చెల్లించి మరీ నగరంలోని హోటళ్లలో బస చేస్తున్నారు. ఇదే అదనుగా హోటళ్ల నిర్వాహకులు సాధారణం కంటే మూడు, నాలుగు రెట్లు ఎక్కువగా రూమ్ రెంట్ వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

### మాజీ అధ్యక్షులకు ఆహ్వానం

సోమవారం ప్రమాణస్వీకార కార్యక్రమంలో ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్, కమలతో పాటు మాజీ అధ్యక్షులు బిల్ క్లింటన్, జార్జి డబ్ల్యూ.బుష్, బరాక్ ఒబామా కూడా పాల్గొంటారు. వీరిలో ఒబామా మినహా మిగతా వారంతా సతీసమేతంగా వస్తున్నారు. పలువురు దేశాధినేతలు, వీవీఐపీలు, ప్రముఖులు కూడా పాల్గొననున్నారు. భారత్ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్, చైనా తరఫున ఉపాధ్యక్షుడు హాన్ జెంగ్ ప్రమాణ స్వీకారానికి హాజరవుతున్నారు.

### వేదిక పై ప్రపంచ కుబేరుల్లో ముగ్గురు

అల్ఫాబెట్ సీఈఓ సుందర్ పిచాయ్తో పాటు ఐటీ, ఇతర దిగ్గజ సంస్థల అధినేతలు కూడా హాజరవుతున్నారు. ఎలాన్ మస్క్, మార్క్ జుకర్బర్గ్ (ఫేస్బుక్), జెఫ్ బెజోస్ (అమెజాన్) రూపంలో ప్రపంచ కుబేరుల్లో ముగ్గురు వేదికపై కనిపించనుండటం విశేషం. ట్రంప్ హయాంలో అమెరికా టెక్ బిలియనీర్ల అడ్డగా మారనుందని బైడెన్ తాజాగా తన వీడ్కోలు సందేశంలో హెచ్చరించడం తెలిసిందే.



### భారత్ తరపున జై శంకర్

భారత ప్రభుత్వం తరపున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరవుతారని విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ట్రంప్-వాన్స్ ప్రారంభోత్సవ కమిటీ ఆహ్వానం మేరకు జైశంకర్ వేడుకలకు హాజరుకానున్నట్టు సమాచారం. ఈ పర్యటనలో ఇన్కమింగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రతినిధులతో పాటు అమె రికాను సందర్శించే మరికొందరు ప్రముఖ ులతో కూడా సమావేశం కానుంది.

### నిరసన తెలిపిన వారికీ అనుమతి

2020లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ ఓడిపోయారు. అప్పట్లో చాలా మంది ఆయన మద్దతుదారులు వాషింగ్టన్లోని క్యాపిటల్ భవనంలోకి చొరబడ్డారు. నిరసనకు దిగారు. దీంతో వారిపై కేసులు నమోదయ్యాయి. కట్ చేస్తే, ఇప్పుడు ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ప్రమాణం చేయ-ంబోతున్నారు. నాడు క్యాపిటల్ భవనంలో నిరసనకు దిగిన ట్రంప్ అభిమానుల్లో పలువురిని ఈసారి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వారికి కోర్టు నుంచి అనుమతులు మంజూరయ్యాయి.

### ముఖేష్, నీతా అంబానీలకు ఆహ్వానం

ది. రిలయెన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ , రిలయెన్స్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్పర్సన్ నీతా అంబానీ ఈ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ట్రంప్ కేబినెట్ నామినీలు, ఎన్నికైన అధికారులతో కలిసి వీరు వేదిక పంచుకోనున్నారు. ట్రంప్ ఇనాగరల్ ఈవెంట్స్ నా డు రెసెప్షన్, బాణసంచా ప్రదర్శనతో వర్జీనియాలోని ట్రంప్ నేషనల్ గోల్ఫ్ క్లబ్లో మొదలవుతాయి. క్యాబినెట్ రెసెప్షన్, ఉపాధ్యక్షుడు ఏర్పాటు చేసే డిన్నర్లోనూ అంబానీలు పాల్గొంటారు. ఇనాగరేషన్కు ముందు జరిగే 'క్యాండిలైట్ డిన్నర్'లో ట్రంప్, ఉపధ్యక్షుడిగా ఎంపికైన జేడీ, ఉషా వాన్సెలతో కలిపి వీరు పాల్గొంటారు.

### చెత్త సేకరించే ట్రక్కు కూడా




ట్రంప్ ప్రచారంలో సంచలనం సృష్టించిన చెత్త సేకరించే ట్రక్కు కూడా ఈసందర్భంగా 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' థీమ్తో ప్రమాణ స్వీకార ర్యాలీలో అభిమానులను అలరించనుంది. ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ మద్దతుదార్లను బైడెన్ చెత్తగా అభివర్ణించారు. దీంతో రెండు పార్టీలు ఉన్న దేశంలో దాదాపు సగం మందిని ఆయన చెత్తతో పోల్చినట్లైంది. ఈ వ్యాఖ్యలను ట్రంప్ బాగా వాడుకొన్నారు. మర్నాడే విస్కాన్సిన్ ఎయిర్పోర్టులో నారింజ రంగ్ సేఫ్టీ జాకెట్ ధరించి.. ట్రంప్ ఈ ట్రక్కును డ్రైవ్ చేయడం సంచలనం సృష్టించింది.

### పూర్తి సమయం శ్వేతసౌధంలో ఉంటా..: మెలానియా



ట్రంప్ సతీమణి మెలానియా ఈసారి పూర్తి సమయం శ్వేతసౌధంలో గడపాలని నిర్ణయించుకొన్నారు. ఇప్పటికే అక్కడికి వెళ్లేందుకు అవసరమైన సామగ్రిని ప్యాక్ చేసినట్లు ఆమె వెల్లడించారు. తమకు నచ్చిన ఫర్ని చర్ను కూడా అక్కడికి తీసుకెళ్లనున్నట్లు వివరిం చారు. ప్రస్తుతం ట్రంప్ కుమారుడు 18 ఏళ్ల బ్యారెన్ న్యూయార్క్ విశ్వవిద్యాలయంలో చదువు తున్నాడు. అతడు శ్వేత సౌధాన్ని సందర్శిం చినప్పు డు వాడుకొనేందుకు ప్రత్యేకంగా ఓ బెడ్ రూమ్ లభిస్తుందని మెలానియా తెలియ జేశారు. గతంలో తాను చేపట్టిన ది బెస్ట్ చిల్డ్రన్స్ కార్యక్రమాన్ని పునరు ద్ధరిం చనున్నట్లు ఆమె వెల్లడించారు. తన జీవితంపై ఓ చిత్రాన్ని నిర్మించాలనుకొంటున్నట్లు మెలానియా పేర్కొన్నారు. ఇప్పటికే ఈవిషయాన్ని తన ఏజెంట్కు వెల్లడించి అందుకోసం ఏర్పాట్లుచేయమని కోరినట్లు తెలిపారు.

**– బి.వి.రమణ, 94407 40015**



### కనీవినీ ఎరుగని స్థాయిలో భద్రతా ఏర్పాట్లు..



ట్రంప్ ప్రమాణ స్వీకారం నేపథ్యంలో వాషింగ్టన్లో కనీవినీ ఎరుగని స్థాయిలో భద్ర తా ఏర్పాట్లు చేశారు. నగరంలో దాదాపు 30 మైళ్ల పరిధిలో తాత్కాలిక కంచె ఏర్పాటు చేశారు. దాదాపు 25వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. అంచెలవారీగా భద్రతా వలయాన్ని దాటితే కాని వాషింగ్ట న్లోని క్యాపిటల్ భవనాన్ని చేరుకోలేరు. ప్రత్యేక అతిథులు, ఆహ్వాని తులను మాత్రమే లోపలికి అనుమతిస్తారు. ఈ తరుణంలో అమెరికా సీక్రెట్ సర్వీస్ ఏజెంట్లు కూడా తమ పనిని మొదలుపె ట్టారు. కార్యక్రమానికి అంతరాయం కలిగించే చర్యలను,నిరసనలను ముందస్తు గా గుర్తించే పనిలో పడ్డారు.

# సన్‌రైజర్స్ ఆల్‌రౌండర్ విధ్వంసం..!



సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ఆల్‌రౌండర్ అభినవ్ మనోహర్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో కర్ణాటకకు ప్రాతినిధ్యం వహిస్తున్న అభినవ్ మనోహర్.. విదర్భతో శనివారం జరిగిన ఫైనల్లో 42 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సలతో 79 పరుగులు చేశాడు. అతని విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన కర్ణాటక నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లకు 348 పరుగులు చేసింది. రవిచంద్రన్ సమరణ్(92 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్సలతో 101) సెంచరీతో చెలరేగాడు. కృష్ణన్ శ్రీజిత్(74 బంతుల్లో 9 ఫోర్లు, సిక్స్‌తో 78) హాఫ్ సెంచరీతో రాణించాడు.

విదర్భ బౌలర్లలో దర్శన్ నల్కండే(2/67), నచికేత్ భుటే(2/70) రెండేసి వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, యశ్ కదమ్ తలో వికెట్ తీసారు. 188 స్ట్రైకరేట్‌తో అభినవ్ మనోహర్ బ్యాటింగ్ చేయడం కర్ణాటకకు కలిసొచ్చింది. అభినవ్ మనోహర్ విధ్వంసకర బ్యాటింగ్‌పై సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2025 వేలంలో రూ. 30 లక్షల కనీస ధరతో అందుబాటులోకి వచ్చిన అభినవ్ మనోహర్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ. 3.20 కోట్లకు కొనుగోలు చేసింది.

# తెలుగు రాష్ట్రాలకు అన్యాయం..

## ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కరికీ దక్కని చోటు!








ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో తెలుగు రాష్ట్రాల ఆటగాళ్లకు అన్యాయం జరిగింది. రెండు రాష్ట్రాల నుంచి ఒక్క ఆటగాడికి కూడా అవకాశం దక్కలేదు. దాంతో తెలుగు రాష్ట్రాల నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ప్రాతినిధ్యం లేకుండా పోయింది. టీమిండియాలో రెగ్యులర్ ఆటగాడిగా కొనసాగిన మహమ్మద్ సిరాజ్‌పై టీమ్‌మేనేజ్‌మెంట్ వేటు వేసింది. అతని స్థానంలో యువ పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం దక్కింది. గత కొన్నేళ్లుగా జట్టులో నిలకడగా అవకాశాలు అందుకున్న సిరాజ్.. ఆస్ట్రేలియా పర్యటనలో దారుణంగా విఫలమయ్యాడు. దాంతో టీమిండియా మేనేజ్‌మెంట్ వేటు వేసింది. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై క్లారిటీ లేకపోవడంతోనే సిరాజ్‌కు బదులు అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంచుకున్నట్లు కెప్టెన్ రోహిత్ శర్మ స్పష్టం చేశాడు. సిరాజ్ కొత్త బంతితో మాత్రమే ప్రభావం చూపగలడని, మిడిల్, బ్యాక్‌ఎండ్‌లో రాణించలేడని అభిప్రాయపడ్డాడు.

రోహిత్ శర్మ వ్యాఖ్యలతో సిరాజ్ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు ఆస్ట్రేలియా పర్యటనలో అద్భుత ప్రదర్శన కనబర్చిన యువ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి కూడా అవకాశం దక్కలేదు. పేస్ ఆల్‌రౌండర్‌గా హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉండటంతో సెలెక్టర్లు నితీష్ కుమార్ రెడ్డిని రిజర్వ్ ప్లేయర్‌గా ఎంపిక చేశారు. నితీష్ కుమార్ రెడ్డితో పాటు వరుణ్ చక్రవర్తి, ఆవేశ్ ఖాన్ రిజర్వ్ ప్లేయర్లుగా జట్టుతో ప్రయాణించనున్నారు. హార్దిక్ పాండ్యాకు బ్యాకప్‌గా నితీష్ కుమార్ రెడ్డి వ్యవహరించనున్నాడు. ఒకవేళ హార్దిక్ గాయపడితే నితీష్ కుమార్ రెడ్డికి జట్టులో చోటు దక్కనుంది. టీ20 ఫార్మాట్‌లో రెండు శతకాలతో రాణించిన తిలక్ వర్మను వన్డే ఫార్మాట్‌కు పరిగణలోకి తీసుకోలేదు. దాంతో తెలుగు రాష్ట్రాల నుంచి అంతర్జాతీయ క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సిరాజ్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డిలకు ఛాంపియన్స్ ట్రోఫీలో అవకాశం దక్కలేదు.

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి భారత జట్టు:**
రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్.

## ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉండటంతోనే

# సిరాజ్‌ను పక్కనపెట్టాం



డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసే సామర్థ్యం లేకపోవడంతోనే మహమ్మద్ సిరాజ్‌ను పక్కనపెట్టామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగే భారత జట్టును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ శనివారం ప్రకటించాడు. రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అజిత్ అగార్కర్.. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు వివరాలను వెల్లడించాడు. అయితే ఈ జట్టులో హైదరాబాద్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు చోటు దక్కలేదు. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌ను తీసుకున్నారు. ఈ ఎంపికపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రోహిత్ శర్మ వివరణ ఇచ్చాడు. జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్‌పై సందేహాలు ఉండటంతోనే సిరాజ్‌కు బదులు అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంచుకున్నామని రోహిత్ శర్మ తెలిపాడు. సిరాజ్ కొత్తబంతితో రాణించినట్లు పాత బంతితో రాణించలేడని, డెత్ ఓవర్లలో ప్రభావం చూపలేడన్నాడు. 'బుమ్రా ఆడుతాడా? లేదా? అనేదానిపై స్పష్టత లేదు. కాబట్టి మేం కొత్త బంతితో పాటు డెత్ ఓవర్లలో సమర్థవంతంగా రాణించే బౌలర్‌ను తీసుకోవాలనుకున్నాం. ఈ క్రమంలోనే పవర్ ప్లేతో పాటు బ్యాక్‌ఎండ్‌లో బౌలింగ్ చేయగల అర్ష్‌దీప్ సింగ్‌ను ఎంపిక చేశాం. షమీ.. కొత్త బంతితో ఎలా రాణిస్తాడో మన అందరికి తెలిసిందే. సిరాజ్ మాత్రం కొత్త బంతితో రాణించినట్లుగా తర్వాత రాణించలేడు. పాత బంతితో పెద్దగా ప్రభావం చూపలేడు. సిరాజ్ దూరమవ్వడం దురదృష్టమే. కానీ మాకు మరో ఆప్షన్ లేదు. ప్రస్తుతం జట్టులో ఉన్న బౌలర్లు కొత్త బంతితో పాటు మిడిల్, బ్యాక్‌ఎండ్‌లో కూడా రాణించగలరని అనుకుంటున్నా.

**అనుభవం లేకున్నా :** అర్ష్‌దీప్ సింగ్ ఎక్కువగా వన్డేలు ఆడలేదు. కానీ సుదీర్ఘకాలంగా అతను వైట్‌బాల్ సెటప్‌లో ఉన్నాడు. అతనికి అనుభవం లేదని చెప్పడం నాకు సౌకర్యంగా లేదు. టీ20ల్లో అతను తీవ్ర ఒత్తిడిలో బౌలింగ్ చేశాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో షమీ ఓ లెజెండ్. విభిన్నమైన బౌలర్ కావాలనే హర్షిత్‌ను తీసుకున్నాం. అతనికి ఆ సామర్థ్యం ఉందని నిరూపించుకున్నాడు. అందుకే అతనికి అండగా నిలిచాం.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# లఖ్‌నవూ రెండు కీలక ప్రకటనలు

● పంత్ పూరన్ ఆ ఇద్దరిలో కెప్టెన్ ఎవరు?

ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసిన కొద్ది రోజులకే మెగా లీగ్ ఐపీఎల్ ధనాధన్ షురూ కానుంది. దీంతో ఐపీఎల్ 2025 సీజన్‌కు సంబంధించి ఒక్కొక్కటిగా అప్డేట్ లు బయటకు వస్తూ క్రికెట్ ఫ్యాన్స్‌లో జోష్ నింపుతున్నాయి. రీసెంట్‌గానే మార్చి 21 నుంచి కొత్త ఎడిషన్ ప్రారంభమవుతుందని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా చెప్పిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కూడా రెండు కీలక ప్రకటనలు చేసేందుకు సిద్ధమైనట్లు తెలిసింది. సోమవారం జనవరి 20న కొత్త కెప్టెన్ పేరును ప్రకటించడంతో పాటు కొత్త జెర్సీని విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం అందింది.

**ఆ ఇద్దరిలో ఎవరు? :** ఐపీఎల్ మెగా వేలంలో టీమిండియా స్టార్ ప్లేయర్ రిషబ్ పంత్ (రూ.27 కోట్లు) మెగా లీగ్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడుపోయిన ఆటగాడిగా నిలిచిన సంగతి తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ అతడిని కొనుగోలు చేసింది. దీంతో పంత్‌కే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారనే ప్రచారం క్రికెట్ వర్గాల్లో ఉంది. ఇదే సమయంలో పంత్‌కు పూరన్ గట్టి పోటీ నిస్తున్నాడని తెలుస్తోంది. ఎందుకంటే ఇదే వేలానికి ముందు రిటెన్షన్‌లో రూ. 21 కోట్లకు పూరన్‌ను లఖ్‌నవూ అట్టిపెట్టుకుంది. గతేడాది కేఎల్ రాహుల్ స్థానంలోనూ కొన్ని మ్యాచ్‌లకు పూరన్ నాయకత్వం వహించాడు. దీంతో పూరన్ పేరు కూడా వినిపిస్తోంది. ఇంకా ఆస్ట్రేలియా టీ20 జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్, సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఐదెన్ మార్క్రమ్ పేర్లు కూడా ఎల్ఎస్జీ కెప్టెన్సీ రేసులో వినిపిస్తున్నాయి. అయితే లఖ్‌నవూ ఓనర్ సంజీవ్ గోయెంకా.. పంత్ ను కెప్టెన్‌గా ఎంపిక చేయాలని అనుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# పనిష్మెంట్ ఇవ్వడానికి ఇది స్కూల్ కాదు

## బీసీసీఐ 10 రూల్స్‌పై అజిత్ అగర్కార్!



టీమిండియా ఆటగాళ్లకు పనిష్మెంట్ ఇవ్వడానికి బీసీసీఐ స్కూల్ కాదని చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ అన్నాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టును అగార్కర్ ప్రకటించాడు. జట్టు ఎంపికపై కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి శనివారం సుదీర్ఘ సమావేశం నిర్వహించిన అగర్కార్ అనంతరం.. హిట్ మ్యాన్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. 15 మందితో కూడిన జట్టు వివరాలను వెల్లడించాడు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు రోహిత్‌తో కలిసి సమాధానాలిచ్చాడు. ఈ సందర్భంగా టీమిండియా ఆటగాళ్ల కోసం బీసీసీఐ కొత్తగా 10 రూల్స్ తీసుకొచ్చిందనే విషయాన్ని ఓ మీడియా ప్రతినిధి ప్రశ్నించగా.. అగర్కార్ తనదైన శైలిలో బదులిచ్చాడు. ఆటగాళ్లకు పనిష్మెంట్ ఇవ్వడానికి ఇదేం స్కూల్ కాదని చురకలంటించాడు. అవి రూల్స్ మాత్రమేనని, పనిష్మెంట్ కాదని స్పష్టం చేశాడు. గత కొన్ని నెలలుగా టీమిండియా పేలవ ప్రదర్శన కనబర్చడంతో తాము కొన్ని మార్పులు చేయాలనుకున్నామని తెలిపాడు. 'నాకు తెలిసి ప్రతీ జట్టుకు కొన్ని రూల్స్ ఉంటాయి. సమీక్ష సమావేశంలో మేం చాలా విషయాల గురించి మాట్లాడాం. గత కొన్ని నెలలుగా టీమిండియా పేలవ ప్రదర్శన నేపథ్యంలో కొన్ని మార్పులు చేయడంతో పాటు టీమ్ బాండింగ్ పెంచాలనుకున్నాం. ఇదేం స్కూల్ కాదు. ఈ రూల్స్ పనిష్మెంట్ కాదు. జాతీయ జట్టుకు ఆడుతున్నప్పుడు ఆటగాళ్ల కోసం కొన్ని రూల్స్ ఉంటాయి. వాటిని ఎవరైనా పాటించాల్సిందే. ఆటగాళ్లేం స్కూల్ పిల్లలు కాదు. వాళ్లంతా సూపర్ స్టార్స్. వారిని వారు ఎలా సమన్వయపరుచుకోవాలో వారికి బాగా తెలుసు. అయితే ఎవరైనా దేశం కోసం ఆడుతున్నప్పుడు కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది.

అక్కడ చాలా రూల్స్ ఉండేవి. కాలానుగుణంగా అవి మారుతూ వస్తున్నాయి.' అని అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. టీమిండియా ఘోర పరాజయాల నేపథ్యంలో బీసీసీఐ కఠిన రూల్స్‌ను అమలు చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు వచ్చాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూచనలతో డ్రెస్సింగ్ రూమ్‌ను సెట్ చేసేందుకు ఏకంగా 10 కొత్త రూల్స్‌ను తీసుకొచ్చినట్లు ప్రచారం జరిగింది. ఈ వివరాలను బీసీసీఐ అధికారికంగా విడుదల చేయకపోయినా.. బోర్డు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయని జాతీయ మీడియా పేర్కొంది. ఈ రూల్స్ పాటించని ఆటగాళ్లకు భారత జట్టుతో పాటు ఐపీఎల్‌లో చోటు దక్కదని ప్రచారం జరుగుతోంది. ఆటగాళ్ల కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సిబ్బందిని అనుమతించడంపై ఆంక్షలు విధించారని, ప్రాక్టీస్ మధ్యలో వెళ్లడం.. మ్యాచ్‌ల సందర్భంగా సొంత వాహనాల్లో ప్రయాణించడంపై నిషేధం విధించినట్లు, ఆటగాళ్లంతా తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలనే రూల్స్‌ను తీసుకొచ్చినట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. ఈ రూల్స్ గురించే అగార్కర్ ముందు ప్రస్తావించగా.. అతను అంగీకరిస్తూనే.. ఇవి పనిష్మెంట్ కాదనే మాటను నొక్కి చెప్పారు.

## 7 ఇన్నింగ్స్‌ల్లో 752 పరుగులు..

# ఆశా మాషి కాదు

● కరుణ్ నాయర్‌పై సచిన్ టెండూల్కర్ ప్రశంసల జల్లు



టీమిండియా వెటరన్ బ్యాటరన్ కరుణ్ నాయర్‌పై క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఏడు ఇన్నింగ్స్‌ల్లో ఐదు సెంచరీలు నమోదు చేయడం ఆశ మాషి వ్యవహారం కాదని .. ఎంతో కఠోర శ్రమ, అంకితభావం ఉంటే తప్పా ఈ గణంకాలను నమోదు చేయలేమని లిటిల్ మాస్టర్ అభిప్రాయపడ్డాడు. వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ఇలానే ముందుకు సాగాలని సచిన్ ఆక్షాంక్షించాడు. ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీలో కరుణ్ నాయర్ సంచలన ప్రదర్శన కనబరుస్తున్న విషయం తెలిసిందే. ఈ టోర్నీలో విదర్భ జట్టుకు సారథ్యం వహిస్తున్న కరుణ్ నాయర్.. ఇప్పటి వరకు ఆడిన 7 ఇన్నింగ్స్‌ల్లో వరుసగా 112 నాటౌట్, 44 నాటౌట్, 163 నాటౌట్, 112, 122 నాటౌట్, 88 నాటౌట్‌లతో మొత్తం 752 పరుగులు చేశాడు.

**కరుణ్ నాయర్ ఊచకోత :** 75.2 సగటుతో ఐదు సెంచరీలతో పాటు ఒక హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ ఏడు ఇన్నింగ్స్‌ల్లో అతను ఒకే ఒక్కసారి మాత్రమే ఔటవ్వడం విశేషం. ఈ ప్రదర్శన నేపథ్యంలో కరుణ్ నాయర్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత వన్డే జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇప్పటికే దినేశ్ కార్తీక్, హర్భజన్ సింగ్ వంటి మాజీ ఆటగాళ్లు కరుణ్ నాయర్‌కు అవకాశాలు ఇవ్వాలని డిమాండ్ చేయగా.. తాజాగా సచిన్ అతన్ని ఎక్స్‌వేదికగా అభినందించాడు. సరిగ్గా ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు జట్టును ప్రకటించే ముందే సచిన్.. కరుణ్ నాయర్‌ను కొనియాడుతూ ట్వీట్ చేయడం చర్చనీయాంశమైంది.

'కేవలం 7 ఇన్నింగ్స్‌ల్లో ఐదు సెంచరీలతో 752 పరుగులు చేయడం అసాధారణం కరుణ్ నాయర్. ఇలాంటి గణంకాలు కేవలం ఒక్క రోజులోనే సాధ్యం కావు. ఇందుకు ఆట పట్ల అంకిత భావంతో పాటు ఇష్టం ఉండాలి. కఠిన శ్రమతోనే ఇలాంటి ప్రదర్శనలు సాధ్యమవుతాయి. ఇలానే ధైర్యంగా ముందుకు సాగుతూ.. ప్రతీ అవకాశాన్ని అందిపుచ్చుకో..'అని ఎక్స్ వేదికగా సచిన్ పేర్కొన్నాడు.

# బీసీసీఐ గురించి ఎవరు చెప్పారు

## బీసీసీఐ అధికారికంగా ప్రకటించిందా? : రోహిత్ శర్మ



టీమిండియా ఘోర పరాజయాల నేపథ్యంలో బీసీసీఐ కఠిన రూల్స్‌ను అమలు చేసేందుకు సిద్ధమైనట్లు వచ్చిన వార్తలపై కెప్టెన్ రోహిత్ శర్మ ఘాటుగా స్పందించాడు. ఈ రూల్స్ గురించి ఎవరు చెప్పారని, బీసీసీఐ అధికారిక ప్రకటించిందా? అని ప్రశ్నించాడు. అధికారికంగా విడుదలైన తర్వాత చర్చిద్దామని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడే భారత జట్టును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించిన విషయం తెలిసిందే. జట్టు ఎంపికపై కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి శనివారం సుదీర్ఘ సమావేశం నిర్వహించిన అగర్కార్ అనంతరం.. హిట్ మ్యాన్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఓ మీడియా ప్రతినిధి బీసీసీఐ గైడ్‌లైన్స్ గురించి ప్రశ్నించగా రోహిత్ శర్మ ఆగ్రహానికి గురయ్యాడు. ఈ రూల్స్ గురించి మీకు ఎవరు చెప్పారు? బీసీసీఐ అధికారిక ఖాతాల నుంచి ఏమైన ప్రకటన వచ్చిందా? వచ్చిన తర్వాత ఈ రూల్స్‌పై చర్చిద్దాం'అని రోహిత్ శర్మ విరుచుకుపడ్డాడు. బీసీసీఐ రూల్స్ గురించి అజిత్ అగార్కర్ మాట్లాడినప్పుడు కెప్టెన్‌గా రోహిత్ శర్మ ఎందుకు సమాధానమివ్వడని సదరు రిపోర్టర్ అసహనం వ్యక్తం చేశాడు. ప్రెస్ మీట్ ముగిసిన అనంతరం ఫ్యామిలీ కండిషన్స్ గురించి మాట్లాడితే ఆటగాళ్లంతా తనకు ఫోన్ చేస్తారని రోహిత్ నవ్వుతూ మీడియాతో ప్రతినిధులతో అన్నాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి. ఆటగాళ్లకు పనిష్మెంట్ ఇవ్వడానికి ఇదేం స్కూల్ కాదని చురకలంటించాడు. అవి రూల్స్ మాత్రమేనని, పనిష్మెంట్ కాదని అజిత్ అగార్కర్ స్పష్టం చేశాడు. 'నాకు తెలిసి ప్రతీ జట్టుకు కొన్ని రూల్స్ ఉంటాయి. సమీక్ష సమావేశంలో మేం చాలా విషయాల గురించి మాట్లాడాం. గత కొన్ని నెలలుగా టీమిండియా పేలవ ప్రదర్శన నేపథ్యంలో కొన్ని మార్పులు చేయడంతో పాటు టీమ్ బాండింగ్ పెంచాలనుకున్నాం. ఇదేం స్కూల్ కాదు. ఈ రూల్స్ పనిష్మెంట్ కాదు. జాతీయ జట్టుకు ఆడుతున్నప్పుడు ఆటగాళ్ల కోసం కొన్ని రూల్స్ ఉంటాయి. వాటిని ఎవరైనా పాటించాల్సిందే. ఆటగాళ్లేం స్కూల్ పిల్లలు కాదు. వాళ్లంతా సూపర్ స్టార్స్. వారిని వారు ఎలా సమన్వయపరుచుకోవాలో వారికి బాగా తెలుసు. అయితే ఎవరైనా దేశం కోసం ఆడుతున్నప్పుడు కొన్ని నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. అక్కడ చాలా రూల్స్ ఉండేవి. కాలానుగుణంగా అవి మారుతూ వస్తున్నాయి.'అని అజిత్ అగార్కర్ చెప్పుకొచ్చాడు.

# 'బుమ్రా'కు కండిషన్ పెట్టాం : అగార్కర్



ఫిబ్రవరిలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు త్వరలో ఇంగ్లాండ్‌తో జరగనున్న వన్డే సిరీస్ కు భారత జట్టును ప్రకటించారు. కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి జట్టును అనౌన్స్ చేశారు. అయితే వెన్ను నొప్పితో సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయని పేస్ గుర్రం జస్‌ప్రీత్ బుమ్రాకు కూడా చోటు కల్పించారు. కానీ ఓ షరతు పెట్టారు. బుమ్రాకు ఇంగ్లాండ్ తో జరగబోయే తొలి రెండు వన్డేలకు విశ్రాంతి కల్పించారు. ఆ లోగా పూర్తి ఫిట్ నెస్ ను సాధిస్తేనే ఛాంపియన్స్ ట్రోఫీకి అతడిని ఆడిస్తారు. ఈ విషయాన్ని చీఫ్ సెలక్టర్ అజిత్ అగర్కార్ తెలిపారు. కాగా, ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్ కోసం బుమ్రా స్థానంలో హర్షిత్ రాణాకు చోటు కల్పించారు. బుమ్రాకు ఐదు వారాల పాటు సమయం ఇచ్చాం. వర్క్ లోడ్ మేనేజ్ మెంట్ కారణంగా అతడు ఇంగ్లాండ్ తో జరగబోయే తొలి రెండు వన్డేలకు అందుబాటులో ఉండడు. అతడు ఫిట్ నెస్ అప్డేట్ గురించి ఎదురు చూస్తాం. ఫిబ్రవరి ప్రారంభంలో మెడికల్ టీమ్ ద్వారా అతడి ఫిట్ నెస్ ను మరోసారి పరిశీలిస్తాం. అప్పుడు నిర్ణయాన్ని తీసుకుంటాం" అని అజిత్ అగార్కర్ పేర్కొన్నాడు ఛాంపియన్స్ ట్రోఫీ, ఇంగ్లాండ్ సిరీస్ కోసం తాజాగా 15 మందితో కూడిన టీమ్‌ను వెల్లడించింది బీసీసీఐ. అయితే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం జట్టులో ఏమైనా మార్పులు చేసుకోవడానికి ఫిబ్రవరి 11 వరకు అవకాశం ఉంది. టీమిండియా - ఇంగ్లాండ్ మధ్య ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు మూడు వన్డేల సిరీస్ జరగనుంది. ఆ తర్వాత ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

# సిరాజ్ స్థానంలో అర్ష్‌దీప్ సింగ్



ఛాంపియన్స్ ట్రోఫీ 2025తో పాటు ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో బరిలోకి దిగే భారత జట్టును చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రకటించాడు. కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి శనివారం మీడియా సమావేశంలో పాల్గొన్న అజిత్ అగార్కర్.. 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టు వివరాలను వెల్లడించాడు. గాయంతో బాధపడుతున్న జస్‌ప్రీత్ బుమ్రా ఫిట్‌నెస్ అప్‌డేట్ కోసం వేచి చూస్తున్నామని తెలిపాడు. ఫిట్‌నెస్ సాధించకపోతే ఇంగ్లండ్‌తో తొలి రెండు వన్డేలకు బుమ్రా అందుబాటులో ఉండడని చెప్పాడు. అతని స్థానంలో హర్షిత్ రాణా ఆడుతాడని పేర్కొన్నాడు. రోహిత్ శర్మకు డిప్యూటిగా శుభ్‌మన్ గిల్ వ్యవహరిస్తాడని స్పష్టం చేశాడు. క్రికెట్‌లో కరుణ్ నాయర్ నిలకడగా రాణిస్తున్నా.. ప్రస్తుత పరిస్థితుల్లో జట్టులో అతనికి చోటు లేదని అజిత్ అగార్కర్ తెలిపాడు. అద్భుత ప్రదర్శనతో అతను తమ దృష్టిని ఆకర్షించాడని, ఎవరైన గాయపడితే అతన్ని పేరును పరిశీలిస్తామని చెప్పాడు. అందరూ ఊహించినట్లుగానే జట్టులో ఎలాంటి మార్పులు చోటు చేసుకోలేదు. మహమ్మద్ సిరాజ్ మినహా సీనియర్ ఆటగాళ్లందరికి అవకాశం దక్కగా.. కుర్రాళ్లకు మరోసారి నిరాశే ఎదురైంది. విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రిత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా జట్టులో చోటు దక్కించుకున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో దారుణంగా విఫలమైన మహమ్మద్ సిరాజ్‌పై వేటు పడింది. అతని స్థానంలో అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం కల్పించారు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డికి రిజర్వ్ ప్లేయర్‌గా అవకాశం దక్కింది. అతనితో పాటు ఆవేశ్ ఖాన్, వరుణ్ చక్రవర్తి ట్రావెలింగ్ రిజర్వ్‌లో ఉన్నారు. సంజూ శాంసన్‌కు కూడా నిరాశే మిగిలింది. స్పిన్ ఆల్‌రౌండర్లకు ప్రాధాన్యత ఇవ్వడంతో సిరాజ్‌కు జట్టులో అవకాశం దక్కలేదని తెలుస్తోంది.

**ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి భారత జట్టు:** రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, యశస్వి జైస్వాల్

# అనంతపురంలో 'డాకు మహారాజ్' విజయోత్సవం



నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటించిన చిత్రం 'డాకు మహారాజ్'. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో 'డాకు మహారాజ్'ను నిర్మించారు. ఈ చిత్రంలో బాబీ డియోల్, ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, ఊర్వశి రౌతేలా కీలక పాత్రలు పోషించారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదలైంది. హైదరాబాద్‌లోని ఐటీసీ కోహినూర్‌లో విజయోత్సవ సభను నిర్వహించిన చిత్ర బృందం, డాకు మహారాజ్ సినిమాకి ఇంతటి విజయాన్ని అందించిన అభిమానులకు, ప్రేక్షకులను కృతజ్ఞతలు తెలిపింది. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ, "నేను దైవాన్ని నమ్ముతాను. అలాగే నా తల్లిదండ్రుల ఆశీర్వాదం, కళామ తల్లి ఆశీర్వాదం. ఇవన్నీ కలగలిపితే ఒక డాకు మహారాజ్. వరుసగా ఇది నాకు నాలుగో విజయం. కోవిడ్ సమయంలో సాహసించి అఖండ సినిమాను విడుదల చేశాము. ఆ సినిమా అఖండ విజయం సాధించడమే కాకుండా, ప్రేక్షకులు థియేటర్లకు వస్తారనే ధైర్యాన్ని ఇతర సినిమాలకు కలిగించింది. ఆ వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి. ప్రతి సినిమాని ఒక ఛాలెంజ్ గా తీసుకొని చేస్తాను. ప్రేక్షకులకు ఎటువంటి సినిమా అందించాలనేది నటీనటులు, దర్శకనిర్మాతలు ఆలోచించుకోవాల్సిన విషయం. 'డాకు మహారాజ్' కథ అనేది నీటి గురించి. నీటి సమస్య గురించి ప్రజలకు అవగాహన కలిగించిన సినిమా డాకు మహారాజ్. ఒక తెలుగు ఇంజనీర్ రాజస్థాన్ వెళ్లి, అక్కడి ప్రజల కోసం దాకుగా మారడం ఈ సినిమాలో చూశారు. మా సినిమాని ఆదరించి, అఖండమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రతి నటుడు నుంచి అందమైన హావభావాలను రాబట్టుకోగలిగాడు దర్శకుడు బాబీ. నన్ను ఎంతగానో ప్రేమించి, నాలో ఉన్న నట విశ్వరూపాన్ని ఆవిష్కరించేలా చేశాడు. మంచి సన్నివేశాలతో, క్లుప్తంగా, అందంగా సినిమాని రూపొందించాడు. థమన్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అభిమానులు తన ఇంటిపేరు మార్చేశారు. ఎస్.ఎస్.థమన్ కాదు, నందమూరి థమన్ అంటున్నారు. నేనైతే ఇప్పటినుంచి ఎన్.బి.కె. థమన్ అని నామకరణం చేస్తున్నాను. అనంత శ్రీరామ్, కాసర్ల శ్యామ్ అద్భుతమైన సాహిత్యం అందించారు. అఖండ తర్వాత నా కాంబినేషన్ లో ప్రగ్యా జైస్వాల్ నటించిన ఈ సినిమా ఘన విజయాన్ని సాధించడం సంతోషంగా ఉంది. అందం, టాలెంట్ కలగలిపిన నటి శ్రద్ధా శ్రీనాథ్. ఈ సినిమాలో బరువైన పాత్రలో అద్భుతంగా నటించింది. మా నిర్మాత వంశీ నా అభిమాని. ఈ సినిమాలో కొత్త బాలకృష్ణను ఆవిష్కరించాలని ఆయన కల కన్నారు. అన్ని క్రాఫ్ట్ మీద మంచి గ్రిప్ ఉన్న నిర్మాత వంశీ. అటువంటి నిర్మాత నా అభిమాని కావడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎన్నో అద్భుతమైన సినిమా తీశారు. మునుముందు మరిన్ని అద్భుతమైన సినిమాలు తీయాలని ఆశీర్వదిస్తున్నాను.



బ్లాక్ బస్టర్ చిత్రం మ్యాడ్‌కి సీక్వెల్‌గా 'మ్యాడ్ స్క్వేర్ ప్రకటించినప్పటి నుండి, సినీ ప్రియులంతా చిత్ర విడుదల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీజర్ విడుదల కాకముందే, ఈ చిత్రంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ఇప్పటికే విడుదలైన లడ్డు గానీ పెళ్లి, స్వాతి రెడ్డి పాటలు చార్ట్‌బస్టర్‌లుగా మారడంతో పాటు అన్ని చోట్ల ప్లేలిస్ట్‌లలో అగ్రస్థానంలో నిలిచాయి. మ్యాడ్ స్క్వేర్ చిత్రాన్ని 2025 మార్చి 29న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయనున్నట్లు తాజాగా నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఒక సరి కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. అలాగే "మీరు హ్యాండిల్ చేయగలిగిన దానికంటే ఎక్కువ

## మార్చి 29న 'మ్యాడ్ స్క్వేర్'

వినోదం, మీరు ఊహించిన దానికంటే ఎక్కువ మ్యాడ్ నెస్." అని నిర్మాతలు పేర్కొన్నారు. మొత్తానికి మ్యాడ్ స్క్వేర్ చిత్రంతో థియేటర్లలో వినోద అనుభవాన్ని మరో స్థాయికి తీసుకువెళ్ళబోతున్నారు నిర్మాతలు. మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్‌తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. సంగీత సంచలనం భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు.



## 'అగ్గిపుల్లె..' "దిల్ రూబా"

హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. "దిల్ రూబా" చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. "దిల్ రూబా" సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. "దిల్ రూబా" సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ 'అగ్గిపుల్లె..' రిలీజ్ చేశారు మేకర్స్. 'అగ్గిపుల్లె..' లిరికల్ సాంగ్ ఎలా ఉందో చూస్తే ...' అగ్గిపుల్లె అలా గీసినట్టు, కోపంగా చూడకే కొట్టినట్టు, గాలి దుమారమే రేగినట్టు, ఆవేశమెందుకే నొక్కిపెట్టు...' అంటూ బ్యూటిఫుల్ మెలొడీతో సాగుతుందీ పాట. కిరణ్ అబ్బవరం, సామ్ సీఎస్ కాంబినేషన్‌లో వచ్చిన "క" మూవీ సాంగ్స్ ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ నేపథ్యంలో "దిల్ రూబా" ఆడియో మీద హై ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

## 'జాబిలమ్మ నీకు అంత కోపమా'

సినీ ఇండస్ట్రీలో విలక్షణ కథానాయకుడిగా ధనుష్‌కి ఓ ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హీరోగానే కాకుండా నిర్మా తగా, దర్శకుడిగానూ ఆయన ప్రత్యేకతను చాటుకుంటుం టారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాబిలమ్మ నీకు అంత కోపమా'. పా పాండి, రాయన్ చిత్రాల తర్వాత ధనుష్ డైరెక్షన్‌లో తెరకెక్కుతోన్న సినిమా ఇది. ధనుష్ దర్శకత్వంలో ఆర్.కె.ప్రొడక్షన్స్‌తో కలిసి ధనుష్ సొంత నిర్మాణ సంస్థ వండర్‌బార్ ఫిల్మ్స్ ఈ సినిమాను నిర్మిస్తోంది. 2018లో విడుదలైన మారి2 తర్వాత ధనుష్ నిర్మిస్తోన్న సినిమా ఇది. రొమాంటిక్ కామెడీ కథను ధనుష్ రాయటం విశేషం. తమిళంతో పాటు తెలుగులో ఈ సినిమా ఫిబ్రవరి 21న విడుదలవుతుంది. ఈ సినిమా తెలుగు వెర్షన్‌ను ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఎల్ఎల్‌పి విడుదల చేస్తోంది. ధనుష్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన రాయన్ సినిమాను కూడా ఇదే బ్యానర్ తెలుగులో విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఇప్పుడు 'జాబిలమ్మ నీకు అంత కోపమా' సినిమాను తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు. ఈ చిత్రంలో పవీష్, అనిఖ సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, మాథ్యూ థామస్, వెంకటేష్ మీనన్, రబియా ఖతూన్, రమ్యా రంగనాథన్ ప్రధాన పాత్రల్లో నటించారు.



## ఉత్కంఠభరితంగా ఐడెంటిటీ థ్రిల్లర్

అఖిల్ బాయ్, అనాస్ ఖాన్ రచన దర్శకత్వంలో రాజు మల్లియాత్, రాయ్ సిజె నిర్మాతలుగా టోవినో థామస్, త్రిష ప్రధాన పాత్రలు పోషిస్తూ వినయ్ రాయ్, మందిర బేడి తదితరులు కీలకపాత్ర పోషిస్తూ ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఐడెంటిటీ. మలయాళంలో విడుదలైన ఈ చిత్రం రెండు వారాలలో 50 కోట్లకు పైగా వసూలు చేసి 2025లో తొలి హిట్ సినిమాగా నిలిచింది. అయితే ఇప్పుడు తెలుగు ప్రేక్షకులకు అత్యంత చెరువుగా మూవీ మాక్స్ శ్రీనివాస్ మామిడాల సమర్పణలో శ్రీ వేదాక్షర మూవీస్ చింతపల్లి రామారావు కలిసి ఈ చిత్రం తెలుగు రాష్ట్రాలలో విడుదల కానుంది. జేక్స్ బెజోయ్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా అఖిల్ జార్జ్ సినిమాటోగ్రఫీ చేశారు. ఈ చిత్రానికి చామన్ చక్కో ఎడిటింగ్ చేశారు. ఆద్యంతం అనేక మలుపులు తిరుగుతూ ప్రేక్షకులకు ఉత్కంఠభరితంగా ప్రేక్షకులు కల్లప్పగించి చూసే విధంగా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఐడెంటిటీ ఈ నెల 24వ తేదిన తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది.



## జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో 'మా కాళి'

నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్‌హిట్ చిత్రం కార్తికేయ 2 నిర్మాత, ప్రఖ్యాత నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ త్రిభాషా చిత్రం 'మా కాళి' ప్రతిష్టాత్మక జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును గెలుచుకుంది. టిజి విశ్వ ప్రసాద్, టిజి కృతి ప్రసాద్ నిర్మించిన ఈ చిత్రాన్ని విజయ్ యెలకంటి దర్శకత్వం వహిస్తున్నారు. రైమా సేన్, అభిషేక్ సింగ్ ప్రధాన పాత్రలు పోషించారు.జనవరి 17, 2025న, మా కాళి దర్శకుడు విజయ్ యెలకంటి నటి రైమా సేన్‌తో కలిసి జైపూర్ అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరయ్యారు. బెస్ట్ పొలిటికల్ మూవీ అవార్డును అందుకున్నారు. రైమా సేన్ మాట్లాడుతూ.."మా కాళికి ప్రేక్షకులను ఆకట్టుకుంటుదని నాకు తెలుసు. ఈ గుర్తింపు మాకు ముఖ్యమైన, సానుకూల మార్పును ప్రేరేపించే కథలని చెప్పే శక్తినిస్తుంది. ఇది మహిళా ప్రధాన చిత్రం కాబట్టి, జెఐఎఫ్ఎఫ్ నుండి ఈ గుర్తింపు పొందడం మరింత సంతృప్తికరంగా ఉంది" అన్నారు.





## నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా పూల మాలలతో నివాళులు

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు స్వర్గీయులయి నేటికీ 29 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ హైదరాబాదులోని ఫిలింనగర్ లో కృష్ణ అవతారంలో ఉన్న ఆయన విగ్రహం వద్ద రామారావుకి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు, రాజకీయ నాయకులు, తెలుగు చిత్ర పరిశ్రమ పెద్దలు, అభిమానులు ఫిలింనగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్టీఆర్ ను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ... "నేను ఎన్టీఆర్ కి అభిమానిని మాత్రమే కాదు, పరమ భక్తుడిని కూడా. ఆయన మనిషి రూపంలో ఉన్న దైవం. ఆయనను నమ్ముకున్న వారిని ఎవరిని ఎన్టీఆర్ వదులుకోలేదు. వారంతా ఈరోజు మంచి స్థాయిలో ఉన్నారు. ఎన్టీఆర్ అందరూ బాగుండాలని కోరుకునే వ్యక్తి. ఆయన చిత్రానికి మాటలు రాయడం నాదృష్టంగా భావిస్తున్నాను. అయిన ఇంటికి వెళ్తే కడుపునిండా భోజనం పెట్టి పంపించేవారు. ఆయన అభిమాని అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నాను. సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్. మరోసారి అన్న తెలుగు గడ్డమీద పుట్టాలి, మరోసారి తెలుగు వారి స్థాయిని పెంచాలి అని కోరుకుంటున్నాను" అన్నారు.

## 'లైలా' ఇచిపాడ్ టీజర్



మాస్ కా దాస్ విశ్వక్సేన్ అప్‌కమింగ్ యూత్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ మూవీ ఫిబ్రవరి14న వాలెంటైన్స్ డే రిలీజ్‌కు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్ జోరుగా జరుగుతున్నాయి. సోను మోడల్, లైలాగా విశ్వక్‌సేన్ రెండు డిఫరెంట్ లుక్స్ బజ్ క్రియేట్ చేశాయి. మొదటి సింగిల్ కూడా అద్భుతమైన స్పందనను వచ్చింది. మేకర్స్ లైలా ఇచిపాడ్ టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్ విశ్వక్సేన్ పాత్ర ద్యుయాలిటీని ఎక్సయిటింగ్‌గా ప్రజెంట్ చేస్తోంది. ఇందులో అతను సోను మోడల్, లైలా కనిపించారు, ఇద్దరు డిఫరెంట్ పర్సనాలిటీస్‌గా ప్రేక్షకులను నవ్వించి ఆశ్చర్యపరుస్తారు. సోను మోడల్ క్యారెక్టర్ కు సిటీలో ఒక బ్యూటీ పార్లర్ వుంది, ఆ ప్రాంతంలోని మహిళలతో అతను మాట్లాడ టం అక్కడ మగవాళ్ళకి నచ్చదు. సోను చరిస్మా అతన్ని మరిన్ని ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుందనే సమయంలో విధి ఊహించని మలుపు తీసుకుంటుంది, ఇది అతను లైలాగా మారడానికి దారితీస్తుంది.



## షూటింగ్స్ తో బిజీగా నిధి

టాలెంటెడ్ హీరోయిన్ నిధి అగర్వాల్ ప్రస్తుతం టాలీవుడ్‌లో రెండు భారీ చిత్రాల్లో నటిస్తూ మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్‌గా మారింది. ఆమె రెబెల్ స్టార్ ప్రభాస్‌తో రాజాసాబ్, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ సరసన హరి హర వీరమల్లు చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు సినిమాల షూటింగ్ లతో బిజీగా ఉంది నిధి. హరి హర వీరమల్లు చిత్రీకరణ విజయవాడలో జరుగుతోంది. ఉదయం 6 గంటల నుంచే షూటింగ్ ప్రారంభమవుతోంది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరి హర వీరమల్లు షూటింగ్‌లో పాల్గొంటున్న నిధి అగర్వాల్ విజయవాడ నుంచి హైదరాబాద్‌కు తిరిగి వచ్చి ఇక్కడ సాయంత్రం రాజా సాబ్ చిత్రీకరణలో జాయిన్ అవుతోంది. ఇలా ఒక రోజులో ఈ రెండు సినిమాల షూటింగ్స్ చేస్తూ తీరిక లేకుండా ఉంది నిధి అగర్వాల్. హరి హర వీరమల్లు సినిమా ఒప్పందంలో భాగంగా తనకు ఈ మధ్యలో వచ్చిన మూవీస్‌కు సైన్ చేయలేక వదిలేస్తోంది నిధి అగర్వాల్.

## శివుని ఆజ్ఞతో 'కన్నప్ప'



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా 'కన్నప్ప' చిత్రం భారీ ఎత్తున రూపొందుతోంది. అవా ఎంటర్‌టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మంచు మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఏప్రిల్ 25, 2025న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి వచ్చిన ఫస్ట్ లుక్ పోస్టర్లు, టీజర్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ మూవీ ప్రమోషన్స్‌ను బెంగళూరులో ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కన్నప్ప ప్రమోషన్స్‌ను కన్నడ నేల నుంచి ప్రారంభించడం ఆనందంగా ఉంది. కన్నడ కంఠీరవ రాజ్ కుమార్ మొదటి సారిగా కన్నప్ప చిత్రాన్ని చేశారు. ఆ తరువాత శివరాజ్ కుమార్ కూడా చేశారు. తెలుగులో స్వర్గీయ శ్రీ కృష్ణంరాజు బాపు రమణ దర్శకత్వంలో కన్నప్ప చేశారు. మళ్లీ ఇప్పుడు మేం కన్నప్ప కథను చెప్పబోతోన్నాం. ఈ తరానికి కన్నప్ప ఎవరు? ఆయన కథ ఏంటి? ఆయన చేసిన గొప్ప కార్యాలు ఏంటి? అని క్లియర్‌గా చూపించాలనే ఈ కన్నప్ప సినిమాను చేస్తున్నాం. ముఖేష్ కుమార్ సింగ్ బుల్లితెరపై ఓ లెజెండ్. మహాభారతం సీరియల్‌ను అద్భుతంగా తెరకెక్కించారు. ఇండియా నుంచి టీంను న్యూజిలాండ్‌కు తీసుకెళ్లాం. ఇతర దేశాల నుంచి కూడా టెక్నీషియన్లను తీసుకొచ్చాం. శరత్ కుమార్ సెట్‌కి ఆన్ టైంకి వచ్చేవారు. ప్రభు దేవా అన్న అడిగిన వెంటనే మా ప్రాజెక్ట్ కోసం వచ్చారు. అసలు ఈ కథను అనుకున్నప్పుడు రాక్ లైన్ వెంకటేష్ కే ఫోన్ చేసి చెప్పాను. అద్భుతంగా ఉంటుంది చేయ్ అని ధైర్యాన్ని ఇచ్చారు. శివుని ఆజ్ఞతోనే ఈ చిత్రం ప్రారంభమైందని అనిపిస్తుంది అన్నారు.

## మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్నిచిత్రాలు వస్తాయి

ముత్యాల మూవీ మేకర్స్ పతాకంపై ప్రముఖ దర్శకుడు ముత్యాల సుబ్బయ్య సమర్పణలో ఆయన తనయుడు ముత్యాల అనంత కిషోర్ తొలిసారి నిర్మాతగా మారి, నిర్మించిన చిత్రమిది. ఇటీవలనే సెన్సార్ కార్యక్రమాలు సైతం పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 24న థియేటర్లలో విడుదల చేస్తున్నామని హైదరాబాద్ లోని ఫిలిం ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో నిర్మాత ముత్యాల అనంత కిషోర్ తెలియజేశారు. చిత్ర సమర్పకులు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ, "దర్శకుడిగా 50 చిత్రాలు తీశాను. అయితే సొంత చిత్ర నిర్మాణం మునుపు ఎన్నడూ చేయలేదు. మా పెద్ద అబ్బాయి అనంత కిషోర్ నిర్మాతగా ఓ మంచి చిత్రం తీయాలన్న అభిరుచి మేరకు ఈ సినిమాను సొంతగా నిర్మించాం. తల్లికి ఎన్ని నిర్వచనాలు ఇచ్చినా సరిపోవు. అలాంటి తల్లి సబ్జెక్టును తీసుకుని, పాత్రలకు తగ్గ నటీనటులనే ఎంచుకుని ఈ సినిమాను తీశాం. చూస్తున్న ప్రేక్షకులు కథలో, పాత్రలలో పూర్తిగా నిమగ్నమయ్యేవిధంగా సినిమా వచ్చింది. ఇలాంటి మంచి చిత్రాలను ఆదరిస్తే మరిన్ని మంచి చిత్రాలు వస్తాయి" అని అన్నారు.



## భక్తి కలగలిపిన చిత్రం "శివ శంభో"

అనంత ఆర్ట్స్ పతాకంపై నర్సింగ్ దర్శకత్వంలో రాజ గోపాల్ , దోరవేటి సుగుణ నిర్మిస్తున్న తనికెళ్ల భరణి సుమన్ ముఖ్య పాత్రలో నటించిన చిత్రం "శివ శంభో". ఈ సినిమా పోస్టర్ విడుదల ప్రముఖ గాయకుడు మరియు రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న చేతుల మీదుగా చిత్ర బృందం సమక్షంలో విడుదల చేశారు.. ఈ చిత్రంతో పరిచయం అవుతున్న హీరో కృష్ణ ఇస్లావత్, హీరోయిన్ కేశవర్ధిని, బేబీ రిషిత తదితరులు ఇందులో ముఖ్య భూమికలు పోషించారు. గోరటి వెంకన్న మాట్లాడుతూ.. ఈ సందర్భంగా తెలుగు సాహిత్యం సంస్కృతి తో పాటు అన్ని హంగులతో ఈ సినిమా ఉన్నట్లు తెలుస్తుంది. మరియు ఈ ఆడియో ఫంక్షన్ కి తప్పకుండా వస్తా అంటూ చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు... మంచి కాన్సెప్ట్ తో నిర్మించిన ఈ చిత్రం ఘనవిజయం సాధిస్తుందని వెంకన్న పేర్కొన్నారు.దర్శకుడు నర్సింగ్ ను ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. మహా శివరాత్రి కి సినిమా విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నర్సింగ్ ప్రకటించారు.




**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**